


Jesus Film Project®
A Cru Ministry

# యేసు గురించి తెలుసుకొనుట

## జీసస్ చలనచిత్రమును ఉపయోగించి మీ నూతన మిషనల్ సమాజమును ప్రారంభించుట

# యేసు గురించి తెలుసుకొనుట

## మీ నూతన మిషనల్ సమాజమును ప్రారంభించుట

యేసు కొరకు ప్రజలను చేరుకొనుటకు, విశ్వాసమునందు వారిని శిష్యులుగా చేయుటకు, మరియు నూతన విశ్వాస సమాజం ప్రారంభించుటకు, మరియు ఆ సమాజమును  వృద్ధిపొందించుటకు జీసస్ చలనచిత్రమును ఉపయోగించే గొప్ప సాహసమునకు స్వాగతం!

V6.5

Jesus Film Project®
A Cru Ministry

Knowing Jesus

# మీ సొంత జాతి ప్రజల మధ్య, మీరు మాట్లాడే భాషలో దేవుని రాజ్యమును నిర్మించుటకు ఆయన మిమ్మును ఒక అద్భుతమైన విధానంలో వాడుకోవాలని ఆశిస్తున్నాడు.

ప్రకటనగ్రంథంలో అపొస్తలుడైన యోహాను ఈవిధంగా వ్రాశాడు:

[9] అటు తరువాత నేను చూడగా, ఇదిగో, ప్రతి జనములోనుండియు ప్రతి వంశములోనుండియు ప్రజలలోనుండియు, ఆయా భాషలు మాటలాడువారిలోనుండియు వచ్చి, యెవడును లెక్కింపజాలని యొక గొప్ప సమూహము కనబడెను. వారు తెల్లని వస్త్రములు ధరించుకొన్నవారై, ఖర్జూరపుమట్టలు చేతపట్టుకొని సింహాసనము ఎదుటను గొఱ్ఱెపిల్లయెదుటను నిలువబడి –[10] సింహాసనాసీనుడైన మా దేవునికిని గొఱ్ఱెపిల్లకును మా రక్షణకై స్తోత్ర మని మహాశబ్దముతో ఎలుగెత్తి చెప్పిరి.
(ప్రకటన 7:9-10)

ఆ జనసమూహంలో ప్రపంచంలోని ప్రతి భాష మరియు జాతికి చెందిన ఆరాధికులు ఉంటారు. వారు తమ సొంత సంస్కృతుల ప్రత్యేకతను వ్యక్తీకరించే  విధానాలలో, తమ సొంత భాషల్లో ఆరాధిస్తారు మరియు పాటలు పాడతారు.

మత్తయి సువార్త ఆఖరి వచనాల్లో యేసు ఈ విధంగా చెప్పాడు:

[19] కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మ మిచ్చుచు నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తివరకు సదాకాలము మీతోకూడ ఉన్నానని వారితో చెప్పెను (మత్తయి 28:19-20).

వెళ్ళి, శిష్యులను తయారుచేసి, బాప్తిస్మమునిచ్చి, వారికి బోధించుమని ఆయన మనకు చెబుతున్నాడు. మనం ఆయన ఆజ్ఞకు విధేయులమైతే, ఈ శిష్యులు ఎదగడానికి ఒక మంచి స్థలంగా విశ్వాసుల సమాజం లేదా చిన్న గుంపు ఉంటుంది.

**జీసస్ చలనచిత్రము అనేది సువార్త ప్రకటించడానికి ఒక అద్భుతమైన సాధనం. ఈ చలనచిత్రాన్ని మీ పొరుగువారికి, కుంటుంబ సభ్యులకు మరియు స్నేహితులకు చూపించవచ్చు, మరియు వారిలో అనేకమంది యేసును వెంబడించి రక్షణ పొందటానికి ఇష్టపడతారు. కానీ వారికి కేవలం యేసు గురించి చెప్పడం మాత్రమే కాదుగాని, మీ ప్రియ స్నేహితులు మరియు కుటుంబ సభ్యులు విశ్వాసంలోనికి వచ్చినప్పుడు, జీసస్ చలనచిత్రములోని 61 భాగాలను ఉపయోగించి యేసు జీవితం, ఆయన బోధలు, ఆయన బోధించిన ఉపమానాలు, ఆయన చేసిన అద్భుతాలు, మరియు ఆయన ప్రార్థనలు, తీర్పు, మరణం మరియు పునరుత్థానం గురించి నేర్చుకొనుటకు వారికి సహాయపడుట ద్వారా మీరు వారిని తమ విశ్వాసంలో బలపరచవచ్చు.**

# మొదటి మెట్టు 01

**నూతన మిషనల్ సమాజాన్ని మీరు ఎక్కడ ప్రారంభించాలని ఆశిస్తున్నారు?**

**యేసు గురించి తెలుసుకోవలసిన ఏదైనా సమీప గ్రామం లేదా పొరుగు ప్రాంతం ఉందా?**

మొదటిగా, ఆ స్థలంలో "సమాధానకర వ్యక్తి" ని మీరు గుర్తించాలి. లూకా 10:6లో, యేసు తన శిష్యులలో 72 మందిని ఆయన మాటను ప్రకటించడానికి పంపినప్పుడు, వారు వెళ్ళిన ప్రతి చోట తమను చేర్చుకొనడానికి అవసరమైన సమాధానకర వ్యక్తి కోసం వెదికారు.
జీసస్ చలనచిత్రాన్ని చూడటానికి ఆహ్వానించడానికి వీలుగా మంచి పేరు మరియు స్నేహితులు మరియు కుటుంబ సంబంధాలు కలిగిన వ్యక్తిగా అతడు ఉండాలి.

వారికి యేసు గురించి స్పష్టంగా చెప్పడానికి సహజసిద్ధమైన అవకాశాన్ని కలిగించుటకు సహాయపడే సులభంగా గుర్తుపెట్టుకోగల మూడు మెట్ల ప్రక్రియ ద్వారా మీరు ఈ వ్యక్తితో మీ సంబంధాన్ని పెంపొందించుకోవాలని మా సలహా.

### a. ప్రార్థన
ఈ సమాధానకర వ్యక్తి కోసం మనం ప్రార్థన చేస్తాము. ఆ వ్యక్తి ఎవరో దేవుడు మీకు చూపించాలని ప్రార్థన చేయండి-తమ కుటుంబానికి మరియు స్నేహితులకు మిమ్మును పరిచయం చేయగల వ్యక్తిగా అతడు ఉండాలి. అప్పుడు మీరు ఈ వ్యక్తి గురించి తెలుసుకున్న తర్వాత, వారి ప్రార్థన అవసరతలను అడిగి తెలుసుకోండి. యేసు అనుచరులు తమ అవసరతల కోసం ప్రార్థించినప్పుడు వారు సంతోషిస్తారు. జీసస్ చలనచిత్రములోని 25 మరియు 26 భాగాలలో ప్రార్థన గురించి యేసు నేర్పిస్తాడు.

### b. శ్రద్ధ
మనం ఈ క్రొత్త స్నేహితుని గురించి తెలుసుకొని తన అవసరతల కోసం ప్రార్థించినప్పుడు, అతని మాటలు విని అతని అవసరతలు తీర్చినప్పుడు మనం అతని పట్ల శ్రద్ధ కలిగి ఉన్నామని చూపించవచ్చు. జీసస్ చలనచిత్రములోని 31వ భాగములో, యేసు మంచి సమరయుని ఉపమానం చెప్పి మనం మన పొరుగువారి పట్ల ఎలా శ్రద్ధ చూపించాలో బోధించాడు. జీసస్ చలనచిత్రములో మీరు చూడబోతున్నట్లుగా యేసు చేసిన అనేక అద్భుతాల ద్వారా ఇటువంటి శ్రద్ధ చూపించాడు.

### c. పంచుకొనుట
మనుషుల మాటలు విని వారి అవసరతలలో మనం సహాయం చేసినప్పుడు, యేసు గూర్చి సువార్త ప్రకటించడానికి మనకు అవసకాశం దొరుకుతుంది. జీసస్ చలనచిత్రములోని 33వ భాగంలో, యేసు జక్కయ్యతో స్నేహం చేసి అతనికి సువార్త ప్రకటించాడు.

# రెండవ మెట్టు

# 02

## జీసస్ చలనచిత్రము చూపించండి

మీ సమాధానకర వ్యక్తితో కలిసి జీసస్ చలనచిత్రము చూడటానికి 10 లేదా అంతకంటే ఎక్కువమందిని ఆహ్వానించండి. అంతకంటే ఎక్కువమంది కూడా రావడం మీరు చూడవచ్చు! సాంకేతికంగా అభివృద్ధి చెందిన ఈ దినాలలో జీసస్ చలనచిత్రము చూపించడానికి అనేక మార్గాలున్నాయి.

వాటిలో కొన్ని:

1. జీసస్ చలనచిత్రము® బాక్ పాక్ ఎక్విప్మెంట్ సెట్ మీ వద్ద ఉంటే, ఆరు బయట పెద్ద తెరమీద వేయడానికి దానిని ఉపయోగించండి. అనేకమంది వచ్చి ఆ చలనచిత్రమును చూడటానికి ఇష్టపడతారు!

2. USB పోర్ట్ ఉన్న ఫ్లాట్ స్క్రీన్ టి. వి. మీ వద్ద ఉంటే, మీ సమాధానకర వ్యక్తి ఇంటిలో జీసస్ చలనచిత్రము చూపించండి.

3. మీ వద్ద బ్లూటూత్ స్పీకర్ ఉన్న టాబ్లెట్ ఎక్విప్మెంట్ ఉంటే, 20 మంది వరకు ఉన్న చిన్న గుంపుకు జీసస్ చలనచిత్రము చూపించవచ్చు.
ప్రజలు తమ సొంత భాషలో యేసు గాధను విని చూడటానికి చాలా ఉత్సాహాన్ని చూపిస్తారు.

చలనచిత్ర ముగింపులో, తదుపరి సంప్రదింపుల విషయమై రెండు ఆహ్వానాలను అందించండి.

మొదటిగా, యేసు క్రీస్తును రక్షకునిగా అంగీకరించే అవకాశం వారికి ఇవ్వండి. (చాలా మంది అప్పటికప్పుడు యేసును రక్షకునిగా అంగీకరిస్తారు!) రెండవదిగా, తరువాత రోజు యేసు గురించి మరింత మాట్లాడటానికి వారిని ఆహ్వానించండి ఎందుకంటే ఇంకా చాలా మందికి ఆసక్తి ఉంటుంది కానీ వారికి ఎన్నో ప్రశ్నలు ఉండవచ్చు.

ఇప్పుడు అసలైన సమయం వచ్చింది!

# మూడవ మెట్టు

# 03

## నూతన మిషనల్ సమాజం లేదా చిన్న గుంపు

చలనచిత్రం చూసినవారు యేసును సొంత రక్షకునిగా అంగీకరించినా లేకపోయినా, తరువాత రోజు లేదా సాయంత్రం యేసు గురించి మరింత చర్చించడానికి వారిని ఆహ్వానించండి.

ఆ కూటములో, (మరియు ఆ తర్వాత కూటములన్నిటిలో), జీసస్ చలనచిత్రములోని 61 భాగాలను వారు మరింతగా యేసు గురించి తెలుసుకోవడానికి మరియు మాట్లాడటానికి ఉపయోగించవచ్చు.

తరువాత సంవత్సరంలో, మీ క్రొత్త గుంపు క్రీస్తులో ఎదుగుతుంది. మరియు, వారు అలా చేస్తుండగా, వారు ఒకరి పట్ల ఒకరు ప్రేమలో వృద్ధి చెంది ఆ ప్రేమను తమ సమాజంలో మరియు ఇతర సమాజాలలో కూడా రెట్టింపు చేస్తారు.

వారి మొదటి కూటము మొదలుకొని, మిషనల్ సమాజంలో ఈ క్రొత్త గుంపు తమ జీవిత అనుభవాన్ని పొందుతారు. ప్రతి కూటములో “మూడు మూళ్లు” (3/3) అనే విధానాన్ని ఉపయోగిస్తాము.

# నాల్గవ మెట్టు

# 04

## రెట్టింపు

జీసస్ చలన చిత్రంలోని 17వ భాగములో, ఫలించుట గురించి యేసు బోధించాడు. ఈ సమయంలో, మీ చిన్న గుంపు మరొక క్రొత్త సమాజాన్ని ప్రారంభించడానికి మొదటి మెట్టుతో సిద్ధంగా ఉంటుంది!

సాతానుపై యేసుకు ఉన్న అధికారం, ప్రకృతిపై ఆయనకున్న శక్తి, రోగులను బాగు చేసే ఆయన శక్తి, పాపములు క్షమించే శక్తి మరియు యేసు అనుచరుల లక్షణాలు మరియు ఫలభరితంగా ఉండు విషయంలో ఆయన ఆశించేది ఏమిటో వారికి ఇప్పటికే తెలుసు.

మీరు ఇప్పటికే మీ ముఖ్యమైన అనుచరుడు, మీ తిమోతిని, ఈ నూతన గుంపును నడిపించగల వ్యక్తిని గుర్తించి ఉంటారు. రెట్టింపు అయ్యే నూతన సమాజాన్ని ప్రారంభించడానికి 1-4 మెట్లు అనుసరించడానికి అతనికి లేదా ఆమెకు సహాయం చేయండి!

దేవుని గొప్ప రాజ్య వ్యాప్తిలో ఆయన మిమ్ముని వాడుకుంటాడని నమ్మినందుకు దేవుడు మిమ్మును దీవించాలని మేము ప్రార్థిస్తున్నాము.

## మూడు మూళ్లు

శిష్యులను తర్ఫీదు చేసే ప్రక్రియ

### వెనుకకు చూచుట

- ఒకరి పట్ల ఒకరు శ్రద్ధ చూపుట. “మీరు ఎలా ఉన్నారు?” అని అడగండి
- ఆరాధించండి
- నమ్మకత్వమునుబట్టి ఆనందించండి
- జవాబుదారీతనము మరియు పునర్విమర్శ
- ప్రోద్బలము మరియు ప్రోత్సాహము
- దర్శనం పంచుకొనుట

### పైకి చూచుట

- క్రొత్త పాఠం
- విధేయతపై ఆధారపడి ఉన్న బైబిల్ స్టడీ
- యేసు గురించి కలిసి క్రొత్త గాధ నేర్చుకోవడం

### ముందుకు చూచుట

- మిషన్ కొరకు సిద్ధపడటం
- గాధను సాధనచేయడం
- ఈవారం మనం ఎవరితో పంచుకోబోతున్నాం
- మిషన్ కొరకు ప్రార్ధించుట

# యేసును తెలుసుకొనుట అనే తర్ఫీదు పొందుటకు రెండు మార్గాలు:

**జీసస్** చలనచిత్రములోని భాగాలను చూడటానికి మీ మిషనల్ సమాజాన్ని నడిపించడానికి ఇవ్వబడిన ఈ పాఠ్యప్రణాళికను రెండు రకాలుగా ఉపయోగించవచ్చు.

1. ఆరంభం నుండి చివరి వరకు (1వ పద్ధతి)
జీసస్ చలనచిత్రము మొత్తం(రెండవ మెట్టు మొదలుకొని) చూపించిన తర్వాత, యేసును తెలుసుకొనుట తర్ఫీదును ఉపయోగించే 1వ విధానం, చిన్న గుంపును ప్రారంభించి, జీసస్ చలనచిత్రము చూసినవారిని తీసుకొని వారికి మొదటి నుండి చివరి వరకు ఒక్కొక్క భాగం చూపించాలి.

2. పునాది కట్టుట (2వ విధానం)
యేసును తెలుసుకొనుట అనే తర్ఫీదును ఉపయోగించే 2వ విధానం, కొన్ని ప్రాముఖ్యమైన మూల సిద్ధాంతాలతో ప్రారంభించుట ద్వారా మీ నూతన సమాజ సభ్యులను తమ విశ్వాసంలో అభివృద్ధి చెందించుట. అనేక సంవత్సరాలుగా, క్రొత్త విశ్వాసులను విశ్వాసంలో పాతుకుపోయేటట్లు సహాయపడటానికి కేంపస్ క్రూసేడ్ ఫర్ క్రైస్ట్® (జీసస్ చలనచిత్రమును నిర్మించిన సంస్థ) "ఇతరులకు అందించగల విషయాలు" అనే పేరుతో కొన్ని పాఠాలు తయారు చేసింది. ఈ ఇతరులకు అందించగల విషయాలు జీసస్ చలనచిత్రములో ఆయా భాగాలలో చిత్రీకరించబడ్డాయి.

ఇతరులకు అందించగల విషయాలు యొక్క పూర్తి వర్షన్ www.cru.org/us/en/train-and-grow/transferable-concepts అనే వెబ్ సైట్ లో లభ్యమౌతాయని గుర్తించండి. ఆ వెబ్ సైట్ కొరకు ఈ క్యూ ఆర్ కోడ్ ఉపయోగించండి.

2 వ విధానం ఉపయోగిస్తుంటే, ఒక క్రమంలో కాకుండా భాగాలలో నుండి 8 పాఠాలు ముందుగా నేర్పిస్తారు. (ఆ ఎనిమిది భాగాలు మరియు మీ గుంపును మీరు నడిపించవలసిన క్రొత్త క్రమము తరువాతి పేజీలో ఇవ్వబడ్డాయి.) క్రమంలో లేని ఈ ఎనిమిది భాగాలు మీరు పూర్తి చేసిన తర్వాత, యేసును తెలుసుకొనుట అనే పాఠ్య ప్రణాళిక ప్రారంభం లోనికి తిరిగి రండి, తర్వాత మొదటి నుండి చివరి వరకు దానిని ఒక క్రమంలో నేర్పించండి (మీరు 1వ పద్ధతిని ప్రారంభిస్తున్నట్లు).

ఇప్పుడు, ఈ ఎనిమిది పాఠాలు మీరు రెండవ సారి మరలా బోధిస్తారు (పునర్విమర్శ).

# పునాది కట్టుట (2వ పద్ధతి) భాగము యొక్క క్రమము:

61వ భాగం – "మీరు క్రైస్తవులని నిశ్చయత ఎలా కలిగి ఉన్నారు?"
మీరు ఈరోజే చనిపోవలసి వస్తే, మీరు ఎటువంటి సందేహం లేకుండా పరలోకానికి వెళ్తారనే నిశ్చయతను కలిగి ఉన్నారా? ("యేసును వ్యక్తిగతంగా తెలుసుకొనుటకు ఆహ్వానం" అనే క్లిప్ ఉపయోగిస్తారు)

14వ భాగం – "దేవుని ప్రేమ మరియు క్షమాపణ మీరు ఎలా అనుభవించగలరు?"
మీ పాపముల విషయంలో యేసు క్రీస్తులో మీకు పూర్తి క్షమాపణ ఉందని నమ్మడానికి మీకు కొన్నిసార్లు కష్టంగా ఉంటుందా? జ్ఞాన విషయంలో మీరు దానిని నమ్మవచ్చు కానీ మీ హృదయ లోతుల్లో ఉన్న పరిస్థితి ఏమిటి? ("పాపాత్మురాలైన స్త్రీ క్షమించబడుట" అనే క్లిప్ ఉపయోగిస్తారు)

26వ భాగం – "మీరు పరిశుద్ధాత్మతో నింపబడటం ఎలా?"
పరిశుద్ధాత్మతో నింపబడుట అనే శక్తివంతమైన మరియు విడుదల కలిగించే వార్తను అనేకమంది క్రైస్తవులు ఇంకా వినలేదు. ("ప్రార్థన మరియు విశ్వాసం గురించి బోధించుట" అనే క్లిప్ ఉపయోగిస్తారు)

8వ భాగం – "మీరు ఫలభరితమైన సాక్షిగా ఉండుట ఎలా?"
ఇతరులు క్రీస్తు గురించి ఎందుకు తెలుసుకోవడంలేదో చాలామంది క్రైస్తవులకు అర్థం కాదు. ఏదేమైనా, మనం వెళ్ళిన ప్రతి చోట క్రీస్తు కొరకు ప్రభావితం చేయగలం. ("అద్భుత రీతిలో చేపలు పట్టుట" అనే క్లిప్ ఉపయోగిస్తారు)

60వ భాగం – "గొప్ప ఆజ్ఞ నెరవేర్చుటకు మీరు ఎలా సహాయపడగలరు?"
శుభవార్త ప్రతి దేశంలో ప్రకటించబడాలి: సువార్త శక్తి మరియు ఇతరులకు యేసు గురించి చెప్పుటలో ఆనందం. ("గొప్ప ఆజ్ఞ మరియు ఆరోహణం" అనే క్లిప్ ఉపయోగిస్తారు)

31వ భాగం – "మీరు విశ్వాసంతో ఎలా ప్రేమించగలరు?"
ఇతరులను ప్రేమించుటలో విశ్వాసమునకు ఉన్న గొప్ప శక్తిని గురించి మంచి సమరయుడు చూపిస్తాడు. ("మంచి సమరయుని ఉపమానం" అనే క్లిప్ చూపిస్తారు)

25వ భాగం – "ధైర్యముతో ప్రార్థించుట ఎలా?"
విశ్వమంతటిలో అత్యంత శక్తివంతమైన వ్యక్తి దగ్గరకు వెళ్ళడానికి మీకు అనుమతి ఉందనే విషయాన్ని మీరు ఎప్పుడైనా ఆలోచించారా? ("ప్రభువు నేర్పిన  ప్రార్థన" అనే క్లిప్ చూపిస్తారు)

38వ భాగం – "యిచ్చుట అనే సాహసం మీరు ఎలా అనుభవించగలరు?"
మీరు అనుభవించగల సాహసాల్లో అత్యంత ఆసక్తికరమైన సాహసం విశ్వాసంతో యిచ్చుట. ("విధవరాలి కానుక" అనే క్లిప్ చూపిస్తారు)

# 1వ భాగం: ఆరంభం – ఆదికాండము

వెనుకకు చూచుట

## ఒకరి పట్ల ఒకరు శ్రద్ధ చూపుట

- ఒకరి కొరకు ఒకరు ప్రార్థించుట
- మీ జీవితాల నుండి పంచుకొనుట (ఆరోగ్య సమస్యలు, కుటుంబం, ఆర్థిక పరిస్థితులు, ఆత్మీయ అవసరతలు, ఆటలు, మొ.)

## కలిసి ఆనందించుట

- పాట, వాయిద్యము, నాట్యము లేదా సాక్ష్యాలు
- ఆరాధన

## మీ గుంపు కొరకు మరియు ఒకరి కొరకు ఒకరు దర్శనమును పంచుకొనుట

- మనం యేసుకు మంచి అనుచరులుగా ఉండునట్లు
- మన సమాజం దేవునికి దగ్గరవునట్లు

## యిచ్చుట మరియు పంచుకొనుట

- ఇతరులకు సహాయం చేయడానికి దేవుడు మీకిచ్చిన దానిలో నుండి ఏదైనా ఇవ్వండి

---

పైకి చూచుట

## పరిచయం

జీసస్ చలనచిత్రములోని ఈ భాగం భూమి, మొక్కలు, జంతువులు మరియు మనుషులతో కూడిన ఈ విశ్వమంతటిని దేవుడు ఎలా సృజించాడో మనకు చెబుతుంది. ఆదాము హవ్వలు ఏవిధంగా పాపం చేశారో మరియు పాపం యొక్క పర్యవసానం ఏమిటో ఈ కథ మనకు చెబుతుంది. దేవుడు అబ్రహాముకు చేసిన వాగ్దానం మరియు లోక పాపములను తీసివేసే రక్షకుని గురించి వాగ్దానం చేసిన విధానం మనం నేర్చుకుంటాము.

1వ మెట్టు: ఈ భాగాన్ని రెండు సార్లు చూడండి.
2వ మెట్టు: ఈ భాగంలోని కథను తమ సొంత మాటల్లో చెప్పమని గుంపు సభ్యుల్లో ఒకరిని కోరండి.
3వ మెట్టు: కథలో ఏవైనా ఖాళీలు లేదా తప్పులు ఉంటే వాటిని సరిచేయడానికి గుంపుకు అనుమతి ఇవ్వండి.
4వ మెట్టు: చర్చ కొరకు ప్రశ్నలు.

1. ఈ కథలో మీకు బాగా నచ్చిన విషయం ఏమిటి? మీ దృష్టిని ఆకర్షించింది ఏమిటి?
2. సమస్తము సృష్టించబడిన సంగతితో బైబిల్ ప్రారంభమౌతుంది. దేవుని ప్రణాళికలో భూమి ఎందుకు ప్రధానమైంది?
3. దేవుడు ఆదాము మరియు హవ్వను సృజించడానికి కారణం ఏమిటని లేఖనాలు చెబుతున్నాయి?
4. ఆదాము మరియు హవ్వకు ఏమి జరిగింది? తోటలో వారు చేసిన పనికి వచ్చిన ప్రతిఫలం ఏమిటి?
5. దేవుడు ఇంకా మనుషులను ప్రేమిస్తున్నాడు కనుక వారిని తిరిగి ఆయనతో సంబంధంలోనికి తెచ్చుకొనడానికి ఒక ప్రణాళిక కలిగి ఉన్నాడు. అబ్రాహాము జీవితంలో (చలనచిత్రంలోని ఈ భాగంలో) జరిగిన ఏ సంఘటన దేవుని ప్రణాళికలో భాగమై ఉన్నట్లు కనిపిస్తుంది?
6. దేవుని ప్రజల పాపం కొరకు బలిగా ఎవరు వస్తారని ఆయన వాగ్దానం చేశాడు?

మీ స్మార్ట్ ఫోన్ లో ఈ భాగం చూడటానికి ఈ కోడ్ ను ఉపయోగించండి. జీసస్ చలనచిత్రము వెబ్ సైట్ లో ఇతర భాషలు అందుబాటులో ఉన్నాయి.

## ముగింపు

దేవునిని ప్రేమించి ఆయనలో ఆనందించడానికి దేవుడు మానవులను సృష్టించాడు, కానీ మనుషులు దేవునికి వ్యతిరేకంగా పాపం చేసి ఆయన నుండి దూరమైపోయారు. ఆయనతో మరలా సంబంధంలోనికి తెచ్చుకోవడానికి దేవుడు ఒక ప్రణాళికను కలిగియున్నాడు. వాగ్దానం చేయబడిన మెస్సీయా ఈ ప్రణాళికలో ఒక భాగం: మన పాపాల కోసం ప్రాయశ్చిత్తం చెల్లించబోతున్న యేసు.

---

ముందుకు చూచుట

## అన్వయము

నీవు ఏవిధంగా స్పందించాలని దేవుడు కోరుతున్నాడో మీరంతా కలిసి మీ గుంపుతో పంచుకోండి.

కథను ఒకరికి మరొకరు చెప్పడం సాధన చేయండి (2వ మెట్టు నుండి).

నేటి కథను ఇతరులకు చెప్పి తరువాతి గుంపు కూడికకు వారిని కూడా ఆహ్వానించండి.

ప్రార్థన

- ఈరోజు మనం నేర్చుకున్న దానిని బట్టి దేవునికి వందనాలు తెలుపండి.
- మీ సమాజంలోని ఇతరుల కొరకు ప్రార్థన చేయండి.
- మీ గుంపులోని ఒకరి కొరకు ఒకరు ప్రార్థన చేయండి.

# 2వ భాగం: యేసు పుట్టుక (లూకా 1:26-33, 2:1-7)

వెనుకకు చూచుట

### ఒకరి పట్ల ఒకరు శ్రద్ధ చూపుట

- ఒకరి కొరకు ఒకరు ప్రార్థించుట
- మీ జీవితాల నుండి పంచుకొనుట (ఆరోగ్య సమస్యలు, కుటుంబం, ఆర్థిక పరిస్థితులు, ఆత్మీయ అవసరతలు, ఆటలు, మొ.)

### కలిసి ఆనందించుట

- పాట, వాయిద్యము, నాట్యము లేదా సాక్ష్యాలు
- ఆరాధన

### మీ గుంపు కొరకు మరియు ఒకరి కొరకు ఒకరు దర్శనమును పంచుకొనుట

- మనం యేసుకు మంచి అనుచరులుగా ఉండునట్లు
- మన సమాజం దేవునికి దగ్గరవునట్లు

### యిచ్చుట మరియు పంచుకొనుట

- ఇతరులకు సహాయం చేయడానికి దేవుడు మీకిచ్చిన దానిలో నుండి ఏదైనా ఇవ్వండి

---

పైకి చూచుట

### పరిచయం

ప్రతి ఒక్కరికీ పుట్టినరోజు ఉంటుంది. ప్రతి ఒక్కరూ జీవితంలోనికి ఒకే విధానంలో ప్రవేశిస్తారు. యేసు కూడా అంతే. అందరి లాగానే యేసు కూడా దేవుని కుమారుడైయుండి మానవులతో తనను గుర్తించుకోవాలని ఎంచుకున్నాడు. ఆయన మన మానవత్వంలో పాలుపంపులు పొందాలని, ఆయన దేవుడు మాత్రమే కాకుండా మానవుడు కూడా అని చూపించడానికి ఆయన ఆవిధంగా చేశాడు.

1వ మెట్టు: ఈ భాగాన్ని రెండు సార్లు చూడండి.
2వ మెట్టు: ఈ భాగంలోని కథను తమ సొంత మాటల్లో చెప్పమని గుంపు సభ్యుల్లో ఒకరిని కోరండి.
3వ మెట్టు: కథలో ఏవైనా ఖాళీలు లేదా తప్పులు ఉంటే వాటిని సరిచేయడానికి గుంపుకు అనుమతి ఇవ్వండి.
4వ మెట్టు: చర్చ కొరకు ప్రశ్నలు.

1. ఈ కథలో మీకు బాగా నచ్చిన విషయం ఏమిటి? మీ దృష్టిని ఆకర్షించింది ఏమిటి?
2. మరియు మెస్సీయాకు జన్మను ఇవ్వబోతుందని దేవుని దూత తనకు చెప్పినప్పుడు ఆమె స్పందన ఏమిటి?
3. శిశువు పరిశుద్ధుడైన బిడ్డగా ఉండబోతున్నాడని గాబ్రియేలు దూత ఎందుకు చెప్పాడని మీరు అనుకుంటున్నారు?
4. యేసు కన్యకు జన్మించుట ఎందుకు ప్రాముఖ్యమైందని మీరు అనుకుంటున్నారు?
5. యేసు బెత్లెహేములో పుట్టడం ఎందుకు ప్రాముఖ్యమైంది? (మీకా 5:2)
6. యేసు జననానికి సంబంధించిన సంఘటనల్లో మరియ మరియు యోసేపు దేవుని ఎలా నమ్మారు?

మీ స్మార్ట్ ఫోన్ లో ఈ భాగం చూడటానికి ఈ కోడ్ ను ఉపయోగించండి. జీసస్ చలనచిత్రము వెబ్ సైట్ లో ఇతర భాషలు అందుబాటులో ఉన్నాయి.

### ముగింపు

- కేవలం యేసు జననం మాత్రమే కాకుండా ఆయన గర్భము దాల్చబడిన విధానం కూడా ప్రత్యేకమైనదే.
- యేసు జనన సమయంలో మరియ మరియు యోసేపులిద్దరు దేవుని నమ్మారు.
- కన్య అయిన మరియకు జన్మించుట అనేది యేసు దేవుడు మరియు మానవుడు అనే విషయాన్ని రుజువు చేస్తుంది.
- లోకము, దూతలు, లేదా సృష్టించబడిన వస్తువులన్నిటికంటే ముందే కుమారుడైన యేసు ఉన్నాడు.

### అన్వయ ప్రశ్న

యేసు ఎవరని మీరు అనుకుంటున్న దాని విషయంలో ఈ భాగము మీ మనసును మార్చిందా? అలాగైతే, అది ఎలాంటి మార్పు?

---

ముందుకు చూచుట

### అన్వయము

నీవు ఏవిధంగా స్పందించాలని దేవుడు కోరుతున్నాడో మీరంతా కలిసి మీ గుంపులో పంచుకోండి.

కథను ఒకరికి మరొకరు చెప్పడం సాధన చేయండి (2వ మెట్టు నుండి).

నేటి కథను ఇతరులకు చెప్పి తరువాతి గుంపు కూడికకు వారిని కూడా ఆహ్వానించండి.

ప్రార్థన
- ఈరోజు మనం నేర్చుకున్న దానిని బట్టి దేవునికి వందనాలు తెలుపండి.
- మీ సమాజంలోని ఇతరుల కొరకు ప్రార్థన చేయండి.
- మీ గుంపులోని ఒకరి కొరకు ఒకరు ప్రార్థన చేయండి.

# 3వ భాగం: యేసు బాల్యం (లూకా 2:41-52)

వెనుకకు చూచుట

### ఒకరి పట్ల ఒకరు శ్రద్ధ చూపుట

- ఒకరి కొరకు ఒకరు ప్రార్థించుట
- మీ జీవితాల నుండి పంచుకొనుట (ఆరోగ్య సమస్యలు, కుటుంబం, ఆర్థిక పరిస్థితులు, ఆత్మీయ అవసరతలు, ఆటలు, మొ.)

### కలిసి ఆనందించుట

- పాట, వాయిద్యము, నాట్యము లేదా సాక్ష్యాలు
- ఆరాధన

### మీ గుంపు కొరకు మరియు ఒకరి కొరకు ఒకరు దర్శనమును పంచుకొనుట

- మనం యేసుకు మంచి అనుచరులుగా ఉండునట్లు
- మన సమాజం దేవునికి దగ్గరవునట్లు

### యిచ్చుట మరియు పంచుకొనుట

- ఇతరులకు సహాయం చేయడానికి దేవుడు మీకిచ్చిన దానిలో నుండి ఏదైనా ఇవ్వండి

---

పైకి చూచుట

### పరిచయం

మన వ్యక్తిగత జీవితంలో ఎలా ఎదగాలో యేసు మాదిరిని చూపించాడు. ఆయన తన తల్లిదండ్రులకు విధేయుడయ్యాడని ఈ లేఖనం చూపిస్తుంది; ఆయన దేవునికి విధేయుడై దేవుడు మరియు మానవుల విషయంలో తన ప్రవర్తనలో ఎదిగాడు. మనం నేర్చుకోదగిన ఒక పాఠం ఏమిటంటే, మనం జీవితంలో ప్రయాణిస్తుండగా, మన ప్రవర్తనలో అభివృద్ధి చెందటం చాలా ప్రాముఖ్యమైన విషయం.

1వ మెట్టు: ఈ భాగాన్ని రెండు సార్లు చూడండి.
2వ మెట్టు: ఈ భాగంలోని కథను తమ సొంత మాటల్లో చెప్పమని గుంపు సభ్యుల్లో ఒకరిని కోరండి.
3వ మెట్టు: కథలో ఏవైనా ఖాళీలు లేదా తప్పులు ఉంటే వాటిని సరిచేయడానికి గుంపుకు అనుమతి ఇవ్వండి.
4వ మెట్టు: చర్చ కొరకు ప్రశ్నలు.

1. ఈ కథలో మీకు బాగా నచ్చిన విషయం ఏమిటి? మీ దృష్టిని ఆకర్షించింది ఏమిటి?
2. వృద్ధుడు (సుమియోను) యేసు గురించి ఏమి చెప్పాడు?
3. యేసు ఉపదేశకులకు ఆశ్చర్యాన్ని ఎలా కలిగించాడు? ఇది ఎందుకు అసాధారణమైంది?
4. యేసు దేవుడు మాత్రమే కాదు, ఆయన "పరిపూర్ణ మానవుడు" అని ఈ లేఖనభాగం ఎలా చూపిస్తుంది?
5. పాతనిబంధనలో చెప్పబడిన సాంప్రదాయాల ప్రకారం యేసును సరిగా పెంచారని మరియ మరియు యోసేపు ఎలా చూపించారు?
6. యేసు దేవుని ఏ పేరుతో పిలిచాడు? ఈ వయసులో తన గురించి తనకు ఏమి తెలుసని ఇది మనకు చూపిస్తుంది?

మీ స్మార్ట్ ఫోన్ లో ఈ భాగం చూడటానికి ఈ కోడ్ ను ఉపయోగించండి. జీసస్ చలనచిత్రము వెబ్ సైట్ లో ఇతర భాషలు అందుబాటులో ఉన్నాయి.

### ముగింపు

పిల్లలపెంపకం గురించి మనకు మంచి మాదిరిని చూపిస్తూ యోసేపు మరియు మరియ యేసును పస్కా పండుగకు తీసుకెళ్లుట ద్వారా ఆయనను పెంచే విషయంలో దేవునికి విధేయులయ్యారు. యేసుకు 12 సంవత్సరాలు వచ్చేసరికి ఆయనకు తన జీవిత మిషన్ ఏమిటో తెలుసని బైబిల్ ద్వారా మనకు తెలుస్తుంది. యేసు ఎలా ఎదిగాడో మనకు చూపించడానికి యేసు బాల్యం గూర్చిన ఈ వృత్తాంతాన్ని దేవుడు మన కోసం దాచి ఉంచాడు. కానీ ఆయన గూర్చి రాయబడిన వాటిలో అధిక శాతం ఆయన పెద్దవాడయ్యాక జీవించిన విధానం మరియు చేసిన పరిచర్య గురించి ఉన్నాయి. మనం తెలుసుకోవాలని దేవుడు కోరిన విషయాలు ఇవి.

---

ముందుకు చూచుట

### అన్వయము

నీవు ఏవిధంగా స్పందించాలని దేవుడు కోరుతున్నాడో మీరంతా కలిసి మీ గుంపులో పంచుకోండి.

కథను ఒకరికి మరొకరు చెప్పడం సాధన చేయండి (2వ మెట్టు నుండి).

నేటి కథను ఇతరులకు చెప్పి తరువాతి గుంపు కూడికకు వారిని కూడా ఆహ్వానించండి.

ప్రార్థన
- ఈరోజు మనం నేర్చుకున్న దానిని బట్టి దేవునికి వందనాలు తెలుపండి.
- మీ సమాజంలోని ఇతరుల కొరకు ప్రార్థన చేయండి.
- మీ గుంపులోని ఒకరి కొరకు ఒకరు ప్రార్థన చేయండి.

## 4వ భాగం: యోహాను చేత యేసు బాప్తిస్మము పొందుట (లూకా 3:21-22)

వెనుకకు చూచుట

### ఒకరి పట్ల ఒకరు శ్రద్ధ చూపుట

- ఒకరి కొరకు ఒకరు ప్రార్థించుట
- మీ జీవితాల నుండి పంచుకొనుట (ఆరోగ్య సమస్యలు, కుటుంబం, ఆర్థిక పరిస్థితులు, ఆత్మీయ అవసరతలు, ఆటలు, మొ.)

### కలిసి ఆనందించుట

- పాట, వాయిద్యము, నాట్యము లేదా సాక్ష్యాలు
- ఆరాధన

### మీ గుంపు కొరకు మరియు ఒకరి కొరకు ఒకరు దర్శనమును పంచుకొనుట

- మనం యేసుకు మంచి అనుచరులుగా ఉండునట్లు
- మన సమాజం దేవునికి దగ్గరవునట్లు

### యిచ్చుట మరియు పంచుకొనుట

- ఇతరులకు సహాయం చేయడానికి దేవుడు మీకిచ్చిన దానిలో నుండి ఏదైనా ఇవ్వండి

పైకి చూచుట

### పరిచయం

లూకాలోని ఈ భాగం యేసు ప్రజా పరిచర్య ఆరంభం చూపిస్తుంది. యోహాను చేత బాప్తిస్మము పొందటానికి యేసు గలిలయ నుండి యొర్దాను దగ్గరకు నడుచుకుంటూ వచ్చాడు. యేసు తన పాపం గురించి విచారాన్ని వ్యక్తం చేయడానికి బాప్తిస్మము పొందలేదు, ఎందుకంటే ఆయన ఎన్నడూ పాపం చేయలేదు. ఆయన తన జీవితంలోనూ, మరణంలోనూ మనకు ప్రతినిధిగా ఉన్నాడని లోకానికి చూపించడానికి ఆయన బాప్తిస్మము పొందాడు.

1వ మెట్టు: ఈ భాగాన్ని రెండు సార్లు చూడండి.
2వ మెట్టు: ఈ భాగంలోని కథను తమ సొంత మాటల్లో చెప్పమని గుంపు సభ్యుల్లో ఒకరిని కోరండి.
3వ మెట్టు: కథలో ఏవైనా ఖాళీలు లేదా తప్పులు ఉంటే వాటిని సరిచేయడానికి గుంపుకు అనుమతి ఇవ్వండి.
4వ మెట్టు: చర్చ కొరకు ప్రశ్నలు.

1. ఈ కథలో మీకు బాగా నచ్చిన విషయం ఏమిటి? మీ దృష్టిని ఆకర్షించింది ఏమిటి?
2. మనుషులు పశ్చాత్తాపం పొందాలని యోహాను చెప్పినప్పుడు ఆయన దేని గురించి మాట్లాడుతున్నాడని మీరు అనుకుంటున్నారు?
3. యేసు ఎన్నడూ పాపం చేయలేదు కనుక, ఆయన బాప్తిస్మము పొందాలని ఎందుకు ఆశించాడని నీవనుకుంటున్నావు?
4. దేవుడు పరలోకం నుండి మాట్లాడినప్పుడు, యేసును బట్టి ఆయన ఎందుకు ఆనందిస్తున్నాడని నీవనుకుంటున్నావు?
5. దేవుడు ముగ్గురు వ్యక్తులలో ఉనికిని కలిగి ఉన్నప్పటికీ ఆయన ఒక్కడైయున్నాడని బైబిల్ బోధిస్తుంది. దీనినే "త్రిత్వము" అని పిలుస్తాము. ఈ లేఖనభాగంలో ఆ ముగ్గురు వ్యక్తులను నీవు గమనించగలవా? వారు ఎవరు?
6. యేసు జీవిత ఉద్దేశం ఏమిటని యోహాను చెబుతున్నాడు?

మీ స్మార్ట్ ఫోన్ లో ఈ భాగం చూడటానికి ఈ కోడ్ ను ఉపయోగించండి. జీసస్ చలనచిత్రము వెబ్ సైట్ లో ఇతర భాషలు అందుబాటులో ఉన్నాయి.

### ముగింపు

యేసు ఎటువంటి పాపం కొరకు బాప్తిస్మము పొందవలసిన అవసరం లేదు, ఆయన మనుషులతో తనను తాను గుర్తించుకోవడానికి బాప్తిస్మము పొందాడు. బైబిల్ లో పశ్చాత్తాపము అంటే, యేసు విషయంలో నీ మనసు మార్చుకుని క్రొత్త మార్గంలో నడుచుకోవడం అని అర్థం. యేసు పరిచర్య ఉద్దేశం లోక పాపము తొలగించుట అని మనం ఇక్కడ నేర్చుకుంటాము.

ముందుకు చూచుట

### అన్వయము

నీవు ఏవిధంగా స్పందించాలని దేవుడు కోరుతున్నాడో మీరంతా కలిసి మీ గుంపులో పంచుకోండి.

కథను ఒకరికి మరొకరు చెప్పడం సాధన చేయండి (2వ మెట్టు నుండి).

నేటి కథను ఇతరులకు చెప్పి తరువాతి గుంపు కూడికకు వారిని కూడా ఆహ్వానించండి.

ప్రార్థన
- ఈరోజు మనం నేర్చుకున్న దానిని బట్టి దేవునికి వందనాలు తెలుపండి.
- మీ సమాజంలోని ఇతరుల కొరకు ప్రార్థన చేయండి.
- మీ గుంపులోని ఒకరి కొరకు ఒకరు ప్రార్థన చేయండి.

# 5వ భాగం: సాతాను యేసును శోధించుట (లూకా 4:1-13)

### ఒకరి పట్ల ఒకరు శ్రద్ధ చూపుట

- ఒకరి కొరకు ఒకరు ప్రార్థించుట
- మీ జీవితాల నుండి పంచుకొనుట (ఆరోగ్య సమస్యలు, కుటుంబం, ఆర్థిక పరిస్థితులు, ఆత్మీయ అవసరతలు, ఆటలు, మొ.)

వెనుకకు చూచుట

### కలిసి ఆనందించుట

- పాట, వాయిద్యము, నాట్యము లేదా సాక్ష్యాలు
- ఆరాధన

### మీ గుంపు కొరకు మరియు ఒకరి కొరకు ఒకరు దర్శనమును పంచుకొనుట

- మనం యేసుకు మంచి అనుచరులుగా ఉండునట్లు
- మన సమాజం దేవునికి దగ్గరవునట్లు

### యిచ్చుట మరియు పంచుకొనుట

- ఇతరులకు సహాయం చేయడానికి దేవుడు మీకిచ్చిన దానిలో నుండి ఏదైనా ఇవ్వండి

---

### పరిచయం

ఈ లోకంలో జీవించిన వారందరికీ భిన్నమైన వ్యక్తిగా యేసును చూపించేది ఏమిటి? అది ఆయన చేసిన బోధనా? ఆయన చేసిన అద్భుతాలా? అయ్యుండొచ్చు. కానీ, యేసును ఇతరులకు భిన్నంగా చూపించే విషయాల్లో ఒకటి, ఆయన తన మాటల్లో గాని, చేతల్లో గాని ఎన్నడూ పాపం చేయలేదు అనే వాస్తవం. సాతాను యేసుతో పాపం చేపించాలని ప్రయత్నం చేసినప్పటికీ, అతడు విజయం సాధించలేకపోయాడు. క్రొత్త నిబంధనలో సాతాను గూర్చి మొట్టమొదటి సరిగా ఇక్కడే రాయబడింది. అతడు యేసుతో పాపం చేయించగలిగి ఉంటే, (ఆదాము మరియు హవ్వతో చేయించినట్లు), మానవ జాతిని రక్షించటానికి దేవుడు కలిగి ఉన్న ప్రణాళికను సాతాను నాశనం చేయగలిగి ఉండేవాడు.

పైకి చూచుట

1వ మెట్టు: ఈ భాగాన్ని రెండు సార్లు చూడండి.
2వ మెట్టు: ఈ భాగంలోని కథను తమ సొంత మాటల్లో చెప్పమని గుంపు సభ్యుల్లో ఒకరిని కోరండి.
3వ మెట్టు: కథలో ఏవైనా ఖాళీలు లేదా తప్పులు ఉంటే వాటిని సరిచేయడానికి గుంపుకు అనుమతి ఇవ్వండి.
4వ మెట్టు: చర్చ కొరకు ప్రశ్నలు.

1. ఈ కథలో మీకు బాగా నచ్చిన విషయం ఏమిటి? మీ దృష్టిని ఆకర్షించింది ఏమిటి?
2. సాతాను యేసును శోధించిన విధానము వివరించండి.
3. యేసు శోధించబడినప్పుడు సాతానుకు యేసు బైబిల్ వచనాలు ఉల్లేఖించడం ఎందుకు ప్రాముఖ్యమైంది?
4. యేసు శోధనను జయించాడు అనే వాస్తవం ఆయన దేవుని కుమారుడని ఎలా రుజువు చేస్తుంది?
5. యేసు పాపము లేనివానిగా ఉండటం ప్రాముఖ్యమైన విషయం ఎందుకు?
6. మనం శోధింపబడినప్పుడు ఏమి చేయాలి?

మీ స్మార్ట్ ఫోన్ లో ఈ భాగం చూడటానికి ఈ కోడ్ ను ఉపయోగించండి. జీసస్ చలనచిత్రము వెబ్ సైట్ లో ఇతర భాషలు అందుబాటులో ఉన్నాయి.

### ముగింపు

యేసు ఆయన జీవితంలో పాపము లేకుండా ఉండటం వలన ఆయన దేవుని కుమారుడని నిరూపించాడు. ఆయన పాపాన్ని జయించడానికి సహాయకరంగా యేసు బైబిల్ వచనాలు ఉల్లేఖించాడు. ఆయన బాలహీనంగా ఉన్నప్పుడు సాతాను ఆయనను శోధించాడు. సాతాను మనుషులను ఆయా జీవిత పరిస్థితుల్లో తరచూ శోధిస్తూ ఉంటాడు. అందునుబట్టి, మనం బలహీనంగా ఉన్నప్పుడు యేసు మనకు సహాయపడగలడు.

---

### అన్వయము

నీవు ఏవిధంగా స్పందించాలని దేవుడు కోరుతున్నాడో మీరంతా కలిసి మీ గుంపులో పంచుకోండి.

కథను ఒకరికి మరొకరు చెప్పడం సాధన చేయండి (2వ మెట్టు నుండి).

నేటి కథను ఇతరులకు చెప్పి తరువాతి గుంపు కూడికకు వారిని కూడా ఆహ్వానించండి.

ముందుకు చూచుట

ప్రార్థన
- ఈరోజు మనం నేర్చుకున్న దానిని బట్టి దేవునికి వందనాలు తెలుపండి.
- మీ సమాజంలోని ఇతరుల కొరకు ప్రార్థన చేయండి.
- మీ గుంపులోని ఒకరి కొరకు ఒకరు ప్రార్థన చేయండి.

## 6వ భాగము: లేఖనాల నెరవేర్పు గురించి యేసు ప్రకటించుట (లూకా 4:16-30)

వెనుకకు చూచుట

### ఒకరి పట్ల ఒకరు శ్రద్ధ చూపుట

- ఒకరి కొరకు ఒకరు ప్రార్థించుట
- మీ జీవితాల నుండి పంచుకొనుట (ఆరోగ్య సమస్యలు, కుటుంబం, ఆర్థిక పరిస్థితులు, ఆత్మీయ అవసరతలు, ఆటలు, మొ.)

### కలిసి ఆనందించుట

- పాట, వాయిద్యము, నాట్యము లేదా సాక్ష్యాలు
- ఆరాధన

### మీ గుంపు కొరకు మరియు ఒకరి కొరకు ఒకరు దర్శనమును పంచుకొనుట

- మనం యేసుకు మంచి అనుచరులుగా ఉండునట్లు
- మన సమాజం దేవునికి దగ్గరవునట్లు

### యిచ్చుట మరియు పంచుకొనుట

- ఇతరులకు సహాయం చేయడానికి దేవుడు మీకిచ్చిన దానిలో నుండి ఏదైనా ఇవ్వండి

---

పైకి చూచుట

### పరిచయం

యేసుకు ప్రజలు వివిధ రకాలుగా స్పందిస్తారు. కొందరు ఆయన బోధలు అంగీకరిస్తారు కానీ ఆయన ఇచ్చే రక్షణ స్వీకరించరు. కొందరు యేసు గురించి అసలు ఆలోచించరు. మరియు విచారకారంగా, ఆయన సొంత గ్రామమైన నజరేతులోని ప్రజల వలె కొందరు ఆయనను తృణీకరిస్తారు.

1వ మెట్టు: ఈ భాగాన్ని రెండు సార్లు చూడండి.

2వ మెట్టు: ఈ భాగంలోని కథను తమ సొంత మాటల్లో చెప్పమని గుంపు సభ్యుల్లో ఒకరిని కోరండి.

3వ మెట్టు: కథలో ఏవైనా ఖాళీలు లేదా తప్పులు ఉంటే వాటిని సరిచేయడానికి గుంపుకు అనుమతి ఇవ్వండి.

4వ మెట్టు: చర్చ కొరకు ప్రశ్నలు.

1. ఈ కథలో మీకు బాగా నచ్చిన విషయం ఏమిటి? మీ దృష్టిని ఆకర్షించింది ఏమిటి?
2. యెషయా 61లోని లేఖనభాగం చదివేటప్పుడు యేసు ఆయన గురించి ఏమి చెప్పాడు?
3. యేసు పేద ప్రజలు, గుడ్డివారు, చెరలో ఉన్నవారు మరియు అణగారిన వారిపట్ల ఆయన శ్రద్ధ కలిగి ఉన్నాడనే విషయం ఆయన గురించి ఏమి చెబుతుందని మీరు అనుకుంటున్నారు?
4. 18వ వచనంలో "సువార్త" అనే మాటను యేసు ఉపయోగించినప్పుడు, ఆయన ఏమి ఉద్దేశించాడని మీరు అనుకుంటున్నారు? "సువార్త" అనే మాటకు బైబిల్ ఉపయోగించే మరొక మాట మీకు తెలుసా?
5. 18వ వచనంలో "ప్రభువు ఆత్మ నా మీద ఉన్నది" అని ప్రభువు చెబుతాడు. పరిశుద్ధాత్మ యేసు జీవితంపై ఉన్నట్లు మనకు ఇంకా ఎక్కడ కనిపిస్తుంది?
6. ప్రజలు యేసును ఎందుకు తృణీకరించారని మీరు అనుకుంటున్నారు?

మీ స్మార్ట్ ఫోన్ లో ఈ భాగం చూడటానికి ఈ కోడ్ ను ఉపయోగించండి. జీసస్ చలనచిత్రము వెబ్ సైట్ లో ఇతర భాషలు అందుబాటులో ఉన్నాయి.

### ముగింపు

ఆయన పాత నిబంధనలోని మెస్సీయా అని బయలుపరుచుకొనుట ద్వారా యేసు తన పరిచర్య ప్రారంభించాడు. ప్రజల భౌతిక మరియు ఆత్మీయ అవసరతల పట్ల యేసు శ్రద్ధ కలిగియున్నాడు. ప్రజలు తన కుమారుని యందు నమ్మిక ఉంచుట వలన తమ పాపముల నుండి రక్షింపబడి ఆయన రాజ్యంలో ప్రవేశించాలని దేవుడు కోరుతున్నాడు.

---

ముందుకు చూచుట

### అన్వయము

నీవు ఏవిధంగా స్పందించాలని దేవుడు కోరుతున్నాడో మీరంతా కలిసి మీ గుంపులో పంచుకోండి.

కథను ఒకరికి మరొకరు చెప్పడం సాధన చేయండి (2వ మెట్టు నుండి).

నేటి కథను ఇతరులకు చెప్పి తరువాతి గుంపు కూడికకు వారిని కూడా ఆహ్వానించండి.

ప్రార్థన

- ఈరోజు మనం నేర్చుకున్న దానిని బట్టి దేవునికి వందనాలు తెలుపండి.
- మీ సమాజంలోని ఇతరుల కొరకు ప్రార్థన చేయండి.
- మీ గుంపులోని ఒకరి కొరకు ఒకరు ప్రార్థన చేయండి.

# 7 వ భాగము: పరిసయ్యుడు మరియు సుంకరి (లూకా 18:9-14)

వెనుకకు చూచుట

## ఒకరి పట్ల ఒకరు శ్రద్ధ చూపుట

- ఒకరి కొరకు ఒకరు ప్రార్థించుట
- మీ జీవితాల నుండి పంచుకొనుట (ఆరోగ్య సమస్యలు, కుటుంబం, ఆర్థిక పరిస్థితులు, ఆత్మీయ అవసరతలు, ఆటలు, మొ.)

## కలిసి ఆనందించుట

- పాట, వాయిద్యము, నాట్యము లేదా సాక్ష్యాలు
- ఆరాధన

## మీ గుంపు కొరకు మరియు ఒకరి కొరకు ఒకరు దర్శనమును పంచుకొనుట

- మనం యేసుకు మంచి అనుచరులుగా ఉండునట్లు
- మన సమాజం దేవునికి దగ్గరవునట్లు

## యిచ్చుట మరియు పంచుకొనుట

- ఇతరులకు సహాయం చేయడానికి దేవుడు మీకిచ్చిన దానిలో నుండి ఏదైనా ఇవ్వండి

పైకి చూచుట

## పరిచయం

సాధారణంగా ప్రజలు దేవుని దగ్గరకు ఎలా వస్తారు? దానికి ప్రధానంగా రెండు మార్గాలు ఉన్నాయి: నియమనిబంధనలతో కూడిన జాబితాను పాటించటం లేదా విశ్వాసం ద్వారా. క్రైస్తవ్యం తప్ప ప్రతి మతంలో దేవునితో సరైన సంబంధాన్ని కలిగి ఉండాలంటే కొన్ని నియమాలు పాటించాలి. దానికి భిన్నంగా, క్రైస్తవ్యం ఒక్కటే దేవుని చేరాలంటే విశ్వాసం ఉండాలని... ఆయన దయను పొందటానికి నియమాలు పాటించవలసిన అవసరం లేదని బోధిస్తుంది. దేవునితో సరైన సంబంధం కలిగి ఉండటానికి దేవుడు క్రీస్తులో మనకోసం చేసిన క్రియను క్రైస్తవ్యం అంగీకరిస్తుంది. మనం చూడబోతున్న భాగంలో, "పరిసయ్యుడు" అంటే ఇశ్రాయేలు దేశంలో ప్రజలకు దేవుని గురించి బోధించే ఒక మత నాయకుడు. వారు అనేక నియమనిబంధనలు పాటించాలి. వారు సహాయపడవలసిన వారికంటే తామే గొప్పవారని భావించేటట్లు అది చేస్తుంది.

1వ మెట్టు: ఈ భాగాన్ని రెండు సార్లు చూడండి.

2వ మెట్టు: ఈ భాగంలోని కథను తమ సొంత మాటల్లో చెప్పమని గుంపు సభ్యుల్లో ఒకరిని కోరండి.

3వ మెట్టు: కథలో ఏవైనా ఖాళీలు లేదా తప్పులు ఉంటే వాటిని సరిచేయడానికి గుంపుకు అనుమతి ఇవ్వండి.

4వ మెట్టు: చర్చ కొరకు ప్రశ్నలు.

1. ఈ కథలో మీకు బాగా నచ్చిన విషయం ఏమిటి? మీ దృష్టిని ఆకర్షించింది ఏమిటి?
2. సుంకరులు ఆక్రమణదారులైన రోమా ప్రభుత్వం కొరకు పని చేస్తూ ప్రజలచేత పెద్ద మొత్తంలో పన్నులు కట్టించేవారు కనుక వారు ప్రజలచేత ద్వేషించబడేవారు. ఈ కథ కోసం యేసు సుంకరిని ఎందుకు ఎంచుకున్నాడని మీరు అనుకుంటున్నారు?
3. ప్రార్థించేటప్పుడు పరిసయ్యుడు ఎటువంటి ప్రవర్తన కలిగి ఉన్నాడు? అతడు ఇతరులపట్ల ఎందుకు చిన్నచూపు కలిగి ఉన్నాడు?
4. సుంకరి ఎటువంటి ప్రవర్తన కలిగి ఉన్నాడు? ఏమి చేయమని అతడు దేవుని కోరాడు?
5. "నీతిమంతులుగా తీర్చబడుట" (రోమా 5:1 చూడండి) అనే మాటకు అర్థం ఏమిటని మీరు అనుకుంటున్నారు?
6. ఈ ఇద్దరు వ్యక్తులలో ఎవరు దేవునితో సమాధానపడి ఇంటికి వెళ్లారు? ఎందుకు?

మీ స్మార్ట్ ఫోన్ లో ఈ భాగం చూడటానికి ఈ కోడ్ ను ఉపయోగించండి. జీసస్ చలనచిత్రము వెబ్ సైట్ లో ఇతర భాషలు అందుబాటులో ఉన్నాయి.

## ముగింపు

దేవునితో సమాధానపడటానికి క్రైస్తవ్యంలో ఎటువంటి నియమాలు అవసరం ఉండవు. విశ్వాసం మాత్రమే. దేవుని మీద నమ్మిక ఉంచడానికి బదులు తమపై తాము నమ్మకం ఉంచుకుంటారు కనుక ప్రజలు దేవుని వద్దకు రావడానికి గర్వం అడ్డువస్తుంది. మనుషులు దయ కొరకు దేవుని అడిగినప్పుడు ఆయన వారికి అనుగ్రహిస్తాడు.

ముందుకు చూచుట

## అన్వయము

నీవు ఏవిధంగా స్పందించాలని దేవుడు కోరుతున్నాడో మీరంతా కలిసి మీ గుంపులో పంచుకోండి.

కథను ఒకరికి మరొకరు చెప్పడం సాధన చేయండి (2వ మెట్టు నుండి).

నేటి కథను ఇతరులకు చెప్పి తరువాతి గుంపు కూడికకు వారిని కూడా ఆహ్వానించండి.

ప్రార్థన

- ఈరోజు మనం నేర్చుకున్న దానిని బట్టి దేవునికి వందనాలు తెలుపండి.
- మీ సమాజంలోని ఇతరుల కొరకు ప్రార్థన చేయండి.
- మీ గుంపులోని ఒకరి కొరకు ఒకరు ప్రార్థన చేయండి.

# 8వ భాగము: అద్భుత రీతిలో చేపలు పట్టుట (లూకా 5:1-11)

**ఒకరి పట్ల ఒకరు శ్రద్ధ చూపుట**

- ఒకరి కొరకు ఒకరు ప్రార్థించుట
- మీ జీవితాల నుండి పంచుకొనుట (ఆరోగ్య సమస్యలు, కుటుంబం, ఆర్థిక పరిస్థితులు, ఆత్మీయ అవసరతలు, ఆటలు, మొ.)

**కలిసి ఆనందించుట**

- పాట, వాయిద్యము, నాట్యము లేదా సాక్ష్యాలు
- ఆరాధన

వెనుకకు చూచుట

**మీ గుంపు కొరకు మరియు ఒకరి కొరకు ఒకరు దర్శనమును పంచుకొనుట**

- మనం యేసుకు మంచి అనుచరులుగా ఉండునట్లు
- మన సమాజం దేవునికి దగ్గరవునట్లు

**యిచ్చుట మరియు పంచుకొనుట**

- ఇతరులకు సహాయం చేయడానికి దేవుడు మీకిచ్చిన దానిలో నుండి ఏదైనా ఇవ్వండి

**పరిచయం – మీరు ఫలభరితమైన సాక్షిగా ఉండుట ఎలా?**

ఆయన మెస్సీయా అని తన శిష్యులకు చూపించడానికి, మరియు ఆయనను వెంబడించి వారు "మనుష్యులను పట్టు జాలరులుగా" మారడానికి యేసు అద్భుతాలు చేశాడు. యేసు మెస్సీయా అని వారు గుర్తించి, తమ వలలు విడిచిపెట్టి ఆయనను వెంబడించారు. జీవితంలో మనుష్యులను దేవుని దగ్గరకు నడిపించడంకంటే గొప్ప అనుభూతి మరియు ఆత్మీయ తృప్తిని ఇచ్చే పని మరేది లేదు. మీరు యేసు సూచనలు పాటించినప్పుడు మీ వల కూడా నిండిపోతుంది-మీరు మునుపు ఎన్నడూ యేసు గురించి ఇతరులకు చెప్పి ఉండకపోయినప్పటికి. మీరు పేతురు వలె నమ్మలేని స్థితిలో ఉన్నప్పటికీ. అయితే, మీరు విధేయత చూపిస్తే, అనేకమంది యేసు అనుచరులుగా మారడానికి ప్రభువు మిమ్మల్ని వాడుకుంటాడు.

పైకి చూచుట

1వ మెట్టు: ఈ భాగాన్ని రెండు సార్లు చూడండి.

2వ మెట్టు: ఈ భాగంలోని కథను తమ సొంత మాటల్లో చెప్పమని గుంపు సభ్యుల్లో ఒకరిని కోరండి.

3వ మెట్టు: కథలో ఏవైనా ఖాళీలు లేదా తప్పులు ఉంటే వాటిని సరిచేయడానికి గుంపుకు అనుమతి ఇవ్వండి.

4వ మెట్టు: చర్చ కొరకు ప్రశ్నలు.

1. ఈ కథలో మీకు బాగా నచ్చిన విషయం ఏమిటి? మీ దృష్టిని ఆకర్షించింది ఏమిటి?
2. యేసు పేతురును ఏమి చేయమని కోరాడు? అది ఒక సలహా మాత్రమేనా లేదా ఆజ్ఞ అనుకుంటున్నారా? అది యేసు గురించి ఏమి తెలుపుతుంది?
3. యేసు మాటలకు పేతురు స్పందన ఏమిటి?
4. "పాపాత్ముడను" అని పేతురు ఎందుకు అన్నాడని మీరు అనుకుంటున్నారు? అద్భుతంగా చేపలు పట్టిన తర్వాత యేసును తన వద్ద నుండి దూరముగా వెళ్ళమని ఎందుకు చెప్పాడు?
5. పేతురు, యాకోబు, మరియు యోహాను యేసు పట్ల వారి సమర్పణ ఎలా చూపించారు?
6. వారు "మనుష్యులను పట్టు జాలరులు" గా మారతారని యేసు చెప్పిన మాటకు అర్థం ఏమిటని మీరు అనుకుంటున్నారు?
7. యేసు గురించి ఇతరులతో మాట్లాడకుండా మీకు అడ్డువచ్చే కొన్ని విషయాలు ఏమిటి?
8. "భయపడవద్దు" అని యేసు వారితో చెప్పాడు. అద్భుతాన్ని చూసిన తర్వాత, యేసు వారితో మాట్లాడిన మాటలు విన్న తర్వాత శిష్యులు దేని గురించి భయపడ్డారని మీరు అనుకుంటున్నారు?

మీ స్మార్ట్ ఫోన్ లో ఈ భాగం చూడటానికి ఈ కోడ్ ను ఉపయోగించండి. జీసస్ చలనచిత్రము వెబ్ సైట్ లో ఇతర భాషలు అందుబాటులో ఉన్నాయి.

**ముగింపు**

మీరు ఫలభరితమైన సాక్షులుగా ఉండాలంటే, మీరు క్రైస్తవులనే ధైర్యం ఉండాలి మరియు ఒప్పుకోని పాపం ఏదీ మీ జీవితంలో ఉండకూడదు. మీరు పరిశుద్ధాత్మ చేత నింపబడి ఉండాలి. మనం కలిసి ముందు నేర్చుకున్న పాఠాల్లో ఉన్న అంశాలు ఇవే. చివరిగా, సువార్త గాథ నేర్చుకొనుట ద్వారా మీ విశ్వాసాన్ని ఇతరులతో పంచుకొనుటకు మీరు సిద్ధపడి ఉండాలి. ఈ గాథను మీ సొంత మాటల్లో చెప్పవచ్చు లేదా యేసు గురించి తెలుసుకోవలసి ఉన్న మీ స్నేహితునికి లేదా పొరుగువానికి జీసస్ చలనచిత్రంలోని ఆఖరి భాగాన్ని చూపించవచ్చు. అతి ప్రాముఖ్యంగా, మనుషులను మీరు ప్రేమించాలి మరియు వెళ్ళి వారికి సువార్త ప్రకటించాలి.

**అన్వయము**

నీవు ఏవిధంగా స్పందించాలని దేవుడు కోరుతున్నాడో మీరంతా కలిసి మీ గుంపులో పంచుకోండి.

కథను ఒకరికి మరొకరు చెప్పడం సాధన చేయండి (2వ మెట్టు నుండి).

నేటి కథను ఇతరులకు చెప్పి తరువాతి గుంపు కూడికకు వారిని కూడా ఆహ్వానించండి.

ప్రార్థన

- ఈరోజు మనం నేర్చుకున్న దానిని బట్టి దేవునికి వందనాలు తెలుపండి.
- మీ సమాజంలోని ఇతరుల కొరకు ప్రార్థన చేయండి.
- మీ గుంపులోని ఒకరి కొరకు ఒకరు ప్రార్థన చేయండి.

ముందుకు చూచుట

# 9వ భాగము: యాయీరు కుమార్తె బ్రతికింపబడుట (లూకా 8:40-42, 49-56)

వెనుకకు చూచుట

### ఒకరి పట్ల ఒకరు శ్రద్ధ చూపుట

- ఒకరి కొరకు ఒకరు ప్రార్థించుట
- మీ జీవితాల నుండి పంచుకొనుట (ఆరోగ్య సమస్యలు, కుటుంబం, ఆర్థిక పరిస్థితులు, ఆత్మీయ అవసరతలు, ఆటలు, మొ.)

### కలిసి ఆనందించుట

- పాట, వాయిద్యము, నాట్యము లేదా సాక్ష్యాలు
- ఆరాధన

### మీ గుంపు కొరకు మరియు ఒకరి కొరకు ఒకరు దర్శనమును పంచుకొనుట

- మనం యేసుకు మంచి అనుచరులుగా ఉండునట్లు
- మన సమాజం దేవునికి దగ్గరవునట్లు

### యిచ్చుట మరియు పంచుకొనుట

- ఇతరులకు సహాయం చేయడానికి దేవుడు మీకిచ్చిన దానిలో నుండి ఏదైనా ఇవ్వండి

---

పైకి చూచుట

### పరిచయం

దుఃఖము సాధారణ మానవ భావోద్వేగము. ఈ కథలో ఒక తండ్రి తన కుమార్తె అనారోగ్యంతో ఉండేది, ఇప్పుడు చనిపోయింది కనుక దుఃఖిస్తున్నాడు. వచ్చి ఆమెను స్వస్థపరచమని అతడు యేసును కోరాడు కానీ ఇప్పుడు అలస్యమైపోయింది. అయినప్పటికీ, భయపడకుండా కేవలం నమ్మమని యేసు అతనితో చెప్పాడు. అప్పుడు యేసు ఆ కుమార్తెను బ్రతికించి ఆ తండ్రి దుఃఖాన్ని తొలగించాడు. యేసు గురించిన ఒక అద్భుతమైన విషయం ఏమిటంటే, ఆయన ఒకవేళ మనం దుఃఖించేటప్పుడు అద్భుతం చేయకపోయినా, మనం విచారంతో ఉన్న సమయంలో మన హృదయాన్ని స్వస్థపరచి మనకు సహాయం చేయగలడు.

1వ మెట్టు: ఈ భాగాన్ని రెండు సార్లు చూడండి.

2వ మెట్టు: ఈ భాగంలోని కథను తమ సొంత మాటల్లో చెప్పమని గుంపు సభ్యుల్లో ఒకరిని కోరండి.

3వ మెట్టు: కథలో ఏవైనా ఖాళీలు లేదా తప్పులు ఉంటే వాటిని సరిచేయడానికి గుంపుకు అనుమతి ఇవ్వండి.

4వ మెట్టు: చర్చ కొరకు ప్రశ్నలు.

1. ఈ కథలో మీకు బాగా నచ్చిన విషయం ఏమిటి? మీ దృష్టిని ఆకర్షించింది ఏమిటి?
2. వచ్చి తన కుమార్తెకు సహాయం చేయమని యాయీరు యేసును ఎందుకు బ్రతిమిలాడాడు? యేసు గురించి అతని అభిప్రాయం ఏమై ఉంటుందని ఇది తెలుపుతుంది?
3. యాయీరు కుమార్తె చనిపోలేదు అని యేసు తెలుసుకున్నప్పుడు అతనికి ఏమి చెప్పాడు?
4. ఆ బాలిక చనిపోలేదు, కేవలం నిద్రపోతుంది అని తన తల్లిదండ్రులు వినినప్పుడు వారు ఎలా స్పందించారు?
5. యేసు చనిపోయినవారిని లేపగలడని ఆయన గురించి మనకు ఇది ఏమి చూపిస్తుంది?
6. ఈ అద్భుతాన్ని చూసినప్పుడు పేతురు, యాకోబు మరియు యోహాను ఏమి ఆలోచించారని మీరు అనుకుంటున్నారు?

మీ స్మార్ట్ ఫోన్ లో ఈ భాగం చూడటానికి ఈ కోడ్ ను ఉపయోగించండి. జీసస్ చలనచిత్రము వెబ్ సైట్ లో ఇతర భాషలు అందుబాటులో ఉన్నాయి.

### ముగింపు

యేసు మనుషులను మరణం నుండి బ్రతికించగలడు, ఇది మరలా ఆయన దేవుని కుమారుడని నిరూపిస్తుంది. దుఃఖించేవారి పట్ల యేసు దయ కలిగి ఉన్నాడు. మరణం మరియు కోల్పోవుట గురించి మనకున్న భయాల విషయంలో యేసు మనకు సహాయపడగలడు. మన శ్రమలు మరియ కష్టాల్లో యేసు మనకు సహాయపడగలడని మనం నమ్మాలని ఆయన కోరుతున్నాడు.

---

ముందుకు చూచుట

### అన్వయము

నీవు ఏవిధంగా స్పందించాలని దేవుడు కోరుతున్నాడో మీరంతా కలిసి మీ గుంపులో పంచుకోండి.

కథను ఒకరికి మరొకరు చెప్పడం సాధన చేయండి (2వ మెట్టు నుండి).

నేటి కథను ఇతరులకు చెప్పి తరువాతి గుంపు కూడికకు వారిని కూడా ఆహ్వానించండి.

ప్రార్థన

- ఈరోజు మనం నేర్చుకున్న దానిని బట్టి దేవునికి వందనాలు తెలుపండి.
- మీ సమాజంలోని ఇతరుల కొరకు ప్రార్థన చేయండి.
- మీ గుంపులోని ఒకరి కొరకు ఒకరు ప్రార్థన చేయండి.

# 10వ భాగము: శిష్యులను ఎన్నుకొనుట (లూకా 6:12-16)

వెనుకకు చూచుట

### ఒకరి పట్ల ఒకరు శ్రద్ధ చూపుట

- ఒకరి కొరకు ఒకరు ప్రార్థించుట
- మీ జీవితాల నుండి పంచుకొనుట (ఆరోగ్య సమస్యలు, కుటుంబం, ఆర్థిక పరిస్థితులు, ఆత్మీయ అవసరతలు, ఆటలు, మొ.)

### కలిసి ఆనందించుట

- పాట, వాయిద్యము, నాట్యము లేదా సాక్ష్యాలు
- ఆరాధన

### మీ గుంపు కొరకు మరియు ఒకరి కొరకు ఒకరు దర్శనమును పంచుకొనుట

- మనం యేసుకు మంచి అనుచరులుగా ఉండునట్లు
- మన సమాజం దేవునికి దగ్గరవునట్లు

### యిచ్చుట మరియు పంచుకొనుట

- ఇతరులకు సహాయం చేయడానికి దేవుడు మీకిచ్చిన దానిలో నుండి ఏదైనా ఇవ్వండి

---

పైకి చూచుట

### పరిచయం

“అపొస్తలులు” అని పిలువబడిన ప్రత్యేకమైన కొందరు అనుచరుల ద్వారా ఆయన పరిచర్య కొనసాగాలని యేసు ముందుగానే ఆలోచించాడు. ఆ మాటకు “వార్తాహరులు” అని అర్థం. సాధారణంగా మనం వారిని ఎన్నుకునే విధానికి భిన్నంగా, యేసు విద్యలేనివారు, కష్టపడి పనిచేసుకునేవారు, “పాపులు” గా పిలువబడినవారు, కొన్నిసార్లు విశ్వాసంలో బాలహీనులు మరియు ఆయన పట్ల సరైన నిబద్ధత లేనివారినే ఆయన ఎన్నుకున్నాడు. ఆయనను వెంబడించడానికి ఇష్టపడితే యేసు ఎవరినైనా వాడుకొనడానికి ఇష్టపడుతున్నాడని అది మనకు చూపిస్తుంది.

1వ మెట్టు: ఈ భాగాన్ని రెండు సార్లు చూడండి.

2వ మెట్టు: ఈ భాగంలోని కథను తమ సొంత మాటల్లో చెప్పమని గుంపు సభ్యుల్లో ఒకరిని కోరండి.

3వ మెట్టు: కథలో ఏవైనా ఖాళీలు లేదా తప్పులు ఉంటే వాటిని సరిచేయడానికి గుంపుకు అనుమతి ఇవ్వండి.

4వ మెట్టు: చర్చ కొరకు ప్రశ్నలు.

1. ఈ కథలో మీకు బాగా నచ్చిన విషయం ఏమిటి? మీ దృష్టిని ఆకర్షించింది ఏమిటి?
2. యేసు ఆయన పన్నెండు మంది అపొస్తలులను ఎన్నుకునే ముందు రాత్రంతా దేవునికి ప్రార్థన చేస్తూ ఎందుకు సమయం గడిపాడని మీరు అనుకుంటున్నారు?
3. యేసు సొంత ప్రజలచేత ద్వేషించబడే సుంకరియైన మత్తయిని ఎన్నుకున్నాడు. ఇది యేసు గురించి ఏమి తెలియజేస్తుంది?
4. మత్తయి సుంకపు మెట్టును విడిచిపెట్టి యేసును ఎందుకు వెంబడించాడని మీరు అనుకుంటున్నారు? యేసును వెంబడించడానికి మత్తయి ఏమి వదులుకొని ఉంటాడు?
5. మత్తయి యేసు చేత పిలువబడిన తరువాత తన స్నేహితులందరిని పిలిచి విందును ఎందుకు ఏర్పాటు చేశాడని మీరు అనుకుంటున్నారు?
6. “అపొస్తలుడు” అంటే “వార్తాహరుడు” అని అర్థం. ఇప్పటి వరకు మీరు నేర్చుకున్నదానిలోనుండి, సేవ చేయడానికి అపొస్తలులు వెళ్ళినప్పుడు వారు ఏమి ప్రకటించి ఉండవచ్చు?

మీ స్మార్ట్ ఫోన్ లో ఈ భాగం చూడటానికి ఈ కోడ్ ను ఉపయోగించండి. జీసస్ చలనచిత్రము వెబ్ సైట్ లో ఇతర భాషలు అందుబాటులో ఉన్నాయి.

### ముగింపు

ప్రార్థన యేసుకు ప్రాముఖ్యమైతే, మనకు కూడా అది ప్రాముఖ్యమైనదే అవుతుంది. యేసు సాధారణమైన మరియు పాపాత్ములైన వారిని కూడా ఎన్నుకున్నాడు. ఆయన పరిచర్యకు యేసు మనుషులను వాడుకుంటాడు. మత్తయి చేసినట్లే, మనం ఇతరులకు యేసును పరిచయం చేయాలని ఆయన కోరుతున్నాడు.

---

ముందుకు చూచుట

### అన్వయము

నీవు ఏవిధంగా స్పందించాలని దేవుడు కోరుతున్నాడో మీరంతా కలిసి మీ గుంపులో పంచుకోండి.

కథను ఒకరికి మరొకరు చెప్పడం సాధన చేయండి (2వ మెట్టు నుండి).

నేటి కథను ఇతరులకు చెప్పి తరువాతి గుంపు కూడికకు వారిని కూడా ఆహ్వానించండి.

ప్రార్థన

- ఈరోజు మనం నేర్చుకున్న దానిని బట్టి దేవునికి వందనాలు తెలుపండి.
- మీ సమాజంలోని ఇతరుల కొరకు ప్రార్థన చేయండి.
- మీ గుంపులోని ఒకరి కొరకు ఒకరు ప్రార్థన చేయండి.

# 11వ భాగము: ధన్యతలు (లూకా 6:20-27)

వెనుకకు చూచుట

**ఒకరి పట్ల ఒకరు శ్రద్ధ చూపుట**

- ఒకరి కొరకు ఒకరు ప్రార్థించుట
- మీ జీవితాల నుండి పంచుకొనుట (ఆరోగ్య సమస్యలు, కుటుంబం, ఆర్థిక పరిస్థితులు, ఆత్మీయ అవసరతలు, ఆటలు, మొ.)

**కలిసి ఆనందించుట**

- పాట, వాయిద్యము, నాట్యము లేదా సాక్ష్యాలు
- ఆరాధన

**మీ గుంపు కొరకు మరియు ఒకరి కొరకు ఒకరు దర్శనమును పంచుకొనుట**

- మనం యేసుకు మంచి అనుచరులుగా ఉండునట్లు
- మన సమాజం దేవునికి దగ్గరవునట్లు

**యిచ్చుట మరియు పంచుకొనుట**

- ఇతరులకు సహాయం చేయడానికి దేవుడు మీకిచ్చిన దానిలో నుండి ఏదైనా ఇవ్వండి

---

పైకి చూచుట

**పరిచయం**

యేసును విశ్వసించినవారు ఆయనను వెంబడించాలని కూడా ఆయన కోరుతున్నాడు. యేసును వెంబడించి ఆయన ఆజ్ఞలు పాటించినప్పుడు మనకు సంపూర్ణ సంతృప్తి మరియు ఆశీర్వాదం కలుగుతాయని ఆయనకు తెలుసు. లూకా సువార్తలోని ఈ భాగంలో, మనుషులు యేసు అనుచరులుగా మారకముందు తమ గురించి తాము ఏవిధంగా ఆలోచించుకోవాలో ఆయన వివరించాడు. ఆయన తన శిష్యులను "దీనులు" మరియు "ఆకలిగొన్నవారు" అని సంబోధించాడు. ఈ రెండు మాటలు యేసును రక్షకునిగా  అంగీకరించిన మరియు ఆయనను వెంబడించడానికి ద్వారములు తెరిచిన హృదయము యొక్క స్థితిని వర్ణిస్తున్నట్లు మనం చూస్తాము.

1వ మెట్టు: ఈ భాగాన్ని రెండు సార్లు చూడండి.

2వ మెట్టు: ఈ భాగంలోని కథను తమ సొంత మాటల్లో చెప్పమని గుంపు సభ్యుల్లో ఒకరిని కోరండి.

3వ మెట్టు: కథలో ఏవైనా ఖాళీలు లేదా తప్పులు ఉంటే వాటిని సరిచేయడానికి గుంపుకు అనుమతి ఇవ్వండి.

4వ మెట్టు: చర్చ కొరకు ప్రశ్నలు.

1. ఈ కథలో మీకు బాగా నచ్చిన విషయం ఏమిటి? మీ దృష్టిని ఆకర్షించింది ఏమిటి?
2. "ఆత్మవిషయమై దీనులైనవారు" గురించి యేసు మాట్లాడినప్పుడు, ఆయన మాట్లాడింది ఆర్థికంగా దీనులుగా ఉన్నవారి గురించి కాదు గాని ఆయన ఆత్మీయ దీనత్వం కలిగినవారి గురించి మాట్లాడాడు. "ఆత్మవిషయమై దీనులైనవారు" గా ఉండుట అంటే ఏమని మీరు అనుకుంటున్నారు?
3. అదేవిధంగా, "ఆకలిగొన్నవారు" గురించి యేసు మాట్లాడినప్పుడు, ఆయన శారీరక ఆకలి గురించి కాదు గాని ఆత్మీయ ఆకలి గురించి మాట్లాడాడు. "ఆత్మీయ ఆకలి" అంటే ఏమిటని మీరు అనుకుంటున్నారు?
4. క్రైస్తవులు కానివారి చేత క్రైస్తవులు ద్వేషించబడే సమయం ఉంటుంది. క్రైస్తవులకు అన్యాయం జరిగినప్పుడు వారు ఎలా స్పందించాలి?
5. యేసు అనుచరులు హింసింపబడినప్పుడు వారు "ధన్యులు" అని చెబుతున్నాడు. హింసింపబడేవాడు ఏవిధంగా ధన్యుడు అవుతాడు?
6. ఈలోకంలో ధనికులైనవారికి యేసును నమ్ముట ఎందుకు కష్టంగా ఉంటుంది?

మీ స్మార్ట్ ఫోన్ లో ఈ భాగం చూడటానికి ఈ కోడ్ ను ఉపయోగించండి. జీసస్ చలనచిత్రము వెబ్ సైట్ లో ఇతర భాషలు అందుబాటులో ఉన్నాయి.

**ముగింపు**

యేసును వెంబడించుట అంటే దీన మనస్సు కలిగి ఉండటం అని అర్థం. యేసును వెంబడించుట అంటే ఆయన ఆజ్ఞలలో సంతృప్తిని మరియు సమాధానాన్ని కలిగి ఉండటం. యేసును వెంబడించుట అంటే నీపట్ల అన్యాయంగా ప్రవర్తించిన వారిని నీవు క్షమిస్తావు. యేసును వెంబడించుట అంటే నీ బహుమానం పొందే స్థలమైన పరలోకం కోసం ఎదురుచూస్తావు.

---

ముందుకు చూచుట

**అన్వయము**

నీవు ఏవిధంగా స్పందించాలని దేవుడు కోరుతున్నాడో మీరంతా కలిసి మీ గుంపులో పంచుకోండి.
కథను ఒకరికి మరొకరు చెప్పడం సాధన చేయండి (2వ మెట్టు నుండి).
నేటి కథను ఇతరులకు చెప్పి తరువాతి గుంపు కూడికకు వారిని కూడా ఆహ్వానించండి.

ప్రార్థన

- ఈరోజు మనం నేర్చుకున్న దానిని బట్టి దేవునికి వందనాలు తెలుపండి.
- మీ గుంపులోని ఒకరి కొరకు ఒకరు ప్రార్థన చేయండి.
- మీ సమాజంలోని ఇతరుల కొరకు ప్రార్థన చేయండి.

# 12వ భాగము: కొండ మీద ప్రసంగం (లూకా 6:24-46)

### ఒకరి పట్ల ఒకరు శ్రద్ధ చూపుట

వెనుకకు చూచుట

- ఒకరి కొరకు ఒకరు ప్రార్థించుట
- మీ జీవితాల నుండి పంచుకొనుట (ఆరోగ్య సమస్యలు, కుటుంబం, ఆర్థిక పరిస్థితులు, ఆత్మీయ అవసరతలు, ఆటలు, మొ.)

### కలిసి ఆనందించుట

- పాట, వాయిద్యము, నాట్యము లేదా సాక్ష్యాలు
- ఆరాధన

### మీ గుంపు కొరకు మరియు ఒకరి కొరకు ఒకరు దర్శనమును పంచుకొనుట

- మనం యేసుకు మంచి అనుచరులుగా ఉండునట్లు
- మన సమాజం దేవునికి దగ్గరవునట్లు

### యిచ్చుట మరియు పంచుకొనుట

- ఇతరులకు సహాయం చేయడానికి దేవుడు మీకిచ్చిన దానిలో నుండి ఏదైనా ఇవ్వండి

---

### పరిచయం

పైకి చూచుట

అనేకమంది యేసును అభిమానిస్తారు. చాలామంది ఆయన బోధనలను పొగుడుతారు. వారు చర్చికి రావాలని యేసు కోరుకుంటున్నాడు అని అనేకమంది చర్చికి వెళ్తారు. కానీ ఆయనను ప్రేమించువారు మరియు ఆయనను వెంబడించువారు ఆయన చెప్పింది చేయాలని యేసు చెప్పాడు. ఆయన ఆజ్ఞలను పాటించడం ద్వారా ప్రజలు పరలోకానికి వెళ్తారని ఆయన చెప్పడం లేదు కాని, వారు ఆయన మాటను గైకొనడం ద్వారా వారి జీవితాల్లో సంతృప్తి మరియు ఆశీర్వాదం కలగాలని చెప్పాడు.

1వ మెట్టు: ఈ భాగాన్ని రెండు సార్లు చూడండి.
2వ మెట్టు: ఈ భాగంలోని కథను తమ సొంత మాటల్లో చెప్పమని గుంపు సభ్యుల్లో ఒకరిని కోరండి.
3వ మెట్టు: కథలో ఏవైనా ఖాళీలు లేదా తప్పులు ఉంటే వాటిని సరిచేయడానికి గుంపుకు అనుమతి ఇవ్వండి.
4వ మెట్టు: చర్చ కొరకు ప్రశ్నలు.

1. ఈ కథలో మీకు బాగా నచ్చిన విషయం ఏమిటి? మీ దృష్టిని ఆకర్షించింది ఏమిటి?
2. మనుషులు ధనికులు కావాలని ఎందుకు ఆశిస్తారని మీరు అనుకుంటున్నారు? యేసు ఎక్కువ సమయాన్ని ధనం గురించి మాట్లాడటానికి ఎందుకు వెచ్చించారని మీరు అనుకుంటున్నారు?
3. యేసు బోధించుట విన్నవారు ఆయనకు ఎలా స్పందించారు?
4. "దయ" అనే మాటకు అర్థం ఏమిటి? దేవుడు మనుషుల పట్ల దయను ఏవిధంగా చూపిస్తాడని మీరు అనుకుంటున్నారు?
5. మిమ్మల్ని బాధపెట్టే పనులు చేసిన వారిని క్షమించడం ఎందుకు కష్టంగా ఉంటుంది? మనల్ని క్షమించడం దేవునికి కష్టంగా ఉంటుందా?
6. ఈ లేఖనభాగం ఆధారంగా, ఇతరులకు తీర్పుతీర్చడం మరియు వారిని విమర్శించడం ఎందుకు తప్పని మీరు అనుకుంటున్నారు?

మీ స్మార్ట్ ఫోన్ లో ఈ భాగం చూడటానికి ఈ కోడ్ ను ఉపయోగించండి. జీసస్ చలనచిత్రము వెబ్ సైట్ లో ఇతర భాషలు అందుబాటులో ఉన్నాయి.

### ముగింపు

సంపద మనల్ని పరలోకం నుండి ఏవిధంగా దూరం చేస్తుందో యేసు మరలా హెచ్చరిస్తున్నాడు. దేవుడు దయ కలిగినవాడు మరియు మనం కూడా ఇతరులకు దయ చూపించాలని యేసు మనకు జ్ఞాపకం చేస్తున్నాడు. మనం క్షమించబడ్డాము కనుక మనం కూడా ఇతరులను క్షమించాలని యేసు మనకు జ్ఞాపకం చేస్తున్నాడు. మనం కూడా అదే పని చేస్తూ ఉండవచ్చు కనుక మనం ఇతరులకు తీర్పుతీర్చి వేషధారులుగా మారకూడదని యేసు మనల్ని హెచ్చరిస్తున్నాడు.

---

### అన్వయము

ముందుకు చూచుట

నీవు ఏవిధంగా స్పందించాలని దేవుడు కోరుతున్నాడో మీరంతా కలిసి మీ గుంపులో పంచుకోండి.

కథను ఒకరికి మరొకరు చెప్పడం సాధన చేయండి (2వ మెట్టు నుండి).

నేటి కథను ఇతరులకు చెప్పి తరువాతి గుంపు కూడికకు వారిని కూడా ఆహ్వానించండి.

ప్రార్థన
- ఈరోజు మనం నేర్చుకున్న దానిని బట్టి దేవునికి వందనాలు తెలుపండి.
- మీ సమాజంలోని ఇతరుల కొరకు ప్రార్థన చేయండి.
- మీ గుంపులోని ఒకరి కొరకు ఒకరు ప్రార్థన చేయండి.

**13వ భాగము: ఇందులో లేదు.**

**ఈ అతి చిన్న భాగానికి బైబిల్ స్టడీ లేదు.**

**14వ భాగములోనికి వెళ్ళండి.**

# 14వ భాగము: పాపాత్మురాలైన స్త్రీ క్షమించబడుట (లూకా 7:36-50)

**ఒకరి పట్ల ఒకరు శ్రద్ధ చూపుట**

- ఒకరి కొరకు ఒకరు ప్రార్థించుట
- మీ జీవితాల నుండి పంచుకొనుట (ఆరోగ్య సమస్యలు, కుటుంబం, ఆర్థిక పరిస్థితులు, ఆత్మీయ అవసరతలు, ఆటలు, మొ.)

**కలిసి ఆనందించుట**

వెనుకకు చూచుట

- పాట, వాయిద్యము, నాట్యము లేదా సాక్ష్యాలు
- ఆరాధన

**మీ గుంపు కొరకు మరియు ఒకరి కొరకు ఒకరు దర్శనమును పంచుకొనుట**

- మనం యేసుకు మంచి అనుచరులుగా ఉండునట్లు
- మన సమాజం దేవునికి దగ్గరవునట్లు

**యిచ్చుట మరియు పంచుకొనుట**

- ఇతరులకు సహాయం చేయడానికి దేవుడు మీకిచ్చిన దానిలో నుండి ఏదైనా ఇవ్వండి

**పరిచయం – దేవుని ప్రేమ మరియు క్షమాపణ మీరు ఎలా అనుభవించగలరు?**

యేసు సుంకరులు, వేశ్యలు మరియు రోగులను ప్రేమించి వారితో సమయం గడిపాడు. (ఆ రోజుల్లో రోగుల వారి అస్వస్థతనుబట్టి పాపులుగా పరిగణింపబడేవారు.) యేసు ఎన్నడూ వీరికి తీర్పుతీర్చలేదు; వాస్తవానికి, ఇతరులకంటే తామే గొప్పవారని అనుకునే మత నాయకులను మాత్రమే ఆయన విమర్శించాడు. దేవుని క్షమాపణ మరియు అంగీకారాన్ని పొందటానికి ప్రజలు పాటించవలసిన "ధర్మశాస్త్రం" అని పిలువబడే కొన్ని ప్రత్యేకమైన నియమాలకే ఈ మత నాయకులు ప్రాముఖ్యతనిచ్చేవారు. యేసు, సిలువలో మరణించుట ద్వారా, మనకు విమోచన- పాపం నుండి విమోచన, మన సొంత పనుల ద్వారా దేవుని అంగీకారాన్ని పొందుకొనుట నుండి విమోచన, మరియు "ధర్మశాస్త్రం" అజ్ఞాపించే విషయాలన్నీ పాటించలేకపోవుట వలన వచ్చే అపరాధభావము వలన కలిగే బంధకాల నుండి విమోచన ఇచ్చాడని బైబిల్ బోధిస్తుంది.

పైకి చూచుట

1వ మెట్టు: ఈ భాగాన్ని రెండు సార్లు చూడండి.

2వ మెట్టు: ఈ భాగంలోని కథను తమ సొంత మాటల్లో చెప్పమని గుంపు సభ్యుల్లో ఒకరిని కోరండి.

3వ మెట్టు: కథలో ఏవైనా ఖాళీలు లేదా తప్పులు ఉంటే వాటిని సరిచేయడానికి గుంపుకు అనుమతి ఇవ్వండి.

4వ మెట్టు: చర్చ కొరకు ప్రశ్నలు.

1. ఈ కథలో మీకు బాగా నచ్చిన విషయం ఏమిటి? మీ దృష్టిని ఆకర్షించింది ఏమిటి?
2. యవ్వనస్తురాలైన ఈ స్త్రీ ఎందుకు ఏడుస్తుందని మీరు అనుకుంటున్నారు?
3. ఆ స్త్రీ చేసిన పనికి పరిసయ్యుని స్పందన ఏవిధంగా ఉంది? అది యేసు స్పందించిన విధానానికి ఏవిధంగా భిన్నంగా ఉంది?
4. క్షమాపణ గురించి పరిసయ్యునికి యేసు చెప్పిన కథలోని ముఖ్య అంశం ఏమిటి?
5. ఆ స్త్రీ యేసును విశ్వసించినట్లు ఎలా చూపించింది?
6. సీమోను యేసుకు ఎటువంటి మర్యాద ఎందుకు చేయలేదని మీరు అనుకుంటున్నారు?
7. "నీ విశ్వాసమే నిన్ను రక్షించింది" అనే యేసు ఆ స్త్రీకి చెప్పినప్పుడు, ఆమె దేనినుండి రక్షింపబడిందని మీరు అనుకుంటున్నారు?

మీ స్మార్ట్ ఫోన్ లో ఈ భాగం చూడటానికి ఈ కోడ్ ను ఉపయోగించండి. జీసస్ చలనచిత్రము వెబ్ సైట్ లో ఇతర భాషలు అందుబాటులో ఉన్నాయి.

**ముగింపు**

ఈ కథలోని యవ్వన స్త్రీ వలె క్షమాపణ పొందాలంటే, మీరు "ఆత్మీయంగా ఊపిరి పీల్చుకోవాలి." మీరు విశ్వాసం ద్వారా మీ పాపాలను ఒప్పుకున్నప్పుడు ఊపిరి వదులుతారు. మీరు మీ పాపాలను ఆయన వద్ద ఒప్పుకుంటే, ఆయన నమ్మదగినవాడు మరియు నీతిమంతుడు గనుక మీ పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మిమ్ములను పవిత్రులనుగా చేస్తాడని బైబిల్ బోధిస్తుంది (1 యోహాను 1:9). మొదటిగా, మీ పాపాలు సరియైనవి కావని, వాటిని బట్టి మీరు దేవుని బాధపెట్టారని ఒప్పుకోవాలి. రెండవదిగా, క్రీస్తు మరణం మరియు ఆయన సిలువలో రక్తం కరచుట ద్వారా దేవుడు మీ పాపాలను క్షమించాడని మీరు గుర్తించాలి. మూడవదిగా, మీరు మారుమనస్సు పొందాలి. మీ ప్రవృత్తిని మార్చుకోవాలి, అది మీ క్రియల్లో మార్పును తెస్తుంది. పరిశుద్ధాత్మ శక్తి ద్వారా, మీ పాపములను విడిచిపెట్టి మీ ప్రవర్తన మార్చుకోవాలి. 26వ భాగంలోని పాఠంలో, ఆత్మీయ శ్వాస గురించి మరింత నేర్చుకుంటాము: ఊపిరి పీల్చుకొనుట, పరిశుద్ధాత్మ చేత నింపబడుట.

**అన్వయము**

నీవు ఏవిధంగా స్పందించాలని దేవుడు కోరుతున్నాడో మీరంతా కలిసి మీ గుంపులో పంచుకోండి.

కథను ఒకరికి మరొకరు చెప్పడం సాధన చేయండి (2వ మెట్టు నుండి).

నేటి కథను ఇతరులకు చెప్పి తరువాతి గుంపు కూడికకు వారిని కూడా ఆహ్వానించండి.

ప్రార్థన

- ఈరోజు మనం నేర్చుకున్న దానిని బట్టి దేవునికి వందనాలు తెలుపండి.
- మీ గుంపులోని ఒకరి కొరకు ఒకరు ప్రార్థన చేయండి.
- మీ సమాజంలోని ఇతరుల కొరకు ప్రార్థన చేయండి.

ముందుకు చూచుట

# 15వ భాగము: స్త్రీలైన శిష్యులు (లూకా 8:1-3)

వెనుకకు చూచుట

### ఒకరి పట్ల ఒకరు శ్రద్ధ చూపుట

- ఒకరి కొరకు ఒకరు ప్రార్థించుట
- మీ జీవితాల నుండి పంచుకొనుట (ఆరోగ్య సమస్యలు, కుటుంబం, ఆర్థిక పరిస్థితులు, ఆత్మీయ అవసరతలు, ఆటలు, మొ.)

### కలిసి ఆనందించుట

- పాట, వాయిద్యము, నాట్యము లేదా సాక్ష్యాలు
- ఆరాధన

### మీ గుంపు కొరకు మరియు ఒకరి కొరకు ఒకరు దర్శనమును పంచుకొనుట

- మనం యేసుకు మంచి అనుచరులుగా ఉండునట్లు
- మన సమాజం దేవునికి దగ్గరవునట్లు

### యిచ్చుట మరియు పంచుకొనుట

- ఇతరులకు సహాయం చేయడానికి దేవుడు మీకిచ్చిన దానిలో నుండి ఏదైనా ఇవ్వండి

---

పైకి చూచుట

### పరిచయం

యేసు జీవించిన కాలంలో స్త్రీల స్థాయి చాలా తక్కువగా ఉండేది. గ్రీకు సంస్కృతిలో, స్త్రీలు కేవలం సంతోషాన్ని ఇచ్చే వస్తువులుగా చూచేవారు. స్త్రీలు పురుషులకంటే తక్కువవారని శాస్త్రం బోధిస్తుందని అనేకమంది నమ్మారు. ఏదేమైనా, యూదు సంస్కృతిలో, స్త్రీలు పురుషుల అధికారం క్రింద ఉండేవారు మరియు వారు దాసులు లేదా తగిన వయసు రాని పిల్లలతో సమానులుగా పరిగణింపబడేవారు. యేసు స్త్రీలకు విలువను ఇచ్చాడు కనుక అది ఆయనను తన సొంత సంస్కృతితోనే సమస్యను తెచ్చిపెట్టింది.

1వ మెట్టు: ఈ భాగాన్ని రెండు సార్లు చూడండి.

2వ మెట్టు: ఈ భాగంలోని కథను తమ సొంత మాటల్లో చెప్పమని గుంపు సభ్యుల్లో ఒకరిని కోరండి.

3వ మెట్టు: కథలో ఏవైనా ఖాళీలు లేదా తప్పులు ఉంటే వాటిని సరిచేయడానికి గుంపుకు అనుమతి ఇవ్వండి.

4వ మెట్టు: చర్చ కొరకు ప్రశ్నలు.

1. ఈ కథలో మీకు బాగా నచ్చిన విషయం ఏమిటి? మీ దృష్టిని ఆకర్షించింది ఏమిటి?
2. యేసు చేత స్వస్థపరచబడిన వారిలో మీరు ఒకరైతే, మీరు ఎటువంటి అనుభూతి చెందుతారు?
3. తమ సొంత ధనముతో యేసు పరిచర్యకు సహాయపడాలని ఆయనను వెంబడించిన స్త్రీల గురించి మీరు ఏమి చెబుతారు?
4. 12 మంది శిష్యులు యేసుతో ఉండుట ద్వారా, భవిష్యత్తులో యేసు కొరకు వారు చేయబోతున్న పరిచర్య కొరకు వారికి సహాయపడే విషయాలు ఏమి నేర్చుకున్నారు?
5. యేసు బోధలు చేస్తూ ప్రజలను స్వస్థపరుస్తూ ఉండగా, స్త్రీలు ఆయనకు పరిచర్య చేయుటకు మరియు ఆయనను వెంబడించుటకు ఆయన వారిని అనుమతించుట మనకు ఆయన గురించి ఏమి చెబుతుంది?
6. సాధారణంగా సమాజంలో స్త్రీలు ఎలా చూడబడతారో ఆలోచించండి. యేసు స్త్రీలకు ఇచ్చిన స్థానం లేదా వారిని చూచిన విధానానికి, మీ సంస్కృతికి మధ్య ఉన్న తేడాలు ఏమిటి?

మీ స్మార్ట్ ఫోన్ లో ఈ భాగం చూడటానికి ఈ కోడ్ ను ఉపయోగించండి. జీసస్ చలనచిత్రము వెబ్ సైట్ లో ఇతర భాషలు అందుబాటులో ఉన్నాయి.

### ముగింపు

యేసుకు స్త్రీల గురించి ఉన్న అభిప్రాయము నాటి గ్రీకు, రోమను లేదా యూదు సంస్కృతులకు అత్యంత భిన్నమైనదిగా ఉంటుంది. స్త్రీలు ఆయనతో ప్రయాణించడానికి, ఆయనకు సహాయ చేయడానికి మరియు ఆయనకు పరిచర్య చేయడానికి యేసు వారిని అనుమతించాడు.

---

ముందుకు చూచుట

### అన్వయము

నీవు ఏవిధంగా స్పందించాలని దేవుడు కోరుతున్నాడో మీరంతా కలిసి మీ గుంపులో పంచుకోండి.

కథను ఒకరికి మరొకరు చెప్పడం సాధన చేయండి (2వ మెట్టు నుండి).

నేటి కథను ఇతరులకు చెప్పి తరువాతి గుంపు కూడికకు వారిని కూడా ఆహ్వానించండి.

ప్రార్థన

- ఈరోజు మనం నేర్చుకున్న దానిని బట్టి దేవునికి వందనాలు తెలుపండి.
- మీ సమాజంలోని ఇతరుల కొరకు ప్రార్థన చేయండి.
- మీ గుంపులోని ఒకరి కొరకు ఒకరు ప్రార్థన చేయండి.

# 16వ భాగము: చెరసాలలో బాప్తిస్మము ఇచ్చు యోహాను (లూకా 7:18-23)

### ఒకరి పట్ల ఒకరు శ్రద్ధ చూపుట

వెనుకకు చూచుట

- ఒకరి కొరకు ఒకరు ప్రార్థించుట
- మీ జీవితాల నుండి పంచుకొనుట (ఆరోగ్య సమస్యలు, కుటుంబం, ఆర్థిక పరిస్థితులు, ఆత్మీయ అవసరతలు, ఆటలు, మొ.)

### కలిసి ఆనందించుట

- పాట, వాయిద్యము, నాట్యము లేదా సాక్ష్యాలు
- ఆరాధన

### మీ గుంపు కొరకు మరియు ఒకరి కొరకు ఒకరు దర్శనమును పంచుకొనుట

- మనం యేసుకు మంచి అనుచరులుగా ఉండునట్లు
- మన సమాజం దేవునికి దగ్గరవునట్లు

### యిచ్చుట మరియు పంచుకొనుట

- ఇతరులకు సహాయం చేయడానికి దేవుడు మీకిచ్చిన దానిలో నుండి ఏదైనా ఇవ్వండి

---

### పరిచయం

పైకి చూచుట

క్రైస్తవులకు సందేహాలు రావడం సహజమే. మనం పాపభరితమైన లోకంలో బ్రతుకుతున్నాము కనుక, మరియు మనము కూడా పాపం వలన బాధింపబడుతున్నాము కనుక, మనకు సందేహాలు ఉంటాయి. దేవుడు మనలను ప్రేమిస్తున్నాడా, దేవుడు మనలను సంరక్షిస్తాడా, మరియు బైబిల్ చెప్పేది నిజమేనా అనే సందేహాలు మనకు కలుగవచ్చు. యేసు ఎవరు అని సందేహం బాప్తిస్మము ఇచ్చు యోహానుకు కూడా వచ్చిందని ఈ భాగము చూపిస్తుంది. బాప్తిస్మము ఇచ్చు యోహానుకు వలెనే మన సందేహాల విషయంలో యేసు మనకు సహాయం చేయగలడు.

1వ మెట్టు: ఈ భాగాన్ని రెండు సార్లు చూడండి.

2వ మెట్టు: ఈ భాగంలోని కథను తమ సొంత మాటల్లో చెప్పమని గుంపు సభ్యుల్లో ఒకరిని కోరండి.

3వ మెట్టు: కథలో ఏవైనా ఖాళీలు లేదా తప్పులు ఉంటే వాటిని సరిచేయడానికి గుంపుకు అనుమతి ఇవ్వండి.

4వ మెట్టు: చర్చ కొరకు ప్రశ్నలు.

1. ఈ కథలో మీకు బాగా నచ్చిన విషయం ఏమిటి? మీ దృష్టిని ఆకర్షించింది ఏమిటి?
2. యోహాను ఆయన శిష్యులలో ఇద్దరిని యేసు వద్దకు ఎందుకు పంపించాడు? ఏమి వినాలని యోహాను ఆశించాడని మీరు అనుకుంటున్నారు?
3. యేసు తన పరిచర్య ప్రారంభంలో అద్భుతాలు చేయడం ఎందుకు ప్రాముఖ్యమైందని మీరు అనుకుంటున్నారు?
4. యోహాను పంపిన వారికి యేసు చేసిన కార్యాలను ఎత్తి చూపిస్తూ వారికి ఎందుకు జవాబు ఇచ్చాడు (రోగులను, గ్రుడ్డివారిని, కుంటివారిని స్వస్థ పరచడం)? అవును నేను ఆయనే అని మాత్రమే ఎందుకు జవాబు ఇవ్వలేదు?
5. యోహాను తనమట్టుకు తాను సందేహాలు కలిగి ఉన్నప్పటికీ యేసు అతని గురించి ఏమని వర్ణించాడు?
6. యోహాను యేసు పరిచర్య చూడటం కాకుండా దాని గురించి విని, దానిపై ఆధారపడవలసి వచ్చింది. బైబిల్లోనుండి యేసు చేసిన అద్భుతాల గురించి నేర్చుకోవడం ఆయనయందు విశ్వాసం ఉంచడానికి మనకు ఎలా సహాయపడుతుంది?

మీ స్మార్ట్ ఫోన్ లో ఈ భాగం చూడటానికి ఈ కోడ్ ను ఉపయోగించండి. జీసస్ చలనచిత్రము వెబ్ సైట్ లో ఇతర భాషలు అందుబాటులో ఉన్నాయి.

### ముగింపు

విశ్వాసం మరియు సందేహం అనే రెండింటికి పొంతన ఉండదు. ఎవ్వరికీ పరిపూర్ణమైన విశ్వాసం ఉండదు. యేసు మెస్సీయా అని మరియు బాప్తిస్మము ఇచ్చు యోహాను ఎదురు చూచేది ఆయన కోసమే అని ఆయన చేసిన అద్భుతాలు నిరూపించాయి. ఆయన పరిచర్య అభివృద్ధి చెందుతూ ఉండగా తక్కువ అద్భుతాలు చేస్తూ ఎక్కువ బోధను చేశాడు. యేసు జీవితం గురించి బైబిల్ నిజమే చెబుతుంది కనుక యేసు అద్భుతాలు మనం చూడకపోయినా వాటిని నమ్మడం సాధ్యమే.

### అన్వయ ప్రశ్న

యేసు ఎవరని మీరు అనుకుంటున్న దాని విషయంలో ఈ భాగము మీ మనసును మార్చిందా? అలాగైతే, అది ఎలాంటి మార్పు?

---

### అన్వయము

ముందుకు చూచుట

నీవు ఏవిధంగా స్పందించాలని దేవుడు కోరుతున్నాడో మీరంతా కలిసి మీ గుంపులో పంచుకోండి.

కథను ఒకరికి మరొకరు చెప్పడం సాధన చేయండి (2వ మెట్టు నుండి).

నేటి కథను ఇతరులకు చెప్పి తరువాతి గుంపు కూడికకు వారిని కూడా ఆహ్వానించండి.

ప్రార్థన

- ఈరోజు మనం నేర్చుకున్న దానిని బట్టి దేవునికి వందనాలు తెలుపండి.
- మీ గుంపులోని ఒకరి కొరకు ఒకరు ప్రార్థన చేయండి.
- మీ సమాజంలోని ఇతరుల కొరకు ప్రార్థన చేయండి.

## 17వ భాగము: విత్తనములు విత్తువాడు మరియు విత్తనము యొక్క ఉపమానం (లూకా 8:4-15)

వెనుకకు చూచుట

### ఒకరి పట్ల ఒకరు శ్రద్ధ చూపుట

- ఒకరి కొరకు ఒకరు ప్రార్థించుట
- మీ జీవితాల నుండి పంచుకొనుట (ఆరోగ్య సమస్యలు, కుటుంబం, ఆర్థిక పరిస్థితులు, ఆత్మీయ అవసరతలు, ఆటలు, మొ.)

### కలిసి ఆనందించుట

- పాట, వాయిద్యము, నాట్యము లేదా సాక్ష్యాలు
- ఆరాధన

### మీ గుంపు కొరకు మరియు ఒకరి కొరకు ఒకరు దర్శనమును పంచుకొనుట

- మనం యేసుకు మంచి అనుచరులుగా ఉండునట్లు
- మన సమాజం దేవునికి దగ్గరవునట్లు

### యిచ్చుట మరియు పంచుకొనుట

- ఇతరులకు సహాయం చేయడానికి దేవుడు మీకిచ్చిన దానిలో నుండి ఏదైనా ఇవ్వండి

---

పైకి చూచుట

### పరిచయం

యేసు ప్రసంగాలు, ప్రశ్నలు మరియు సమాధానాలు మరియు ఉపమానాల ద్వారా ప్రజలకు బోధించాడు. ఉపమానాలు అంటే, వివరంగా చెప్పబడిన సాదృశ్యాలు లేదా ప్రేరణతో కూడిన సారూప్యతలు. యేసు దినాల్లో ఇతరులకు బోధించేటప్పుడు కథల ద్వారా బోధించడం పరిపాటిగా ఉండేది. ఉపమానమును మరొక విధంగా చెప్పాలంటే, “పరలోకపు భావం కలిగిన భూసంబంధమైన కథ” అని చెప్పవచ్చు.

1వ మెట్టు: ఈ భాగాన్ని రెండు సార్లు చూడండి.

2వ మెట్టు: ఈ భాగంలోని కథను తమ సొంత మాటల్లో చెప్పమని గుంపు సభ్యుల్లో ఒకరిని కోరండి.

3వ మెట్టు: కథలో ఏవైనా ఖాళీలు లేదా తప్పులు ఉంటే వాటిని సరిచేయడానికి గుంపుకు అనుమతి ఇవ్వండి.

4వ మెట్టు: చర్చ కొరకు ప్రశ్నలు.

1. ఈ కథలో మీకు బాగా నచ్చిన విషయం ఏమిటి? మీ దృష్టిని ఆకర్షించింది ఏమిటి?
2. యేసు ఆయన ఉపమానంలో చెప్పిన నాలుగు రకాల నేలలు ఏమిటి? ఈ నేలల్లో ఏది దేనికి సాదృశ్యమని యేసు చెప్పాడు?
3. యేసు. “వినుటకు చెవులుగలవాడు వినును గాక!” అని చెప్పినప్పుడు ఆయన ఉద్దేశం ఏమిటని మీరు అనుకుంటున్నారు?
4. ఎటువంటి శోధన ప్రజలు దేవునిపై విశ్వాసాన్ని కోల్పోయేటట్లు చేస్తుంది?
5. మంచినేల ఫలము యొక్క కోతను ఇస్తుందని యేసు చెప్పాడు. యేసు ఎటువంటి ఆత్మీయ కోత గురించి మాట్లాడుతున్నాడు?
6. మన జీవితాల్లో దేవుడు ఫలమును ఇచ్చులాగున మన నేలను సిద్ధపరచుకోవడానికి మనం ఏమి చేయాలి?

మీ స్మార్ట్ ఫోన్ లో ఈ భాగం చూడటానికి ఈ కోడ్ ను ఉపయోగించండి. జీసస్ చలనచిత్రము వెబ్ సైట్ లో ఇతర భాషలు అందుబాటులో ఉన్నాయి.

### ముగింపు

కొందరు నమ్మడానికి మరియు కొందరు నమ్మకపోవడానికి కారణం ఏమిటో యేసు వివరించాడు. ప్రజలు కోత దేవుని వాక్యం ఎంత ప్రాముఖ్యమైందో యేసు చెప్పాడు. ధనము మనుషులు విశ్వాసం ఉంచకుండా ఎలా అడ్డుకుంటుందో యేసు వివరించాడు.

### అన్వయ ప్రశ్న

ఒక చిన్న గుంపుగా లేదా మిషనల్ సమాజముగా, మీరు నివసిస్తున్న సమాజంలో మీ ప్రభావాన్ని ఎలా రెట్టింపు చేసుకోవచ్చు?

---

ముందుకు చూచుట

### అన్వయము

నీవు ఏవిధంగా స్పందించాలని దేవుడు కోరుతున్నాడో మీరంతా కలిసి మీ గుంపులో పంచుకోండి.

కథను ఒకరికి మరొకరు చెప్పడం సాధన చేయండి (2వ మెట్టు నుండి).

నేటి కథను ఇతరులకు చెప్పి తరువాతి గుంపు కూడికకు వారిని కూడా ఆహ్వానించండి.

ప్రార్థన
- ఈరోజు మనం నేర్చుకున్న దానిని బట్టి దేవునికి వందనాలు తెలుపండి.
- మీ సమాజంలోని ఇతరుల కొరకు ప్రార్థన చేయండి.
- మీ గుంపులోని ఒకరి కొరకు ఒకరు ప్రార్థన చేయండి.

# నాల్గవ మెట్టు

# 04

## రెట్టింపుకు ఇది సమయం!

జీసస్ చలన చిత్రంలోని 17వ భాగములో, ఫలించుట గురించి యేసు బోధించాడు. ఈ సమయంలో, మీ చిన్న గుంపు మరొక క్రొత్త సమాజాన్ని ప్రారంభించడానికి మొదటి మెట్టుతో సిద్ధంగా ఉంటుంది!

సాతానుపై యేసుకు ఉన్న అధికారం, ప్రకృతిపై ఆయనకున్న శక్తి, రోగులను బాగు చేసే ఆయన శక్తి, పాపములు క్షమించే శక్తి మరియు యేసు అనుచరుల లక్షణాలు మరియు ఫలభరితంగా ఉండు విషయంలో ఆయన ఆశించేది ఏమిటో వారికి ఇప్పటికే తెలుసు.

మీరు ఇప్పటికే మీ ముఖ్యమైన అనుచరుడు, మీ తిమోతిని, ఈ నూతన గుంపును నడిపించగల వ్యక్తిని గుర్తించి ఉంటారు. రెట్టింపు అయ్యే నూతన సమాజాన్ని ప్రారంభించడానికి 1-4 మెట్లు అనుసరించడానికి అతనికి లేదా ఆమెకు సహాయం చేయండి!

దేవుని గొప్ప రాజ్య వ్యాప్తిలో ఆయన మిమ్మును వాడుకుంటాడని నమ్మినందుకు దేవుడు మిమ్మును దీవించాలని మేము ప్రార్థిస్తున్నాము.

ప్రారంభించబడిన క్రొత్త గుంపు ఈ ప్రక్రియను మరలా ప్రారంభించడానికి ఈ పుస్తకం యొక్క మొదటి పేజీకి వెళ్లవలెను!
ఈ గుంపులో కొనసాగుతున్నవారు 18వ పాఠం నుండి ముందుకు కొనసాగవలెను!

# 18వ భాగము: దీపము యొక్క ఉపమానము (లూకా 8:16-18)

### ఒకరి పట్ల ఒకరు శ్రద్ధ చూపుట

వెనుకకు చూచుట

- ఒకరి కొరకు ఒకరు ప్రార్థించుట
- మీ జీవితాల నుండి పంచుకొనుట (ఆరోగ్య సమస్యలు, కుటుంబం, ఆర్థిక పరిస్థితులు, ఆత్మీయ అవసరతలు, ఆటలు, మొ.)

### కలిసి ఆనందించుట

- పాట, వాయిద్యము, నాట్యము లేదా సాక్ష్యాలు
- ఆరాధన

### మీ గుంపు కొరకు మరియు ఒకరి కొరకు ఒకరు దర్శనమును పంచుకొనుట

- మనం యేసుకు మంచి అనుచరులుగా ఉండునట్లు
- మన సమాజం దేవునికి దగ్గరవునట్లు

### యిచ్చుట మరియు పంచుకొనుట

- ఇతరులకు సహాయం చేయడానికి దేవుడు మీకిచ్చిన దానిలో నుండి ఏదైనా ఇవ్వండి

---

### పరిచయం

పైకి చూచుట

వెలుగు ఏమి చేస్తుందో ఆలోచించండి. వెలుగు లేకపోతే సూర్యుడు అస్తమించిన తరువాత మనం ఏమి చేయలేము. చీకటిలో ఏమి ఉంటుందో అనే భయంతో మనం బ్రతకవలసి వస్తుంది. వెలుతురు లేకపోతే మనం ఎటు వెళ్తున్నామో చూడలేము. వెలుగు రాబోవు ప్రమాదాలను మనకు చూపించడమే కాకుండా, మన ప్రియులను మరియు మన పరిసరాలను చూడగలగటం ద్వారా అది మనకు ఆదరణ కలిగిస్తుంది. వెలుతురు లేకపోతే జీవితం ఎలా ఉంటుంది? ఎల్లప్పుడూ చీకటిగా ఉండే స్థలంలో ఉండటం ఎలా ఉంటుందో ఆలోచించండి!

1వ మెట్టు: ఈ భాగాన్ని రెండు సార్లు చూడండి.

2వ మెట్టు: ఈ భాగంలోని కథను తమ సొంత మాటల్లో చెప్పమని గుంపు సభ్యుల్లో ఒకరిని కోరండి.

3వ మెట్టు: కథలో ఏవైనా ఖాళీలు లేదా తప్పులు ఉంటే వాటిని సరిచేయడానికి గుంపుకు అనుమతి ఇవ్వండి.

4వ మెట్టు: చర్చ కొరకు ప్రశ్నలు.

1. ఈ కథలో మీకు బాగా నచ్చిన విషయం ఏమిటి? మీ దృష్టిని ఆకర్షించింది ఏమిటి?
2. యేసు ఆయన ప్రసంగాల్లో ఎల్లప్పుడూ సాధారణ ఉపమానాలు ఉపయోగించేవాడు. అది ఆయన గురించి మనకు ఏమి తెలుపుతుంది?
3. వెలుగు యొక్క సాదృశ్యం ప్రజలు సత్యాన్ని తెలుసుకొనడాన్ని గురించి మనకు ఏమి తెలియజేస్తుంది? యేసు వెలుగు గురించి మాట్లాడినప్పుడు ఆయన ఎవరి గురించి మాట్లాడాడు?
4. యేసు, "బయలుపడకయు నుండు మరుగైనదేదియు లేదు" అని చెప్పుటలో ఆయన ఉద్దేశం ఏమిటి? ఆయన ఏ సందర్భం గురించి మాట్లాడుతున్నాడు?
5. దేవుడు మనుషులకు ఎందుకు తీర్పు తీరుస్తాడు? దానికి కారణం ఏమై ఉంటుందని మీరు అనుకుంటున్నారు?
6. ఆయన, "మరి ఎక్కువ ఇవ్వబడును" అని చెప్పినప్పుడు ఆయన ఉద్దేశం ఏమిటి? అది క్రైస్తవుడు పరలోకానికి వెళ్లకముందు గడిపే జీవితానికి సంబంధించిగా ఎలా ఉంటుంది?

మీ స్మార్ట్ ఫోన్ లో ఈ భాగం చూడటానికి ఈ కోడ్ ను ఉపయోగించండి. జీసస్ చలనచిత్రము వెబ్ సైట్ లో ఇతర భాషలు అందుబాటులో ఉన్నాయి.

### అన్వయ ప్రశ్న

నీవు ఈరోజు జీవించిన జీవితం గురించి దేవుని ముందు నిలబడవలసివస్తే నీవు ఆయనకు ఏమి చెబుతావు?

---

### అన్వయము

ముందుకు చూచుట

నీవు ఏవిధంగా స్పందించాలని దేవుడు కోరుతున్నాడో మీరంతా కలిసి మీ గుంపులో పంచుకోండి.

కథను ఒకరికి మరొకరు చెప్పడం సాధన చేయండి (2వ మెట్టు నుండి).

నేటి కథను ఇతరులకు చెప్పి తరువాతి గుంపు కూడికకు వారిని కూడా ఆహ్వానించండి.

ప్రార్థన
- ఈరోజు మనం నేర్చుకున్న దానిని బట్టి దేవునికి వందనాలు తెలుపండి.
- మీ సమాజంలోని ఇతరుల కొరకు ప్రార్థన చేయండి.
- మీ గుంపులోని ఒకరి కొరకు ఒకరు ప్రార్థన చేయండి.

## 19వ భాగము: యేసు తుఫానును నిమ్మళపరచుట (లూకా 8:22-25)

### ఒకరి పట్ల ఒకరు శ్రద్ధ చూపుట

- ఒకరి కొరకు ఒకరు ప్రార్థించుట
- మీ జీవితాల నుండి పంచుకొనుట (ఆరోగ్య సమస్యలు, కుటుంబం, ఆర్థిక పరిస్థితులు, ఆత్మీయ అవసరతలు, ఆటలు, మొ.)

వెనుకకు చూచుట

### కలిసి ఆనందించుట

- పాట, వాయిద్యము, నాట్యము లేదా సాక్ష్యాలు
- ఆరాధన

### మీ గుంపు కొరకు మరియు ఒకరి కొరకు ఒకరు దర్శనమును పంచుకొనుట

- మనం యేసుకు మంచి అనుచరులుగా ఉండునట్లు
- మన సమాజం దేవునికి దగ్గరవునట్లు

### యిచ్చుట మరియు పంచుకొనుట

- ఇతరులకు సహాయం చేయడానికి దేవుడు మీకిచ్చిన దానిలో నుండి ఏదైనా ఇవ్వండి

---

### పరిచయం

పైకి చూచుట

మీరు ఎప్పుడైనా ప్రాణాపాయమైన పరిస్థితిని ఎదుర్కున్నారా? ఒక తుఫాను, వరద, అగ్నిప్రమాదం, వాహన ప్రమాదం, యుద్ధం లేదా ఏదైనా భయంకరమైన అనారోగ్యం వంటిది? ఒకవేళ మీరు ఎదుర్కొని ఉంటే, మీ గుంపుతో దాని గురించి మరియు అది మీ జీవితాన్ని ఎలా ప్రభావితం చేసిందో క్లుప్తంగా పంచుకోండి.

1వ మెట్టు: ఈ భాగాన్ని రెండు సార్లు చూడండి.

2వ మెట్టు: ఈ భాగంలోని కథను తమ సొంత మాటల్లో చెప్పమని గుంపు సభ్యుల్లో ఒకరిని కోరండి.

3వ మెట్టు: కథలో ఏవైనా ఖాళీలు లేదా తప్పులు ఉంటే వాటిని సరిచేయడానికి గుంపుకు అనుమతి ఇవ్వండి.

4వ మెట్టు: చర్చ కొరకు ప్రశ్నలు.

1. ఈ కథలో మీకు బాగా నచ్చిన విషయం ఏమిటి? మీ దృష్టిని ఆకర్షించింది ఏమిటి?
2. సముద్రంలో భయంకరమైన తుఫాను వచ్చినప్పుడు యేసు పడవ వెనుకభాగంలో నిద్రపోతూ ఉండటం గురించి మీరు విన్నప్పుడు అది యేసు గురించి మిమ్మును ఏమి ఆలోచింపజేస్తుంది?
3. తుఫాను వచ్చినప్పుడు మీరు పడవలో ఉండివుంటే మీరు ఎలా ఆలోచించి ఉండేవారు? మీరు ఎటువంటి భావోద్వేగాన్ని అనుభవించి ఉండేవారని మీరు అనుకుంటున్నారు?
4. శిష్యుల జీవితంలో లేనిది ఏమిటని యేసు చెప్పాడు?
5. యేసు ఒక్క మాటతో తుఫానును నిమ్మళపరచగలగటం ఆయన గురించి ఏమి తెలుపుతుంది?
6. శిష్యులకు యేసుపై నిజంగా విశ్వాసం ఉండి ఉంటే, తుఫాను వచ్చినప్పుడు వారు ఏమి చేసి ఉంటారని మీరు అనుకుంటున్నారు?

మీ స్మార్ట్ ఫోన్ లో ఈ భాగం చూడటానికి ఈ కోడ్ ను ఉపయోగించండి. జీసస్ చలనచిత్రము వెబ్ సైట్ లో ఇతర భాషలు అందుబాటులో ఉన్నాయి.

### ముగింపు

ఎంతో పరిచర్య చేయటం వలన ఆయన అలసట చెంది తుఫాను వచ్చినప్పుడు నిద్రపోవడం అనేది యేసు మానవుడు అని చూపిస్తుంది. అయితే, యేసు తుఫానును నిమ్మళపరచడం ద్వారా ఆయన మెస్సీయా అని నిరూపించాడు. యేసు తన శిష్యులను సంరక్షించగలడని వారు నమ్మాలని ఆయన ఆశించాడు. ఆయనను నమ్మడానికి కావలసిన విశ్వాసం శిష్యులలో ఉండాలని కూడా ఆయన ఆశించాడు.

---

### అన్వయము

నీవు ఏవిధంగా స్పందించాలని దేవుడు కోరుతున్నాడో మీరంతా కలిసి మీ గుంపులో పంచుకోండి.

కథను ఒకరికి మరొకరు చెప్పడం సాధన చేయండి (2వ మెట్టు నుండి).

నేటి కథను ఇతరులకు చెప్పి తరువాతి గుంపు కూడికకు వారిని కూడా ఆహ్వానించండి.

ముందుకు చూచుట

ప్రార్థన
- ఈరోజు మనం నేర్చుకున్న దానిని బట్టి దేవునికి వందనాలు తెలుపండి.
- మీ సమాజంలోని ఇతరుల కొరకు ప్రార్థన చేయండి.
- మీ గుంపులోని ఒకరి కొరకు ఒకరు ప్రార్థన చేయండి.

# 20వ భాగము: దూరాత్మలు పట్టినవానిని స్వస్థపరచుట (లూకా 8:26-39)

వెనుకకు చూచుట

## ఒకరి పట్ల ఒకరు శ్రద్ధ చూపుట

- ఒకరి కొరకు ఒకరు ప్రార్థించుట
- మీ జీవితాల నుండి పంచుకొనుట (ఆరోగ్య సమస్యలు, కుటుంబం, ఆర్థిక పరిస్థితులు, ఆత్మీయ అవసరతలు, ఆటలు, మొ.)

## కలిసి ఆనందించుట

- పాట, వాయిద్యము, నాట్యము లేదా సాక్ష్యాలు
- ఆరాధన

## మీ గుంపు కొరకు మరియు ఒకరి కొరకు ఒకరు దర్శనమును పంచుకొనుట

- మనం యేసుకు మంచి అనుచరులుగా ఉండునట్లు
- మన సమాజం దేవునికి దగ్గరవునట్లు

## యిచ్చుట మరియు పంచుకొనుట

- ఇతరులకు సహాయం చేయడానికి దేవుడు మీకిచ్చిన దానిలో నుండి ఏదైనా ఇవ్వండి

---

పైకి చూచుట

## పరిచయం

ప్రతి క్రైస్తవునికి ఉన్న బాధ్యతల్లో ఒకటి యేసు గురించి అందరికీ చెప్పడం. అనేక విధాలుగా మరియు అనేక సందర్భాలలో దానిని చేయవచ్చు. “కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి” అని యేసు చెప్పినప్పుడు గొప్ప ఆజ్ఞలోని ఈ భాగాన్ని ఆయన చేశాడు. శిష్యులను తయారు చేయడంలో మొదటి భాగం ఒక వ్యక్తికి యేసు గురించి చెప్పడం. ఈ కథలో అందరి చేత విడిచిపెట్టబడిన ఒక వ్యక్తి దగ్గరకు యేసు ధైర్యంగా వెళ్ళాడు. దురాత్మలపై అధికారాన్ని చూపించుట ద్వారా ఆయన దేవుని కుమారుడని యేసు నిరూపించాడు.

1వ మెట్టు: ఈ భాగాన్ని రెండు సార్లు చూడండి.

2వ మెట్టు: ఈ భాగంలోని కథను తమ సొంత మాటల్లో చెప్పమని గుంపు సభ్యుల్లో ఒకరిని కోరండి.

3వ మెట్టు: కథలో ఏవైనా ఖాళీలు లేదా తప్పులు ఉంటే వాటిని సరిచేయడానికి గుంపుకు అనుమతి ఇవ్వండి.

4వ మెట్టు: చర్చ కొరకు ప్రశ్నలు.

మీ స్మార్ట్ ఫోన్ లో ఈ భాగం చూడటానికి ఈ కోడ్ ను ఉపయోగించండి. జీసస్ చలనచిత్రము వెబ్ సైట్ లో ఇతర భాషలు అందుబాటులో ఉన్నాయి.

1. ఈ కథలో మీకు బాగా నచ్చిన విషయం ఏమిటి? మీ దృష్టిని ఆకర్షించింది ఏమిటి?
2. దురాత్మలు యేసును ఏమని పిలిచాయి? యేసు ఎవరు అనే వాటి జ్ఞానం గురించి ఇది మనకు ఏమి చూపిస్తుంది?
3. దురాత్మలు పట్టిన వ్యక్తిని అవి ఏవిధంగా ప్రభావితం చేశాయి?
4. పందులలోనికి పంపమని ఆ దురాత్మలు ఎందుకు అడిగాయని మీరు అనుకుంటున్నారు? అది దురాత్మల గురించి మనకు ఏమి చెబుతుంది?
5. ఇది జరగటం చూసినవారి స్పందన ఏవిధంగా ఉంది? వారు యేసు గురించి ఏమి ఆలోచించారని మీరు అనుకుంటున్నారు?
6. దురాత్మలు విడిచి పోయిన తర్వాత ఆ వ్యక్తి ఏమి చేశాడు? అతడు యేసు గురించి ఏమి ఆలోచించాడని మీరు అనుకుంటున్నారు? ఏమి చేయమని యేసు అతనికి చెప్పాడు?

## అన్వయ ప్రశ్న

మీరు ఎటువంటి వాటికి భయపడతారు? మీ భయాన్ని అధిగమించడానికి యేసు మీకు ఎలా సహాయపడవచ్చు?

---

ముందుకు చూచుట

## అన్వయము

నీవు ఏవిధంగా స్పందించాలని దేవుడు కోరుతున్నాడో మీరంతా కలిసి మీ గుంపులో పంచుకోండి.

కథను ఒకరికి మరొకరు చెప్పడం సాధన చేయండి (2వ మెట్టు నుండి).

నేటి కథను ఇతరులకు చెప్పి తరువాతి గుంపు కూడికకు వారిని కూడా ఆహ్వానించండి.

ప్రార్థన
- ఈరోజు మనం నేర్చుకున్న దానిని బట్టి దేవునికి వందనాలు తెలుపండి.
- మీ సమాజంలోని ఇతరుల కొరకు ప్రార్థన చేయండి.
- మీ గుంపులోని ఒకరి కొరకు ఒకరు ప్రార్థన చేయండి.

# 21వ భాగము: యేసు 5,000 మందికి ఆహారమిచ్చుట (లూకా 9:10-17)

వెనుకకు చూచుట

**ఒకరి పట్ల ఒకరు శ్రద్ధ చూపుట**

- ఒకరి కొరకు ఒకరు ప్రార్థించుట
- మీ జీవితాల నుండి పంచుకొనుట (ఆరోగ్య సమస్యలు, కుటుంబం, ఆర్థిక పరిస్థితులు, ఆత్మీయ అవసరతలు, ఆటలు, మొ.)

**కలిసి ఆనందించుట**

- పాట, వాయిద్యము, నాట్యము లేదా సాక్ష్యాలు
- ఆరాధన

**మీ గుంపు కొరకు మరియు ఒకరి కొరకు ఒకరు దర్శనమును పంచుకొనుట**

- మనం యేసుకు మంచి అనుచరులుగా ఉండునట్లు
- మన సమాజం దేవునికి దగ్గరవునట్లు

**యిచ్చుట మరియు పంచుకొనుట**

- ఇతరులకు సహాయం చేయడానికి దేవుడు మీకిచ్చిన దానిలో నుండి ఏదైనా ఇవ్వండి

---

పైకి చూచుట

**పరిచయం**

మన పాపములను క్షమించుట ద్వారా దేవునితో సంబంధంలోనికి మనలను మరలా తీసుకురావడానికి ప్రాధమికంగా ఈ లోకానికి వచ్చాడు. ఏదేమైనా, యేసు మన భౌతిక అవసరతలు కూడా పట్టించుకుంటాడు. మనం ఆయనను మరింతగా నమ్ముట నేర్చుకొనునట్లు అన్నిసార్లూ మనం అనుకున్నట్లు ఆయన మన అవసరతలు తీర్చడు. మనము కూడా ఇతరులకు భౌతికంగా మరియు అధ్యాత్మికంగా సహాయం చేయాలని మనం తెలుసుకోవాలని యేసు కోరుతున్నాడు. ఈ కథలో యేసు అద్భుత రీతిగా ఆయన శిష్యులకు మరియు 5,000 వేలమందికి పైగా ఆహారాన్ని ఇచ్చాడు!

1వ మెట్టు: ఈ భాగాన్ని రెండు సార్లు చూడండి.
2వ మెట్టు: ఈ భాగంలోని కథను తమ సొంత మాటల్లో చెప్పమని గుంపు సభ్యుల్లో ఒకరిని కోరండి.
3వ మెట్టు: కథలో ఏవైనా ఖాళీలు లేదా తప్పులు ఉంటే వాటిని సరిచేయడానికి గుంపుకు అనుమతి ఇవ్వండి.
4వ మెట్టు: చర్చ కొరకు ప్రశ్నలు.

1. ఈ కథలో మీకు బాగా నచ్చిన విషయం ఏమిటి? మీ దృష్టిని ఆకర్షించింది ఏమిటి?
2. శిష్యులు సమస్య గురించి అదోళన చెంది యేసు దృష్టికి దానిని తీసుకువచ్చారు?
3. శిష్యులకు ఆయన ఇచ్చిన సమాధానం ద్వారా ఆయన ఏమి సాధించాలని ఆశించాడు?
4. ఆ పరిస్థితి గురించి శిష్యులు ఏమి ఆలోచిస్తున్నారని వారి జవాబు తెలియజేస్తుంది?
5. యేసు కొద్ది ఆహారాన్ని రెట్టింపు చేసి వేల మంది ఆకలి తీర్చగలగటం ఆయన గురించి ఏమి తెలుపుతుంది?
6. మిగిలిన ఆహారాన్ని సేకరించడం ద్వారా శిష్యులు ఏమి నేర్చుకున్నారని మీరు అనుకుంటున్నారు?

మీ స్మార్ట్ ఫోన్ లో ఈ భాగం చూడటానికి ఈ కోడ్ ను ఉపయోగించండి. జీసస్ చలనచిత్రము వెబ్ సైట్ లో ఇతర భాషలు అందుబాటులో ఉన్నాయి.

**అన్వయ ప్రశ్న**

మీకున్న వనరుల కంటే మీ అవసరతలు చాలా గొప్పవిగా ఉన్నప్పుడు మీరు ఎలా స్పందిస్తారు?

సమస్యలను కలిగి ఉండటం అనేది మనం కష్ట సమయంలో యేసును నమ్ముటను మనకు నేర్పిస్తుంది.

---

ముందుకు చూచుట

**అన్వయము**

నీవు ఏవిధంగా స్పందించాలని దేవుడు కోరుతున్నాడో మీరంతా కలిసి మీ గుంపులో పంచుకోండి.

కథను ఒకరికి మరొకరు చెప్పడం సాధన చేయండి (2వ మెట్టు నుండి).

నేటి కథను ఇతరులకు చెప్పి తరువాతి గుంపు కూడికకు వారిని కూడా ఆహ్వానించండి.

ప్రార్థన
- ఈరోజు మనం నేర్చుకున్న దానిని బట్టి దేవునికి వందనాలు తెలుపండి.
- మీ సమాజంలోని ఇతరుల కొరకు ప్రార్థన చేయండి.
- మీ గుంపులోని ఒకరి కొరకు ఒకరు ప్రార్థన చేయండి.

# 22వ భాగము: యేసు క్రీస్తు అని పేతురు ప్రకటించుట (లూకా 9:18-20)

## ఒకరి పట్ల ఒకరు శ్రద్ధ చూపుట

వెనుకకు చూచుట

- ఒకరి కొరకు ఒకరు ప్రార్థించుట
- మీ జీవితాల నుండి పంచుకొనుట (ఆరోగ్య సమస్యలు, కుటుంబం, ఆర్థిక పరిస్థితులు, ఆత్మీయ అవసరతలు, ఆటలు, మొ.)

## కలిసి ఆనందించుట

- పాట, వాయిద్యము, నాట్యము లేదా సాక్ష్యాలు
- ఆరాధన

## మీ గుంపు కొరకు మరియు ఒకరి కొరకు ఒకరు దర్శనమును పంచుకొనుట

- మనం యేసుకు మంచి అనుచరులుగా ఉండునట్లు
- మన సమాజం దేవునికి దగ్గరవునట్లు

## యిచ్చుట మరియు పంచుకొనుట

- ఇతరులకు సహాయం చేయడానికి దేవుడు మీకిచ్చిన దానిలో నుండి ఏదైనా ఇవ్వండి

---

పైకి చూచుట

## పరిచయం

చివరికి ప్రతి ఒక్కరు యేసు గురించి ఏమి నమ్మాలో నిర్ణయం తీసుకోవలసి వస్తుంది. అనేకమంది క్రియాశీల ఎంపిక చేసుకోకుండా తప్పించుకొనుట ద్వారా నిర్ణయించుకుంటారు. వారు ఆయన గురించి నిర్ణయం తీసుకోకూడదని నిర్ణయించుకొని ఏమీ పట్టించుకొనట్లు వారి జీవితాల్లో కొనసాగిపోతారు. ఇతరులు క్రియాశీలంగా, "అవును, నేను ఆయనను వెంబడిస్తాను" లేదా, "వద్దు, ఆయన మంచి వాడని నేను అనుకుంటున్నాను కానీ నా జీవితాన్ని ఇలాగే కొనసాగించడం నాకు ఇష్టం" అంటారు. ఈ లేఖనభాగంలో, పేతురు ఈ నిర్ణయాన్ని తనంతట తానే చేసుకోవలసి వచ్చింది.

1వ మెట్టు: ఈ భాగాన్ని రెండు సార్లు చూడండి.

2వ మెట్టు: ఈ భాగంలోని కథను తమ సొంత మాటల్లో చెప్పమని గుంపు సభ్యుల్లో ఒకరిని కోరండి.

3వ మెట్టు: కథలో ఏవైనా ఖాళీలు లేదా తప్పులు ఉంటే వాటిని సరిచేయడానికి గుంపుకు అనుమతి ఇవ్వండి.

4వ మెట్టు: చర్చ కొరకు ప్రశ్నలు.

1. ఈ కథలో మీకు బాగా నచ్చిన విషయం ఏమిటి? మీ దృష్టిని ఆకర్షించింది ఏమిటి?
2. యేసు ఎవరో అనే పేతురు ప్రకటనను అతడు చూసింది మరియు అతడు విన్నది ఎలా ప్రభావితం చేసి ఉండవచ్చు?
3. యేసు అంత సమయాన్ని ప్రార్థనలో ఎందుకు గడపవలసి వచ్చింది? ఇది ఆయన అనుచరులకు ఒక మాదిరిగా ఏవిధంగా ఉంటుంది?
4. యేసు ఎవరో ప్రజలకు తెలియకపోవడం అనే వాస్తవం వారి గురించి ఏమి తెలియజేస్తుంది?
5. యేసు ఎవరని ప్రజలు చెప్పుకుంటున్నారు?
6. యేసు ఎవరో పేతురుకు ఎలా తెలిసిందని మరియు ప్రజలకు ఎందుకు తెలియలేదని మీరు అనుకుంటున్నారు?

మీ స్మార్ట్ ఫోన్ లో ఈ భాగం చూడటానికి ఈ కోడ్ ను ఉపయోగించండి. జీసస్ చలనచిత్రము వెబ్ సైట్ లో ఇతర భాషలు అందుబాటులో ఉన్నాయి.

## అన్వయ ప్రశ్న

యేసు గురించి మీ అభిప్రాయాన్ని ఇతరులు ఏవిధంగా ప్రభావితం చేశారు? యేసు ఎవరు అనేది మీరు ఎలా నిర్ణయించుకున్నారు?

---

## అన్వయము

నీవు ఏవిధంగా స్పందించాలని దేవుడు కోరుతున్నాడో మీరంతా కలిసి మీ గుంపులో పంచుకోండి.

కథను ఒకరికి మరొకరు చెప్పడం సాధన చేయండి (2వ మెట్టు నుండి).

నేటి కథను ఇతరులకు చెప్పి తరువాతి గుంపు కూడికకు వారిని కూడా ఆహ్వానించండి.

ముందుకు చూచుట

ప్రార్థన
- ఈరోజు మనం నేర్చుకున్న దానిని బట్టి దేవునికి వందనాలు తెలుపండి.
- మీ సమాజంలోని ఇతరుల కొరకు ప్రార్థన చేయండి.
- మీ గుంపులోని ఒకరి కొరకు ఒకరు ప్రార్థన చేయండి.

# 23వ భాగము: రూపాంతరము (లూకా 9:28-36)

## ఒకరి పట్ల ఒకరు శ్రద్ధ చూపుట

వెనుకకు చూచుట

- ఒకరి కొరకు ఒకరు ప్రార్థించుట
- మీ జీవితాల నుండి పంచుకొనుట (ఆరోగ్య సమస్యలు, కుటుంబం, ఆర్థిక పరిస్థితులు, ఆత్మీయ అవసరతలు, ఆటలు, మొ.)

## కలిసి ఆనందించుట

- పాట, వాయిద్యము, నాట్యము లేదా సాక్ష్యాలు
- ఆరాధన

## మీ గుంపు కొరకు మరియు ఒకరి కొరకు ఒకరు దర్శనమును పంచుకొనుట

- మనం యేసుకు మంచి అనుచరులుగా ఉండునట్లు
- మన సమాజం దేవునికి దగ్గరవునట్లు

## యిచ్చుట మరియు పంచుకొనుట

- ఇతరులకు సహాయం చేయడానికి దేవుడు మీకిచ్చిన దానిలో నుండి ఏదైనా ఇవ్వండి

---

## పరిచయం

పైకి చూచుట

ఈ జీవితం అసలు దేని కొరకు అనే విషయంలో అభిప్రాయాలు కలిగినవారు అనేకమంది ఉన్నారు. అనేక మతాలు ఉన్నాయి. జీవితము యొక్క అర్థం ఎలా కనుగొనాలి అనే విషయం గురించి తెలుసుకోవడానికి విస్తారమైన సమాచారం అందుబాటులో ఉంది. మనం ఏమి నమ్మాలి అనేది తెలుసుకోవడానికి మనం ఎక్కడికి వెళ్ళాలి? జీవితంలో వచ్చే అతి పెద్ద ప్రశ్నలకు సమాధానం చాలా సులువైనది: యేసు మాటలు వినండి. ఎందుకు? ఆయన చెప్పిన దానిని బట్టి, ఆయన చేసిన దానిని బట్టి, ప్రాముఖ్యంగా మరణము నుండి లేచినవాడు ఆయన ఒక్కడే కనుక. జీవితం గురించి మనకు ప్రశ్నలు ఉన్నప్పుడు మనం వినవలసింది యేసు మాటలే.

1వ మెట్టు: ఈ భాగాన్ని రెండు సార్లు చూడండి.

2వ మెట్టు: ఈ భాగంలోని కథను తమ సొంత మాటల్లో చెప్పమని గుంపు సభ్యుల్లో ఒకరిని కోరండి.

3వ మెట్టు: కథలో ఏవైనా ఖాళీలు లేదా తప్పులు ఉంటే వాటిని సరిచేయడానికి గుంపుకు అనుమతి ఇవ్వండి.

4వ మెట్టు: చర్చ కొరకు ప్రశ్నలు.

1. ఈ కథలో మీకు బాగా నచ్చిన విషయం ఏమిటి? మీ దృష్టిని ఆకర్షించింది ఏమిటి?
2. ఇక్కడ కూడా మనం యేసు ప్రార్థన చేయడం చూస్తాము. యేసు దేని గురించి ప్రార్థన చేస్తున్నాడని మీరు అనుకుంటున్నారు?
3. యేసు రూపం మారుట యేసు గురించి ఏమి సూచిస్తుంది? ఆయన రూపాన్ని వర్ణించడానికి ఏ పదం వాడబడింది?
4. మోషే మరియు ఏలీయా అక్కడ యేసుతో ఎందుకు ఉన్నారని మీరు అనుకుంటున్నారు? వారు యేసుతో దేని గురించి మాట్లాడుతున్నారు?
5. యేసును మోషే మరియు ఏలీయాతో చూసినప్పుడు పేతురు స్పందన ఏమిటి? మీరు ఏవిధంగా స్పందించి ఉండేవారు?
6. వారు ఆయన మాట వినునట్లు దేవుడు వారి దృష్టిని యేసు వైపు ఎందుకు మళ్లించాడని మీరు అనుకుంటున్నారు?

మీ స్మార్ట్ ఫోన్ లో ఈ భాగం చూడటానికి ఈ కోడ్ ను ఉపయోగించండి. జీసస్ చలనచిత్రము వెబ్ సైట్ లో ఇతర భాషలు అందుబాటులో ఉన్నాయి.

## అన్వయ ప్రశ్న

యేసు తరచుగా ప్రార్థన చేయవలసి వస్తే, మనం మరెంత ఎక్కువగా ప్రార్థన చేయాలి?

మీరు మీ ప్రార్థన జీవితంలో తృప్తిని కలిగి ఉన్నారా? మీరు మరింత సమయాన్ని ప్రార్థనలో గడపాలని ఆశిస్తున్నారా?

మరింత ఎక్కువగా ప్రార్థన చేయకుండా మిమ్మును అడ్డుకుంటున్న కొన్ని విషయాలు ఏమిటి?

---

## అన్వయము

ముందుకు చూచుట

నీవు ఏవిధంగా స్పందించాలని దేవుడు కోరుతున్నాడో మీరంతా కలిసి మీ గుంపులో పంచుకోండి.

కథను ఒకరికి మరొకరు చెప్పడం సాధన చేయండి (2వ మెట్టు నుండి).

నేటి కథను ఇతరులకు చెప్పి తరువాతి గుంపు కూడికకు వారిని కూడా ఆహ్వానించండి.

ప్రార్థన
- ఈరోజు మనం నేర్చుకున్న దానిని బట్టి దేవునికి వందనాలు తెలుపండి.
- మీ సమాజంలోని ఇతరుల కొరకు ప్రార్థన చేయండి.
- మీ గుంపులోని ఒకరి కొరకు ఒకరు ప్రార్థన చేయండి.

# 24వ భాగము: యేసు దురాత్మల నుండి బాలుని స్వస్థపరచుట (లూకా 9:37-45)

వెనుకకు చూచుట

## ఒకరి పట్ల ఒకరు శ్రద్ధ చూపుట

- ఒకరి కొరకు ఒకరు ప్రార్థించుట
- మీ జీవితాల నుండి పంచుకొనుట (ఆరోగ్య సమస్యలు, కుటుంబం, ఆర్థిక పరిస్థితులు, ఆత్మీయ అవసరతలు, ఆటలు, మొ.)

## కలిసి ఆనందించుట

- పాట, వాయిద్యము, నాట్యము లేదా సాక్ష్యాలు
- ఆరాధన

## మీ గుంపు కొరకు మరియు ఒకరి కొరకు ఒకరు దర్శనమును పంచుకొనుట

- మనం యేసుకు మంచి అనుచరులుగా ఉండునట్లు
- మన సమాజం దేవునికి దగ్గరవునట్లు

## యిచ్చుట మరియు పంచుకొనుట

- ఇతరులకు సహాయం చేయడానికి దేవుడు మీకిచ్చిన దానిలో నుండి ఏదైనా ఇవ్వండి

---

పైకి చూచుట.

## పరిచయం

అందరికీ ఏదో ఒక పరిమాణంలో విశ్వాసం ఉంటుంది. మీకు విశ్వాసం ఉందా లేదా అనేది ప్రశ్న కాదు గాని ఎవరి మీద మీ విశ్వాసం ఉంది అనేది ప్రశ్న. ప్రతి క్రైస్తవుడు విశ్వాస సంబంధమైన ఆత్మీయ యాత్రలో ఉన్నాడు, ఆ యాత్ర యేసుతో ప్రారంభమవుతుంది. ప్రతి ఒక్కరూ యేసుతో తమ ఆత్మీయ యాత్రలో వేర్వేరు స్థాయిల్లో ఉండి వివిధ స్థాయిల విశ్వాసాన్ని కనుపరుస్తారు. మన విశ్వాసం ఎప్పుడు పరిపూర్ణంగా ఉండదు కానీ అది విస్తారంగా ఉండవచ్చు. ప్రభువా, నా విశ్వాసాన్ని పెంచు అనేది మన ప్రార్థనల్లో ఒకటై ఉండాలి!

1వ మెట్టు: ఈ భాగాన్ని రెండు సార్లు చూడండి.

2వ మెట్టు: ఈ భాగంలోని కథను తమ సొంత మాటల్లో చెప్పమని గుంపు సభ్యుల్లో ఒకరిని కోరండి.

3వ మెట్టు: కథలో ఏవైనా ఖాళీలు లేదా తప్పులు ఉంటే వాటిని సరిచేయడానికి గుంపుకు అనుమతి ఇవ్వండి.

4వ మెట్టు: చర్చ కొరకు ప్రశ్నలు.

1. ఈ కథలో మీకు బాగా నచ్చిన విషయం ఏమిటి? మీ దృష్టిని ఆకర్షించింది ఏమిటి?
2. “విశ్వాసములేని మూర్ఖతరమువారలారా” అని పిలిచినప్పుడు యేసు ఎవరి గురించి మాట్లాడుతున్నాడు? ఆయన దేనిని విమర్శించాడు?
3. దురాత్మ ఆ కుమారుడిని ఎందుకు ఆ విధంగా బాధించింది? అది సాతాను మరియు వాని దురాత్మల గురించి మనకు ఏమి తెలుపుతుంది?
4. యేసు వెంటనే ఆ దురాత్మలను గద్దించి ఆ బాలుని స్వస్థపరచుట అనేది మనకు యేసు గురించి ఏమి తెలుపుతుంది?
5. ఈ అద్భుతాన్ని చూసినవారి స్పందన ఏమిటి?
6. యేసు గురించి వారికి ఉన్న విశ్వాసం ఎటువంటిదని వారి స్పందన మనకు చూపిస్తుంది?

మీ స్మార్ట్ ఫోన్ లో ఈ భాగం చూడటానికి ఈ కోడ్ ను ఉపయోగించండి. జీసస్ చలనచిత్రము వెబ్ సైట్ లో ఇతర భాషలు అందుబాటులో ఉన్నాయి.

## అన్వయ ప్రశ్న

మీ జీవితంలో ప్రస్తుతం మిమ్మల్ని ఎక్కువగా బాధిస్తున్నది ఏమిటి?

ఈ పరిస్థితిలో యేసు మీకు ఏవిధంగా సహాయపడగలడని అనుకుంటున్నారు?

---

ముందుకు చూచుట.

## అన్వయము

నీవు ఏవిధంగా స్పందించాలని దేవుడు కోరుతున్నాడో మీరంతా కలిసి మీ గుంపులో పంచుకోండి.

కథను ఒకరికి మరొకరు చెప్పడం సాధన చేయండి (2వ మెట్టు నుండి).

నేటి కథను ఇతరులకు చెప్పి తరువాతి గుంపు కూడికకు వారిని కూడా ఆహ్వానించండి.

ప్రార్థన

- ఈరోజు మనం నేర్చుకున్న దానిని బట్టి దేవునికి వందనాలు తెలుపండి.
- మీ సమాజంలోని ఇతరుల కొరకు ప్రార్థన చేయండి.
- మీ గుంపులోని ఒకరి కొరకు ఒకరు ప్రార్థన చేయండి.

# 25వ భాగము: ప్రభువు ప్రార్థన (లూకా 11:1-4)

### ఒకరి పట్ల ఒకరు శ్రద్ధ చూపుట

- ఒకరి కొరకు ఒకరు ప్రార్థించుట
- మీ జీవితాల నుండి పంచుకొనుట (ఆరోగ్య సమస్యలు, కుటుంబం, ఆర్థిక పరిస్థితులు, ఆత్మీయ అవసరతలు, ఆటలు, మొ.)

వెనుకకు చూచుట

### కలిసి ఆనందించుట

- పాట, వాయిద్యము, నాట్యము లేదా సాక్ష్యాలు
- ఆరాధన

### మీ గుంపు కొరకు మరియు ఒకరి కొరకు ఒకరు దర్శనమును పంచుకొనుట

- మనం యేసుకు మంచి అనుచరులుగా ఉండునట్లు
- మన సమాజం దేవునికి దగ్గరవునట్లు

### యిచ్చుట మరియు పంచుకొనుట

- ఇతరులకు సహాయం చేయడానికి దేవుడు మీకిచ్చిన దానిలో నుండి ఏదైనా ఇవ్వండి

---

### పరిచయం- ధైర్యముతో ప్రార్థించుట ఎలా?

"ప్రార్థన అంటే ఒకరినొకరు ప్రేమించుకునే ఇద్దరు వ్యక్తులు-దేవుడు మరియు మానవుని మధ్య జరిగే సంభాషణ" అని చెబుతారు. మరొక మాటలో, ప్రార్థన అంటే దేవునితో సంభాషణ అని అర్థం. అంతే కాదు, ప్రార్థన అంటే మాటలకు మించినది. అది దేవుని తట్టు తిరిగి ఉన్న హృదయం యొక్క భావప్రకటన. అది కేవలం ఒక క్రియ మాత్రమే కాదు, ఒక సంబంధంలో కలిగే అనుభవం. దేవుని పిల్లలుగా, ప్రార్థనలో ఆయన వద్దకు ధైర్యంగా రావడానికి మీరు ఆహ్వానించబడ్డారు.

పైకి చూచుట.

1వ మెట్టు: ఈ భాగాన్ని రెండు సార్లు చూడండి.
2వ మెట్టు: ఈ భాగంలోని కథను తమ సొంత మాటల్లో చెప్పమని గుంపు సభ్యుల్లో ఒకరిని కోరండి.
3వ మెట్టు: కథలో ఏవైనా ఖాళీలు లేదా తప్పులు ఉంటే వాటిని సరిచేయడానికి గుంపుకు అనుమతి ఇవ్వండి.
4వ మెట్టు: చర్చ కొరకు ప్రశ్నలు.

1. ఈ కథలో మీకు బాగా నచ్చిన విషయం ఏమిటి? మీ దృష్టిని ఆకర్షించింది ఏమిటి?
2. యేసు ప్రార్థన ముగించిన తర్వాత ఆయన శిష్యులలో ఒకరు ప్రార్థన చేయడం నేర్పించమని ఎందుకు అడిగారని మీరు అనుకుంటున్నారు?
3. మన ప్రార్థనలు ఎవరికి చేయాలని యేసు చెప్పాడు? అది ఎందుకు ప్రాముఖ్యమైనది?
4. "నీ రాజ్యము వచ్చును గాక," అని యేసు చెప్పినప్పుడు, ఆయన భవిష్యత్తు గురించి ఏమి సూచిస్తున్నాడు?
5. "మా అనుదిన ఆహారం నేడు మాకు దయచేయుము" అని యేసు దేవుని అడిగినప్పుడు దాని అర్థం ఏమిటి? "అనుదినం" అనే మాట యొక్క ప్రాముఖ్యత ఏమిటని మీరు అనుకుంటున్నారు?
6. దేవుని క్షమాపణ కోసం మనం దేవుని అడగడానికి, మనకు వ్యతిరేకంగా పాపము చేసిన వారిని క్షమించడానికి మనకు ఉండవలసిన సుముఖతకు మధ్య సంబంధాన్ని యేసు ఎందుకు పెట్టాడని మీరు అనుకుంటున్నారు?
7. మనల్ని బాధపెట్టినవారిని లేదా మనపట్ల తప్పుగా ప్రవర్తించినవారిని క్షమించడం కొన్నిసార్లు కష్టంగా ఎందుకు ఉంటుందని మీరు అనుకుంటున్నారు?
8. శోధన సమయంలో దేవుడు మనకు ఎలా సహాయపడగలడు?

మీ స్మార్ట్ ఫోన్ లో ఈ భాగం చూడటానికి ఈ కోడ్ ను ఉపయోగించండి. జీసస్ చలనచిత్రము వెబ్ సైట్ లో ఇతర భాషలు అందుబాటులో ఉన్నాయి.

### ముగింపు

క్రైస్తవులుగా మనకు ప్రార్థన ఒక భాగ్యముగా ఉంది. దేవునితో సహవాసం చేయడానికి మనం ప్రార్థన చేస్తాము. మన అవసరతలు మరియు ఆశలు దేవునికి తెలియజేయడానికి మనం ప్రార్థన చేస్తాము. మనం శ్రద్ధ చూపేవారికి సహాయం చేయమని దేవుని అడగడానికి ప్రార్థన చేస్తాము. సువార్తను అర్థం చేసుకొని క్రీస్తు వద్దకు రావడానికి ఇతరులకు సహాయం చేయాలని ప్రార్థన చేస్తాము. మనం ఎడతెగక ప్రార్థన చేయాలని దేవుడు ఆజ్ఞాపిస్తున్నాడు. మనం యేసు నామంలో, పరిశుద్ధాత్మ పరిచర్య ద్వారా తండ్రికి ప్రార్థన చేస్తాము. స్తుతి, ఒప్పుకోలు, కృతజ్ఞత మరియు విన్నపముల ద్వారా మనం దేవునికి ప్రార్థన చేస్తాము. మనం దేవునిలో నిలిచి ఉంటే ధైర్యంగా ప్రార్థన చేయగలం.

---

### అన్వయము

నీవు ఏవిధంగా స్పందించాలని దేవుడు కోరుతున్నాడో మీరంతా కలిసి మీ గుంపులో పంచుకోండి.

కథను ఒకరికి మరొకరు చెప్పడం సాధన చేయండి (2వ మెట్టు నుండి).

నేటి కథను ఇతరులకు చెప్పి తరువాతి గుంపు కూడికకు వారిని కూడా ఆహ్వానించండి.

ముందుకు చూచుట.

ప్రార్థన
- ఈరోజు మనం నేర్చుకున్న దానిని బట్టి దేవునికి వందనాలు తెలుపండి.
- మీ సమాజంలోని ఇతరుల కొరకు ప్రార్థన చేయండి.
- మీ గుంపులోని ఒకరి కొరకు ఒకరు ప్రార్థన చేయండి.

# 26వ భాగము: ప్రార్థన మరియు విశ్వాసం గురించి బోధించడం (లూకా 11:9-13; 12:22-30; 17:5-6)

వెనుకకు చూచుట

**ఒకరి పట్ల ఒకరు శ్రద్ధ చూపుట**

- ఒకరి కొరకు ఒకరు ప్రార్థించుట
- మీ జీవితాల నుండి పంచుకొనుట (ఆరోగ్య సమస్యలు, కుటుంబం, ఆర్థిక పరిస్థితులు, ఆత్మీయ అవసరతలు, ఆటలు, మొ.)

**కలిసి ఆనందించుట**

- పాట, వాయిద్యము, నాట్యము లేదా సాక్ష్యాలు
- ఆరాధన

**మీ గుంపు కొరకు మరియు ఒకరి కొరకు ఒకరు దర్శనమును పంచుకొనుట**

- మనం యేసుకు మంచి అనుచరులుగా ఉండునట్లు
- మన సమాజం దేవునికి దగ్గరవునట్లు

**యిచ్చుట మరియు పంచుకొనుట**

- ఇతరులకు సహాయం చేయడానికి దేవుడు మీకిచ్చిన దానిలో నుండి ఏదైనా ఇవ్వండి

## పరిచయం- మీరు పరిశుద్ధాత్మతో నింపబడటం ఎలా?

పైకి చూచుట.

ప్రార్థన మరియు విశ్వాసం గురించి బోధిస్తూ, యేసు ఈ పద ద్వయమును ఉపయోగిస్తాడు: “అడుగుడి”/ ”ఇవ్వబడును,” “వెదకుడి/దొరుకును,” “తట్టుడి/తీయబడును.” మనం అడిగితే, పరిశుద్ధాత్మను మనకు నిండుగా అనుగ్రహించాలనేది తండ్రి ఆశ అని ఆయన ప్రాముఖ్యమైన విషయాన్ని చెప్పాడు. శిష్యులు పరిశుద్ధాత్మ చేత నింపబడగా, దేవుని వద్దనుండి దైవిక శక్తిని పొందుకొని భయస్తులైన వారు శక్తివంతమైన క్రీస్తు సాక్షులుగా మారిపోయారు. చరిత్ర గమనాన్ని మార్చడానికి వారు దేవుని చేత వాడుకోబడ్డారు. మరియు ఈ శక్తి-పరిశుద్ధాత్మ శక్తి-మీరు పరిశుద్ధ జీవితం జీవించడానికి మరియు యేసు క్రీస్తు కొరకు ఫలించే జీవితాన్ని జీవించడానికి మనకు అందుబాటులో ఉంది.

1వ మెట్టు: ఈ భాగాన్ని రెండు సార్లు చూడండి.

2వ మెట్టు: ఈ భాగంలోని కథను తమ సొంత మాటల్లో చెప్పమని గుంపు సభ్యుల్లో ఒకరిని కోరండి.

3వ మెట్టు: కథలో ఏవైనా ఖాళీలు లేదా తప్పులు ఉంటే వాటిని సరిచేయడానికి గుంపుకు అనుమతి ఇవ్వండి.

4వ మెట్టు: చర్చ కొరకు ప్రశ్నలు.

1. ఈ కథలో మీకు బాగా నచ్చిన విషయం ఏమిటి? మీ దృష్టిని ఆకర్షించింది ఏమిటి?.
2. ప్రార్థనకు జవాబు ఇవ్వాలంటే ఎటువంటి నియమాలు పాటించాలని యేసు కోరుతున్నాడు? దేవుడు కొన్ని ప్రార్థనలకు ఎందుకు జవాబు ఇవ్వకపోవచ్చు? ఒక ఉదాహరణ ఇవ్వండి.
3. “మీరు చెడ్డవారైయుండియు” అని చెప్పుటలో ఆంతర్యం ఏమిటని మీరు అనుకుంటున్నారు? మనుషులు ఒకేసారి మంచివారు మరియు చెడ్డవారుగా ఎందుకు ఉంటారు?
4. మీ బైబిల్ లో ఎఫెసీయులకు 5:18 చదవండి. ఈ లేఖనభాగంలో దేవుడు ఏమి అజ్ఞాపిస్తున్నాడు?
5. మనలో పరిశుద్ధాత్మ శక్తిని కలిగి ఉండటం మనకు ఎందుకు ప్రాముఖ్యమైందని మీరు అనుకుంటున్నారు?
6. ఒక క్రైస్తవుని జీవితంలో పరిశుద్ధాత్మ శక్తి ఏవిధంగా కనిపించవచ్చు?

మీ స్మార్ట్ ఫోన్ లో ఈ భాగం చూడటానికి ఈ కోడ్ ను ఉపయోగించండి. జీసస్ చలనచిత్రము వెబ్ సైట్ లో ఇతర భాషలు అందుబాటులో ఉన్నాయి.

## ముగింపు

పరిశుద్ధాత్మ అంటే దేవుడే. క్రీస్తును మీ రక్షకునిగా అంగీకరించగానే ఆయన మీలో నివసించడానికి వచ్చాడు. క్రీస్తును మహిమ పరచడానికి మరియు విశ్వాసులను సర్వ సత్యములోనికి నడిపించడానికి ఆయన వచ్చాడు. పరిశుద్ధాత్మతో నింపబడుట అంటే క్రీస్తుతో నింపబడుట. మనం విశ్వాసం ద్వారా పరిశుద్ధాత్మ చేత నింపబడ్డాము. మొదటిగా, మనలో ప్రతి ఒక్కరూ ప్రభువును సంతోషపెట్టే జీవితాన్ని జీవించడానికి ఆశించాలి. రెండవదిగా, మన జీవితాలను పూర్తిగా ఆయనకు సమర్పించుకోవడానికి ఇష్టపడాలి. మూడవదిగా, మనకు తెలిసి చేసిన ప్రతి పాపాన్ని దేవుడు మనకు గుర్తు చేస్తుండగా మనం దానిని ఒప్పుకోవాలి. అప్పుడు విశ్వాసం ద్వారా, మనలను పరిశుద్ధాత్మ చేత నింపుతాడని, ఆయన మనకొరకు దాచి ఉంచిన జీవితాన్ని జీవించడానికి కావలసిన శక్తిని ఇస్తాడాని మనం దేవుని నమ్మాలి.

## అన్వయము

ముందుకు చూచుట.

నీవు ఏవిధంగా స్పందించాలని దేవుడు కోరుతున్నాడో మీరంతా కలిసి మీ గుంపులో పంచుకోండి.

కథను ఒకరికి మరొకరు చెప్పడం సాధన చేయండి (2వ మెట్టు నుండి).

నేటి కథను ఇతరులకు చెప్పి తరువాతి గుంపు కూడికకు వారిని కూడా ఆహ్వానించండి.

ప్రార్థన

- ఈరోజు మనం నేర్చుకున్న దానిని బట్టి దేవునికి వందనాలు తెలుపండి.
- మీ సమాజంలోని ఇతరుల కొరకు ప్రార్థన చేయండి.
- మీ గుంపులోని ఒకరి కొరకు ఒకరు ప్రార్థన చేయండి.

# 27వ భాగము: ఇతరుల చేత పాపం చేపించేవారికి శ్రమ (లూకా 17:1-4)

### ఒకరి పట్ల ఒకరు శ్రద్ధ చూపుట

వెనుకకు చూచుట

- ఒకరి కొరకు ఒకరు ప్రార్థించుట
- మీ జీవితాల నుండి పంచుకొనుట (ఆరోగ్య సమస్యలు, కుటుంబం, ఆర్థిక పరిస్థితులు, ఆత్మీయ అవసరతలు, ఆటలు, మొ.)

### కలిసి ఆనందించుట

- పాట, వాయిద్యము, నాట్యము లేదా సాక్ష్యాలు
- ఆరాధన

### మీ గుంపు కొరకు మరియు ఒకరి కొరకు ఒకరు దర్శనమును పంచుకొనుట

- మనం యేసుకు మంచి అనుచరులుగా ఉండునట్లు
- మన సమాజం దేవునికి దగ్గరవునట్లు

### యిచ్చుట మరియు పంచుకొనుట

- ఇతరులకు సహాయం చేయడానికి దేవుడు మీకిచ్చిన దానిలో నుండి ఏదైనా ఇవ్వండి

---

### పరిచయం

పైకి చూచుట.

ఇది చాలా చిన్న భాగము, కానీ దీనిలోని సమాచారము మాత్రం చాలా ప్రాముఖ్యమైంది. అది పాపము మరియు మనకు ఇతరులతో ఉండే సంబంధం గురించి మాట్లాడుతుంది. శోధన తప్పనిసరిగా వస్తుంది, కానీ పాపము చేయుటకు కారణమైనవానికి శ్రమ అని యేసు చెప్పాడు. మీ బైబిల్లో లూకా 17:1-4 తెరిచి ఈ భాగములోని యేసు పలికిన మాటల తర్వాత ఉన్న వచనాలు చదవండి.

1వ మెట్టు: ఈ భాగాన్ని రెండు సార్లు చూడండి.

2వ మెట్టు: ఈ భాగంలోని కథను తమ సొంత మాటల్లో చెప్పమని గుంపు సభ్యుల్లో ఒకరిని కోరండి.

3వ మెట్టు: కథలో ఏవైనా ఖాళీలు లేదా తప్పులు ఉంటే వాటిని సరిచేయడానికి గుంపుకు అనుమతి ఇవ్వండి.

4వ మెట్టు: చర్చ కొరకు ప్రశ్నలు.

1. ఈ కథలో మీకు బాగా నచ్చిన విషయం ఏమిటి? మీ దృష్టిని ఆకర్షించింది ఏమిటి?
2. "పాపము చేయడానికి శోధనలు తప్పనిసరిగా వస్తాయి" అని యేసు చెప్పుటలో భావం ఏమిటి? మన జీవితాల గురించి ఇది మనకు ఏమి తెలియజేస్తుంది?
3. ఇతరులకు ఆటంకము కలుగజేసేవారి గురించి యేసు ఏమి చెప్పాడు? ప్రజలు మరియు సంబంధాలకు ఏవిధంగా యేసు విలువను ఇస్తాడని అది మీకు ఏమి తెలియజేస్తుంది?
4. "ఈ చిన్నవారిలో" అని యేసు దేని గురించి మాట్లాడుతున్నాడని మీరు అనుకుంటున్నారు? అది ఎందుకు ప్రాముఖ్యమైందని మీరు అనుకుంటున్నారు?
5. మీరు లేదా నేను ఇతరులకు "ఆటంకంగా" ఎలా ఉండగలము?
6. మన సహోదరులు మనకు ఆటకం కలుగజేసినప్పుడు మనం ఎటువంటి అడుగులు వేయాలి?

మీ స్మార్ట్ ఫోన్ లో ఈ భాగం చూడటానికి ఈ కోడ్ ను ఉపయోగించండి. జీసస్ చలనచిత్రము వెబ్ సైట్ లో ఇతర భాషలు అందుబాటులో ఉన్నాయి.

### అన్వయ ప్రశ్న

మీ పట్ల తప్పు చేసినవారిని క్షమించడం కష్టంగా ఉందా? ఎందుకు కష్టంగా ఉంది లేదా లేదు? ఈ స్టడీ ద్వారా మీరు నేర్చుకున్న విషయాల్లో మీకు ఉపయోగపడేవి ఏవి?

---

### అన్వయము

ముందుకు చూచుట.

నీవు ఏవిధంగా స్పందించాలని దేవుడు కోరుతున్నాడో మీరంతా కలిసి మీ గుంపులో పంచుకోండి.

కథను ఒకరికి మరొకరు చెప్పడం సాధన చేయండి (2వ మెట్టు నుండి).

నేటి కథను ఇతరులకు చెప్పి తరువాతి గుంపు కూడికకు వారిని కూడా ఆహ్వానించండి.

ప్రార్థన

- ఈరోజు మనం నేర్చుకున్న దానిని బట్టి దేవునికి వందనాలు తెలుపండి.
- మీ సమాజంలోని ఇతరుల కొరకు ప్రార్థన చేయండి.
- మీ గుంపులోని ఒకరి కొరకు ఒకరు ప్రార్థన చేయండి.

**28వ భాగము: ఇందులో లేదు.**

**ఈ అతి చిన్న భాగానికి బైబిల్ స్టడీ లేదు.**

**29వ భాగమునకు వెళ్ళండి.**

## 29వ భాగము: యేసు పాపులతో సమయం గడుపుట (లూకా 5:29-32)

వెనుకకు చూచుట

### ఒకరి పట్ల ఒకరు శ్రద్ధ చూపుట

- ఒకరి కొరకు ఒకరు ప్రార్థించుట
- మీ జీవితాల నుండి పంచుకొనుట (ఆరోగ్య సమస్యలు, కుటుంబం, ఆర్థిక పరిస్థితులు, ఆత్మీయ అవసరతలు, ఆటలు, మొ.)

### కలిసి ఆనందించుట

- పాట, వాయిద్యము, నాట్యము లేదా సాక్ష్యాలు
- ఆరాధన

### మీ గుంపు కొరకు మరియు ఒకరి కొరకు ఒకరు దర్శనమును పంచుకొనుట

- మనం యేసుకు మంచి అనుచరులుగా ఉండునట్లు
- మన సమాజం దేవునికి దగ్గరవునట్లు

### యిచ్చుట మరియు పంచుకొనుట

- ఇతరులకు సహాయం చేయడానికి దేవుడు మీకిచ్చిన దానిలో నుండి ఏదైనా ఇవ్వండి

---

పైకి చూచుట.

### పరిచయం

మనకు నచ్చినవారితో మనం సమయం గడపడానికి ఇష్టపడతాము. చాలాసార్లు, మన వలె ఉండని వారికి, ప్రత్యేకంగా “చెడ్డవారు” అని మనం అనుకునే వారికి దూరంగా ఉంటాము. వారితో ఏమి మాట్లాడాలో మనకు తెలియకపోవచ్చు. వారితో కలిసి కనిపించడానికి మనం ఇష్టపడకపోవచ్చు  లేదా వారి దగ్గర ఉన్నప్పుడు మనం ఎలా ప్రవర్తించాలో మనకు తెలియకపోవచ్చు. “పాపుల” ప్రక్కన ఉన్నప్పుడు యేసు ఏవిధమైన అసౌకర్యానికి గురికాలేదు. వాస్తవానికి, సుంకరులు, రోగులు, గ్రుడ్డివారు, వేరే దేశాలకు చెందినవారు, కుష్టురోగులు మరియు వ్యభిచారిణులు వంటి వెలివేయబడినవారితో ఆయన ఎక్కువ సమయం గడిపినట్టు మనకు కనిపిస్తుంది.

1వ మెట్టు: ఈ భాగాన్ని రెండు సార్లు చూడండి.

2వ మెట్టు: ఈ భాగంలోని కథను తమ సొంత మాటల్లో చెప్పమని గుంపు సభ్యుల్లో ఒకరిని కోరండి.

3వ మెట్టు: కథలో ఏవైనా ఖాళీలు లేదా తప్పులు ఉంటే వాటిని సరిచేయడానికి గుంపుకు అనుమతి ఇవ్వండి.

4వ మెట్టు: చర్చ కొరకు ప్రశ్నలు.

1. ఈ కథలో మీకు బాగా నచ్చిన విషయం ఏమిటి? మీ దృష్టిని ఆకర్షించింది ఏమిటి?.
2. “పాపులతో” కలిసి యేసు తింటున్నాడని పరిసయ్యులకు ఎందుకు కోపం వచ్చింది?
3. “ఆరోగ్యవంతులు” అని యేసు చెప్పినప్పుడు ఆయన అంతరార్థం ఏమిటని మీరు అనుకుంటున్నారు? ఆయన ఎవరి గురించి మాట్లాడుతున్నాడు?
4. “రోగులైనవారు” అని చెప్పినప్పుడు ఆయన ఎవరిని సూచించాడు? “రోగము” అనే పదం వాడుటలో ఆయన ఉద్దేశం ఏమిటి?
5. “మారుమనస్సు” అనే మాటకు అర్థం ఏమిటని మీరు అనుకుంటున్నారు? మనం ఈ పదాన్ని ఇంతకు మునుపు ఎక్కడ విన్నాము? (సమయం అనుకూలిస్తే 4వ పాఠం మరొకసారి చూడండి)
6. పరిసయ్యులు సుంకరులను “పాపులు”గా ఎందుకు చూసేవారు?

మీ స్మార్ట్ ఫోన్ లో ఈ భాగం చూడటానికి ఈ కోడ్ ను ఉపయోగించండి. జీసస్ చలనచిత్రము వెబ్ సైట్ లో ఇతర భాషలు అందుబాటులో ఉన్నాయి.

### అన్వయ ప్రశ్న

మీ సంస్కృతిలో వెలివేయబడినవారిగా పరిగణింపబడినవారు ఎవరు?

మీ సంస్కృతి “పాపులు” గా పరిగణించేవారిని మీరు ఎటువంటి దృష్టితో చూడాలి?

---

ముందుకు చూచుట.

### అన్వయము

నీవు ఏవిధంగా స్పందించాలని దేవుడు కోరుతున్నాడో మీరంతా కలిసి మీ గుంపులో పంచుకోండి.

కథను ఒకరికి మరొకరు చెప్పడం సాధన చేయండి (2వ మెట్టు నుండి).

నేటి కథను ఇతరులకు చెప్పి తరువాతి గుంపు కూడికకు వారిని కూడా ఆహ్వానించండి.

ప్రార్థన

- ఈరోజు మనం నేర్చుకున్న దానిని బట్టి దేవునికి వందనాలు తెలుపండి.
- మీ సమాజంలోని ఇతరుల కొరకు ప్రార్థన చేయండి.
- మీ గుంపులోని ఒకరి కొరకు ఒకరు ప్రార్థన చేయండి.

## 30వ భాగము: సబ్బాతు దినమున స్వస్థపరచుట (లూకా 13:10-17)

### ఒకరి పట్ల ఒకరు శ్రద్ధ చూపుట

వెనుకకు చూచుట

- ఒకరి కొరకు ఒకరు ప్రార్థించుట
- మీ జీవితాల నుండి పంచుకొనుట (ఆరోగ్య సమస్యలు, కుటుంబం, ఆర్థిక పరిస్థితులు, ఆత్మీయ అవసరతలు, ఆటలు, మొ.)

### కలిసి ఆనందించుట

- పాట, వాయిద్యము, నాట్యము లేదా సాక్ష్యాలు
- ఆరాధన

### మీ గుంపు కొరకు మరియు ఒకరి కొరకు ఒకరు దర్శనమును పంచుకొనుట

- మనం యేసుకు మంచి అనుచరులుగా ఉండునట్లు.
- మన సమాజం దేవునికి దగ్గరవునట్లు

### యిచ్చుట మరియు పంచుకొనుట

- ఇతరులకు సహాయం చేయడానికి దేవుడు మీకిచ్చిన దానిలో నుండి ఏదైనా ఇవ్వండి

---

### పరిచయం

పైకి చూచుట.

యేసు ప్రజల చేత ప్రేమించబడ్డాడు మరియు ఆయన తిరిగి వారిని ప్రేమించాడు. ఆయనను ఎల్లప్పుడూ ఇష్టపడని వారు ఇశ్రాయేలులోని మత పెద్దలు. యేసు తరచుగా వారి గురించి కఠినమైన మాటలు మాట్లాడేవాడు, ఎందుకంటే వారు సృష్టించిన నియమాలు మరియు ఆచారాల ద్వారా ప్రజలను వారు నియంత్రించటానికి ప్రయత్నించేవారు. యేసు ప్రజలను నియంత్రించడానికి ప్రయత్నించలేదు; ఆయన వారికి విడుదల ఇవ్వాలని ఆశించాడు. మత నాయకులు చేసినట్లు ఆయన ప్రజల వద్ద నుండి ధనాన్ని ఆశించలేదు, యేసు వారి హృదయాలను కోరుకున్నాడు.

1వ మెట్టు: ఈ భాగాన్ని రెండు సార్లు చూడండి.

4. పేతురు ఆయనను ఎరుగనని మూడు సార్లు చెప్పబోతున్నాడని యేసు ముందుగానే చెప్పాడు. అది మనకు యేసు గురించి ఏమి చెబుతుంది?
5. పేతురు చేసిన మోసాన్నిబట్టి యేసు అతనిని తృణీకరించలేదు అనే సత్యం మనకు ఆయన గురించి ఏమి తెలియజేస్తుంది? చివరికి ఆది సంఘంలో పేతురు ఒక ప్రాముఖ్యమైన నాయకునిగా ఎదిగాడు అనేది మనకు ఏమి తెలియజేస్తుంది?
6. “ఆత్మీయ శ్వాస” అనే 14వ భాగములోని పాఠం గురించి ఒకసారి ఆలోచించండి. ఈ పాఠంలోని పేతురు పరిస్థితికి దానిని మనం ఏవిధంగా అన్వయించవచ్చు?

మీ స్మార్ట్ ఫోన్ లో ఈ భాగం చూడటానికి ఈ కోడ్ ను ఉపయోగించండి. జీసస్ చలనచిత్రము వెబ్ సైట్ లో ఇతర భాషలు అందుబాటులో ఉన్నాయి.

### అన్వయ ప్రశ్న

మీరు చేసిన ఏదైనా అత్యంత చెడ్డ పని గురించి ఆలోచించండి. మీరు చేసిన పనిని. యేసు క్షమించాడని మీరు అనుకుంటున్నారా? అలాగైతే, ఎందుకు? లేకపోతే, ఎందుకు?

---

### అన్వయము

నీవు ఏవిధంగా స్పందించాలని దేవుడు కోరుతున్నాడో మీరంతా కలిసి మీ గుంపులో పంచుకోండి.

కథను ఒకరికి మరొకరు చెప్పడం సాధన చేయండి (2వ మెట్టు నుండి).

నేటి కథను ఇతరులకు చెప్పి తరువాతి గుంపు కూడికకు వారిని కూడా ఆహ్వానించండి.

ప్రార్థన

- ఈరోజు మనం నేర్చుకున్న దానిని బట్టి దేవునికి వందనాలు తెలుపండి.
- మీ సమాజంలోని ఇతరుల కొరకు ప్రార్థన చేయండి.
- మీ గుంపులోని ఒకరి కొరకు ఒకరు ప్రార్థన చేయండి.

ముందుకు చూచుట.

# 46వ భాగము: యేసు ఎగతాళి చేయబడుట మరియు ప్రశ్నించబడుట (లూకా 22:63-71)

వెనుకకు చూచుట.

### ఒకరి పట్ల ఒకరు శ్రద్ధ చూపుట

- ఒకరి కొరకు ఒకరు ప్రార్థించుట
- మీ జీవితాల నుండి పంచుకొనుట (ఆరోగ్య సమస్యలు, కుటుంబం, ఆర్థిక పరిస్థితులు, ఆత్మీయ అవసరతలు, ఆటలు, మొ.)

### కలిసి ఆనందించుట

- పాట, వాయిద్యము, నాట్యము లేదా సాక్ష్యాలు
- ఆరాధన

### మీ గుంపు కొరకు మరియు ఒకరి కొరకు ఒకరు దర్శనమును పంచుకొనుట

- మనం యేసుకు మంచి అనుచరులుగా ఉండునట్లు.
- మన సమాజం దేవునికి దగ్గరవునట్లు

### యిచ్చుట మరియు పంచుకొనుట

- ఇతరులకు సహాయం చేయడానికి దేవుడు మీకిచ్చిన దానిలో నుండి ఏదైనా ఇవ్వండి

---

పైకి చూచుట.

### పరిచయం

లూకా సువార్తలోని ఈ భాగం యేసు రోమా మరియు యూదుల అధికారుల చేతుల్లో అవమానం ఎదుర్కొన్న సమయము నుండి ప్రారంభమవుతుంది. ఆయనను రక్షించి, కాపాడటానికి దూతల సమూహాలను పిలువగలిగినప్పటికీ, మానవజాతిని విమోచించడానికి ఇది దేవుని ప్రణాళికలోని భాగం కనుక యేసు ఇటువంటి శ్రమకు లోబడ్డాడు.

1వ మెట్టు: ఈ భాగాన్ని రెండు సార్లు చూడండి.

2వ మెట్టు: ఈ భాగంలోని కథను తమ సొంత మాటల్లో చెప్పమని గుంపు సభ్యుల్లో ఒకరిని కోరండి.

3వ మెట్టు: కథలో ఏవైనా ఖాళీలు లేదా తప్పులు ఉంటే వాటిని సరిచేయడానికి గుంపుకు అనుమతి ఇవ్వండి.

4వ మెట్టు: చర్చ కొరకు ప్రశ్నలు.

1. ఈ కథలో మీకు బాగా నచ్చిన విషయం ఏమిటి? మీ దృష్టిని ఆకర్షించింది ఏమిటి?
2. క్రూరమైన శ్రమను పొందకుండా ఆపడానికి యేసు ఏమీ చేయలేదు ఎందుకని మీరు అనుకుంటున్నారు?
3. భటులు యేసుకు కాపలాగా ఎందుకు ఉన్నారు? వారు ఆయనను ఈవిధంగా ఎందుకు హింసించారని మీరు అనుకుంటున్నారు?
4. యేసు మెస్సీయానా కాదా అని మత నాయకులు నిజంగా తెలుసుకోవాలని ఆశించారని మీరు అనుకుంటున్నారా? వారు ఆయనను ఈ ప్రశ్న ఎందుకు అడిగారు?
5. ఈ లేఖనభాగంలో యేసును వర్ణించడానికి కొన్ని పేర్లు వాడబడ్డాయి. వాటిలో ప్రతిఒక్కటి ఆయన గురించి ఏమి చెబుతుందని మీరు అనుకుంటున్నారు?
6. ఈ చలనచిత్ర భాగము యొక్క చివర్లో, మత నాయకులు యేసును ఒక్క ఆఖరి ప్రశ్న అడుగుతారు. యేసు వారికి ఎలా జవాబు చెబుతాడు? అది ఆయన గురించి ఏమి చెబుతుందని అనుకుంటున్నారు?

మీ స్మార్ట్ ఫోన్ లో ఈ భాగం చూడటానికి ఈ కోడ్ ను ఉపయోగించండి. జీసస్ చలనచిత్రము వెబ్ సైట్ లో ఇతర భాషలు అందుబాటులో ఉన్నాయి.

### అన్వయ ప్రశ్న

మీ జీవితంలో శ్రమలు అనుభవించిన సమయం గురించి ఆలోచించండి. మీరు ఎలా స్పందించారు? మీరు శ్రమలను ఎలా ఎదుర్కొంటారు?

మీరు అనుభవించిన శ్రమలలో నుండి దేవుడు ఏదైనా మంచిని తీసుకువచ్చిన ఉదాహరణ మీరు పంచుకోగలరా?

---

ముందుకు చూచుట.

### అన్వయము

నీవు ఏవిధంగా స్పందించాలని దేవుడు కోరుతున్నాడో మీరంతా కలిసి మీ గుంపులో పంచుకోండి.

కథను ఒకరికి మరొకరు చెప్పడం సాధన చేయండి (2వ మెట్టు నుండి).

నేటి కథను ఇతరులకు చెప్పి తరువాతి గుంపు కూడికకు వారిని కూడా ఆహ్వానించండి.

ప్రార్థన

- ఈరోజు మనం నేర్చుకున్న దానిని బట్టి దేవునికి వందనాలు తెలుపండి.
- మీ సమాజంలోని ఇతరుల కొరకు ప్రార్థన చేయండి.
- మీ గుంపులోని ఒకరి కొరకు ఒకరు ప్రార్థన చేయండి.

## 47వ భాగము: యేసు పిలాతు వద్దకు తేబడుట (లూకా 23:1-5)

### ఒకరి పట్ల ఒకరు శ్రద్ధ చూపుట

వెనుకకు చూచుట.

- ఒకరి కొరకు ఒకరు ప్రార్థించుట
- మీ జీవితాల నుండి పంచుకొనుట (ఆరోగ్య సమస్యలు, కుటుంబం, ఆర్థిక పరిస్థితులు, ఆత్మీయ అవసరతలు, ఆటలు, మొ.)

### కలిసి ఆనందించుట

- పాట, వాయిద్యము, నాట్యము లేదా సాక్ష్యాలు
- ఆరాధన

### మీ గుంపు కొరకు మరియు ఒకరి కొరకు ఒకరు దర్శనమును పంచుకొనుట

- మనం యేసుకు మంచి అనుచరులుగా ఉండునట్లు
- మన సమాజం దేవునికి దగ్గరవునట్లు

### యిచ్చుట మరియు పంచుకొనుట

- ఇతరులకు సహాయం చేయడానికి దేవుడు మీకిచ్చిన దానిలో నుండి ఏదైనా ఇవ్వండి

---

### పరిచయం

పైకి చూచుట.

క్రైస్తవ్యం రాజకీయాలకు సంబంధించినది కాదు. అయితే, ప్రపంచమంతా అనేకమంది క్రైస్తవులు కొన్ని రాజకీయ పార్టీలు మిగతా పార్టీల కంటే క్రైస్తవ సహకారానికి యోగ్యమైనవని భావిస్తారు. శతాబ్దాలుగా ఆయా రాజకీయ పార్టీల పట్ల ప్రజలకున్న అభిప్రాయాలను బలపరచుకోవడానికి యేసును వాడుకొనడానికి ప్రయత్నించారు. అయినా, యేసు రాజకీయ లబ్ధికోసం రాలేదు. దానికి బదులుగా, ఆయన నశించిన వారిని వెదకి రక్షించడానికి వచ్చాడు (లూకా 19:10 చూడండి).

1వ మెట్టు: ఈ భాగాన్ని రెండు సార్లు చూడండి.

2వ మెట్టు: ఈ భాగంలోని కథను తమ సొంత మాటల్లో చెప్పమని గుంపు సభ్యుల్లో ఒకరిని కోరండి.

3వ మెట్టు: కథలో ఏవైనా ఖాళీలు లేదా తప్పులు ఉంటే వాటిని సరిచేయడానికి గుంపుకు అనుమతి ఇవ్వండి.

4వ మెట్టు: చర్చ కొరకు ప్రశ్నలు.

1. ఈ కథలో మీకు బాగా నచ్చిన విషయం ఏమిటి? మీ దృష్టిని ఆకర్షించింది ఏమిటి?
2. మత నాయకులు యేసును పిలాతు దగ్గరకు ఎందుకు తీసుకువెళ్లవలసి వచ్చింది? యేసు ఏమి చేశాడని వారు నిందించారు?
3. యేసు రాజకీయ ధోరణిలో తాను రాజుని ప్రకటించుకున్నాడా? అలా చేశాడని మత నాయకులు యేసుపై నిందను ఎందుకు వేశారని మీరు అనుకుంటున్నారు?
4. యేసును నీవు దేవుని కుమారుడవా అని అడిగినప్పుడు ఆయన ఎలా స్పందించాడు? ఆయన ఆవిధంగా ఎందుకు స్పందించాడని మీరు అనుకుంటున్నారు?
5. ఈ భాగము చివర్లో, పిలాతు యేసు గురించి ఏమి చెప్పి ముగించాడు? యూదుల నాయకులు ఎలా స్పందించారు?
6. పిలాతు యేసును హేరోదు వద్దకు పంపాలని ఎందుకు నిర్ణయించుకున్నాడని మీరు అనుకుంటున్నారు? ఇది పిలాతు ప్రవర్తన గురించి ఏమి చెబుతుంది?

మీ స్మార్ట్ ఫోన్ లో ఈ భాగం చూడటానికి ఈ కోడ్ ను ఉపయోగించండి. జీసస్ చలనచిత్రము వెబ్ సైట్ లో ఇతర భాషలు అందుబాటులో ఉన్నాయి.

### అన్వయ ప్రశ్న

మన జీవితాలను పాలించాలని యేసు కోరుతున్నాడు. మీ జీవితాలను ఆయన నిర్దేశించడానికి మీరు ఎంత ఎక్కువగా అనుమతిస్తున్నారు? యదార్థంగా ఆలోచించండి. మన జీవితాలను యేసుకు మరింతగా సమర్పించుకోవడానికి మనం ఒకరినొకరు ఎలా ప్రోత్సహించుకోగలము?

---

### అన్వయము

ముందుకు చూచుట.

నీవు ఏవిధంగా స్పందించాలని దేవుడు కోరుతున్నాడో మీరంతా కలిసి మీ గుంపులో పంచుకోండి.

కథను ఒకరికి మరొకరు చెప్పడం సాధన చేయండి (2వ మెట్టు నుండి).

నేటి కథను ఇతరులకు చెప్పి తరువాతి గుంపు కూడికకు వారిని కూడా ఆహ్వానించండి.

ప్రార్థన

- ఈరోజు మనం నేర్చుకున్న దానిని బట్టి దేవునికి వందనాలు తెలుపండి.
- మీ సమాజంలోని ఇతరుల కొరకు ప్రార్థన చేయండి.
- మీ గుంపులోని ఒకరి కొరకు ఒకరు ప్రార్థన చేయండి.

# 48వ భాగము: యేసు హేరోదు వద్దకు తేబడుట (లూకా 23:6-12).

### ఒకరి పట్ల ఒకరు శ్రద్ధ చూపుట

- ఒకరి కొరకు ఒకరు ప్రార్థించుట
- మీ జీవితాల నుండి పంచుకొనుట (ఆరోగ్య సమస్యలు, కుటుంబం, ఆర్థిక పరిస్థితులు, ఆత్మీయ అవసరతలు, ఆటలు, మొ.)

వెనుకకు చూచుట.

### కలిసి ఆనందించుట

- పాట, వాయిద్యము, నాట్యము లేదా సాక్ష్యాలు
- ఆరాధన

### మీ గుంపు కొరకు మరియు ఒకరి కొరకు ఒకరు దర్శనమును పంచుకొనుట

- మనం యేసుకు మంచి అనుచరులుగా ఉండునట్లు
- మన సమాజం దేవునికి దగ్గరవునట్లు

### యిచ్చుట మరియు పంచుకొనుట

- ఇతరులకు సహాయం చేయడానికి దేవుడు మీకిచ్చిన దానిలో నుండి ఏదైనా ఇవ్వండి

---

పైకి చూచుట.

### పరిచయం

అది పస్కా పండుగ ఆచరించే సమయం కనుక హేరోదు యెరూషలేములోనే నివాసం ఉన్నాడు. అతడు ఉత్తర ఇశ్రాయేలు ప్రాంతానికి చెందిన గలిలయకు రాజు. ఆ ప్రదేశంలోనే యేసు పెరిగిన పట్టణమైన నజరేతు ఉంటుంది. హేరోదు రోమనుల అనుమతితోనే పరిపాలించాడు. యేసు మరణం మరియు పునరుత్థానము తరువాత హేరోదు క్రైస్తవులను అత్యంత దారుణంగా హింసించి చివరకు యాకోబును చంపినవానిగా మారాడు. పిలాతు యేసును అతని దగ్గరకు పంపేవరకు హేరోదు యేసును ఎన్నడూ చూడలేదు, అయితే అతడు యేసు గురించి వినినట్లు మనకు కనిపిస్తుంది. హేరోదు గర్విష్టి కనుక అతడు ప్రజల ఆరాధన స్వీకరిస్తున్నపుడు దేవుడు అతని చంపాడు (అపో. 12:21-23 చూడండి.).

1వ మెట్టు: ఈ భాగాన్ని రెండు సార్లు చూడండి.

2వ మెట్టు: ఈ భాగంలోని కథను తమ సొంత మాటల్లో చెప్పమని గుంపు సభ్యుల్లో ఒకరిని కోరండి.

3వ మెట్టు: కథలో ఏవైనా ఖాళీలు లేదా తప్పులు ఉంటే వాటిని సరిచేయడానికి గుంపుకు అనుమతి ఇవ్వండి.

4వ మెట్టు: చర్చ కొరకు ప్రశ్నలు.

1. ఈ కథలో మీకు బాగా నచ్చిన విషయం ఏమిటి? మీ దృష్టిని ఆకర్షించింది ఏమిటి?
2. హేరోదు యేసును ఎందుకు చూడాలనుకున్నాడు? యేసు హేరోదు కోసం ఏమి చేయాలని అతడు కోరుకున్నాడు?
3. యేసు ఏదో ఒక అద్భుతాన్ని చేస్తాడు కనుక మాత్రమే ఆయనను కలుసుకోవడానికి ఆసక్తిని చూపుతారు ఎందుకని మీరు అనుకుంటున్నారు? వారి హృదయాల గురించి అది ఏమి తెలియజేస్తుంది?
4. యేసు హేరోదుకు ఎందుకు స్పందించలేదు అని మీరు అనుకుంటున్నారు?
5. యేసు జవాబివ్వకపోయేసరికి హేరోదు ఏమి చేశాడు?
6. హేరోదు యేసును తిరిగి పిలాతు వద్దకు ఎందుకు పంపాడని మీరు అనుకుంటున్నారు? .

మీ స్మార్ట్ ఫోన్ లో ఈ భాగం చూడటానికి ఈ కోడ్ ను ఉపయోగించండి. జీసస్ చలనచిత్రము వెబ్ సైట్ లో ఇతర భాషలు అందుబాటులో ఉన్నాయి.

### అన్వయ ప్రశ్న

మీరు యేసును ఎందుకు వెంబడిస్తున్నారు? నిజంగా ఆయన ప్రభువు మరియు మహిమ మరియు ఘనతకు యోగ్యుడు కాబట్టేనా? లేదా ఆయన మీకోసం ఏదో ఒకటి చేయాలని మీరు ఆశించి వెంబడిస్తున్నారా?

మీరు ఎప్పుడైనా దేవుని సంతోషపెట్టడం కాకుండా ఇతరుల ఆమోదం కోసం ఆశించారా? ఏవైనా ఉదాహరణలు చెప్పగలరా?

---

### అన్వయము

నీవు ఏవిధంగా స్పందించాలని దేవుడు కోరుతున్నాడో మీరంతా కలిసి మీ గుంపులో పంచుకోండి.

కథను ఒకరికి మరొకరు చెప్పడం సాధన చేయండి (2వ మెట్టు నుండి).

నేటి కథను ఇతరులకు చెప్పి తరువాతి గుంపు కూడికకు వారిని కూడా ఆహ్వానించండి.

ప్రార్థన

- ఈరోజు మనం నేర్చుకున్న దానిని బట్టి దేవునికి వందనాలు తెలుపండి.
- మీ సమాజంలోని ఇతరుల కొరకు ప్రార్థన చేయండి.
- మీ గుంపులోని ఒకరి కొరకు ఒకరు ప్రార్థన చేయండి.

ముందుకు చూచుట.

# 49వ భాగము: యేసుకు మరణశిక్ష విధించబడుట (లూకా 23:13-25)

## ఒకరి పట్ల ఒకరు శ్రద్ధ చూపుట

వెనుకకు చూచుట.

- ఒకరి కొరకు ఒకరు ప్రార్థించుట
- మీ జీవితాల నుండి పంచుకొనుట (ఆరోగ్య సమస్యలు, కుటుంబం, ఆర్థిక పరిస్థితులు, ఆత్మీయ అవసరతలు, ఆటలు, మొ.)

## కలిసి ఆనందించుట

- పాట, వాయిద్యము, నాట్యము లేదా సాక్ష్యాలు
- ఆరాధన

## మీ గుంపు కొరకు మరియు ఒకరి కొరకు ఒకరు దర్శనమును పంచుకొనుట

- మనం యేసుకు మంచి అనుచరులుగా ఉండునట్లు
- మన సమాజం దేవునికి దగ్గరవునట్లు

## యిచ్చుట మరియు పంచుకొనుట

- ఇతరులకు సహాయం చేయడానికి దేవుడు మీకిచ్చిన దానిలో నుండి ఏదైనా ఇవ్వండి

---

## పరిచయం

పైకి చూచుట.

కొన్ని సార్లు మనం ఫలానా విధంగా ప్రవర్తించాలని ఇతరుల వత్తిడికి గురికావచ్చు. ఇతరులు ఏమనుకుంటారో అనే భయంతో మనం సరైనది అని నమ్మే పనిని చేసే విషయంలో ఆ వత్తిడి మనపై ప్రభావం చూపవచ్చు. మనం చేయని పనులను ఆ భయం మనతో చేయిస్తుంది లేదా మనం చేయవలసిన పని చేయకుండా అది చేస్తుంది. పిలాతు భయంచేతనే యేసు విషయంలో ఆ విధంగా ప్రవర్తించి ఉండవచ్చు. యేసును విడిచిపెట్టాలని పిలాతు ఆశించాడు కానీ జనసమూహం తమ నిరసన తీవ్రత పెంచుతున్నారు కనుక అతడు వారి మాట విన్నట్లుగా లూకా 23:20 చెబుతుంది.

1వ మెట్టు: ఈ భాగాన్ని రెండు సార్లు చూడండి.

2వ మెట్టు: ఈ భాగంలోని కథను తమ సొంత మాటల్లో చెప్పమని గుంపు సభ్యుల్లో ఒకరిని కోరండి.

3వ మెట్టు: కథలో ఏవైనా ఖాళీలు లేదా తప్పులు ఉంటే వాటిని సరిచేయడానికి గుంపుకు అనుమతి ఇవ్వండి.

4వ మెట్టు: చర్చ కొరకు ప్రశ్నలు.

1. ఈ కథలో మీకు బాగా నచ్చిన విషయం ఏమిటి? మీ దృష్టిని ఆకర్షించింది ఏమిటి?
2. యేసు నేరము గురించి పిలాతు మరియు హేరోదు ఎటువంటి తీర్పును ఇచ్చారు? వారి తీర్పు దేనిపై ఆధారపడి ఉంది అని మీరు అనుకుంటున్నారు?
3. యూదుల నాయకులు యేసుకు వ్యతిరేకంగా చెప్పిన ఫిర్యాదులను హేరోదు మరియు పిలాతు ఎందుకు నమ్మలేదు? యూదుల నాయకుల గురించి అది మనకు ఏమి తెలియజేస్తుంది?
4. యూదుల నాయకులు మరియు ప్రజలకోసం పిలాతు బారబ్బాను ఎందుకు విడుదల చేశాడు?
5. పిలాతు యేసును విడుదల చేయాలని ఆశించాడు కానీ అలా చేయలేదు. యేసును సిలువ వేయాలనే వారి కోరికను నెరవేర్చడానికి అతడిని ఒప్పించింది ఏమిటి? పిలాతు ఎటువంటి భావోద్వేగాలకు గురై ఉంటాడని మీరు అనుకుంటున్నారు?
6. పిలాతును లేదా యూదుల నాయకులను ఆపడానికి యేసు ఏమి చేయకుండా ఎందుకు ఉండిపోయాడని మీరు అనుకుంటున్నారు? (మత్తయి 26:52-54)

మీ స్మార్ట్ ఫోన్ లో ఈ భాగం చూడటానికి ఈ కోడ్ ను ఉపయోగించండి. జీసస్ చలనచిత్రము వెబ్ సైట్ లో ఇతర భాషలు అందుబాటులో ఉన్నాయి.

## అన్వయ ప్రశ్న

భయం మిమ్మల్ని ఏవిధంగా ప్రభావితం చేస్తుందని మీరు అనుకుంటున్నారు? మీరు ఏదైనా ఉదాహరణ గురించి ఆలోచించి చెప్పగలరా? మీరు సాధారణంగా మీ భయాలను ఎలా ఎదుర్కొంటారు? మీ భయాల విషయంలో మీరు ఏమి చేయాలని దేవుడు కోరుకుంటున్నాడని మీరు అనుకుంటున్నారు?

---

## అన్వయము

ముందుకు చూచుట.

నీవు ఏవిధంగా స్పందించాలని దేవుడు కోరుతున్నాడో మీరంతా కలిసి మీ గుంపులో పంచుకోండి.

కథను ఒకరికి మరొకరు చెప్పడం సాధన చేయండి (2వ మెట్టు నుండి).

నేటి కథను ఇతరులకు చెప్పి తరువాతి గుంపు కూడికకు వారిని కూడా ఆహ్వానించండి.

ప్రార్థన

- ఈరోజు మనం నేర్చుకున్న దానిని బట్టి దేవునికి వందనాలు తెలుపండి.
- మీ సమాజంలోని ఇతరుల కొరకు ప్రార్థన చేయండి.
- మీ గుంపులోని ఒకరి కొరకు ఒకరు ప్రార్థన చేయండి.

# 50వ భాగము: యేసు ఆయన సిలువను మోయుట (లూకా 23:26-31)

## ఒకరి పట్ల ఒకరు శ్రద్ధ చూపుట

వెనుకకు చూచుట.

- ఒకరి కొరకు ఒకరు ప్రార్థించుట
- మీ జీవితాల నుండి పంచుకొనుట (ఆరోగ్య సమస్యలు, కుటుంబం, ఆర్థిక పరిస్థితులు, ఆత్మీయ అవసరతలు, ఆటలు, మొ.)

## కలిసి ఆనందించుట

- పాట, వాయిద్యము, నాట్యము లేదా సాక్ష్యాలు
- ఆరాధన

## మీ గుంపు కొరకు మరియు ఒకరి కొరకు ఒకరు దర్శనమును పంచుకొనుట

- మనం యేసుకు మంచి అనుచరులుగా ఉండునట్లు
- మన సమాజం దేవునికి దగ్గరవునట్లు

## యిచ్చుట మరియు పంచుకొనుట

- ఇతరులకు సహాయం చేయడానికి దేవుడు మీకిచ్చిన దానిలో నుండి ఏదైనా ఇవ్వండి

## పరిచయం

పైకి చూచుట.

ఈ భాగములో, అతి త్వరలో ఆయన చనిపోబోతున్న సిలువను మోయడం మనం చూస్తాము. ఈ బైబిల్ పుస్తకాన్ని రాసిన మానవ రచయిత అయిన లూకా కొన్ని రోజుల క్రితం యేసు యెరూషలేములోనికి “జయప్రవేశం” చేసిన సంఘటనకు, ఇప్పుడు జనసమూహం మధ్య మరణము కొరకు వీధుల్లో నడుస్తున్న సంఘటనకు మధ్య స్పష్టమైన తేడాను తప్పకుండా చూపించాలని ఆశించాడు.

1వ మెట్టు: ఈ భాగాన్ని రెండు సార్లు చూడండి.

2వ మెట్టు: ఈ భాగంలోని కథను తమ సొంత మాటల్లో చెప్పమని గుంపు సభ్యుల్లో ఒకరిని కోరండి.

3వ మెట్టు: కథలో ఏవైనా ఖాళీలు లేదా తప్పులు ఉంటే వాటిని సరిచేయడానికి గుంపుకు అనుమతి ఇవ్వండి.

4వ మెట్టు: చర్చ కొరకు ప్రశ్నలు.

1. ఈ కథలో మీకు బాగా నచ్చిన విషయం ఏమిటి? మీ దృష్టిని ఆకర్షించింది ఏమిటి?
2. ఆ మార్గమంతట యేసు ఆయన సిలువను ఎందుకు మోయలేకపోయాడని మీరు అనుకుంటున్నారు? రోమనులు ఆయనతో ప్రవర్తించిన విధానం గురించి ఇది ఏమని తెలుపుతుంది?
3. యేసు ఆయన సిలువను మోయలేకపోయినప్పుడు దానిని మోయడానికి బలవంతపెట్టబడిన వ్యక్తి కురేనీయుడైన సీమోనుగా గుర్తించబడింది. యేసు సిలువను మోస్తున్నప్పుడు సీమోను ఎటువంటి అనుభూతికి గురై ఉంటాడని మీరు అనుకుంటున్నారు?
4. యేసును చూస్తున్న స్త్రీల స్పందన ఏమిటి? వారు ఎటువంటి భావోద్వేగాలకు గురై ఉంటారని మీరు అనుకుంటున్నారు?
5. నా గురించి ఏడవకండి, మీ గురించి ఏడవండి అని యేసు ఎందుకు ఆ స్త్రీలతో చెప్పాడని మీరు అనుకుంటున్నారు?
6. ఈ కథలో యేసు ప్రేమ ఏయే విధాలుగా చూపించబడినట్లు మీకు కనిపిస్తుంది?

మీ స్మార్ట్ ఫోన్ లో ఈ భాగం చూడటానికి ఈ కోడ్ ను ఉపయోగించండి. జీసస్ చలనచిత్రము వెబ్ సైట్ లో ఇతర భాషలు అందుబాటులో ఉన్నాయి.

## అన్వయ ప్రశ్న

మీ ఉద్దేశం ఏమిటి – భౌతిక శ్రమను ఎదుర్కొనటం మీకు సులభమా తీవ్రమైన మానసిక క్షోభను ఎదుర్కొనడం మీకు సులభమా? దయచేసి వివరించండి.

మరొక లేఖన భాగంలో, ఈ కురేనీయుడైన సీమోను “అలక్సెంద్రునకును రూఫునకును తండ్రి” అని గుర్తించబడ్డాడు, అంటే ఆది సంఘానికి వారు సుపరిచితులు అని సూచిస్తుంది. అనేకమంది లేఖన పండితులు దీని అర్థం వారు క్రైస్తవులుగా మారినట్లు అని చెబుతారు. యేసును వెంబడించాలని మీరు తీసుకున్న తీర్మానం మీ కుటుంబాన్ని ఎలా ప్రభావితం చేసింది?

## అన్వయము

నీవు ఏవిధంగా స్పందించాలని దేవుడు కోరుతున్నాడో మీరంతా కలిసి మీ గుంపులో పంచుకోండి.

కథను ఒకరికి మరొకరు చెప్పడం సాధన చేయండి (2వ మెట్టు నుండి).

నేటి కథను ఇతరులకు చెప్పి తరువాతి గుంపు కూడికకు వారిని కూడా ఆహ్వానించండి.

ప్రార్థన

- ఈరోజు మనం నేర్చుకున్న దానిని బట్టి దేవునికి వందనాలు తెలుపండి.
- మీ సమాజంలోని ఇతరుల కొరకు ప్రార్థన చేయండి.
- మీ గుంపులోని ఒకరి కొరకు ఒకరు ప్రార్థన చేయండి.

ముందుకు చూచుట.

# 51-54 భాగములు: యేసు సిలువవేయబడుట (లూకా 23:32-43)

## ఒకరి పట్ల ఒకరు శ్రద్ధ చూపుట

వెనుకకు చూచుట.

- ఒకరి కొరకు ఒకరు ప్రార్థించుట
- మీ జీవితాల నుండి పంచుకొనుట (ఆరోగ్య సమస్యలు, కుటుంబం, ఆర్థిక పరిస్థితులు, ఆత్మీయ అవసరతలు, ఆటలు, మొ.)

## కలిసి ఆనందించుట

- పాట, వాయిద్యము, నాట్యము లేదా సాక్ష్యాలు
- ఆరాధన

## మీ గుంపు కొరకు మరియు ఒకరి కొరకు ఒకరు దర్శనమును పంచుకొనుట

- మనం యేసుకు మంచి అనుచరులుగా ఉండునట్లు
- మన సమాజం దేవునికి దగ్గరవునట్లు

## యిచ్చుట మరియు పంచుకొనుట

- ఇతరులకు సహాయం చేయడానికి దేవుడు మీకిచ్చిన దానిలో నుండి ఏదైనా ఇవ్వండి

---

*ఈ పాఠం జీసస్ చలనచిత్రంలోని యేసు సిలువవేయబడుట, యేసు వస్త్రముల కొరకు సైనికులు చీట్లు వేసుకొనుట, సిలువ మీద పెట్టబడిన విలాసము, మరియు సిలువవేయబడిన నేరస్తులు అనే భాగాలను ఉపయోగిస్తుంది*

పైకి చూచుట.

## పరిచయం

క్షమాపణ కష్టమైనదిగా ఉండవచ్చు. మనం ఎవరి చేతనైనా బాధపరచబడినప్పుడు, వేదన, నష్టం, కోపం, మరియు కొన్ని సందర్భాల్లో, ద్వేషం అనుభవించవచ్చు. బాధపరచబడినప్పుడు మన సహజ స్పందన కక్ష తీర్చుకోవడమే. కానీ సిలువపై ఉన్నప్పుడు, యేసు ఆయనను ఆ స్థితిలో ఉంచినవారిని క్షమించాడు. మన జీవితాల్లో, వాస్తవానికి మనలను గాయపరచినవారిని క్షమించడం మనకు విడుదలను ఇస్తుంది. క్షమాపణ అనేది మనపై ప్రతికూల ప్రభావాన్ని చూపడానికి మనం ఇతరులకు ఇచ్చిన సమర్థతను తిరిగి తీసుకోవడానికి మరియు దేవునితో సమాధానపడటానికి సహాయపడుతుంది. మనం యేసు మాదిరిని వెంబడించుదుము గాక!

1వ మెట్టు: ఈ భాగాన్ని రెండు సార్లు చూడండి.

2వ మెట్టు: ఈ భాగంలోని కథను తమ సొంత మాటల్లో చెప్పమని గుంపు సభ్యుల్లో ఒకరిని కోరండి.

3వ మెట్టు: కథలో ఏవైనా ఖాళీలు లేదా తప్పులు ఉంటే వాటిని సరిచేయడానికి గుంపుకు అనుమతి ఇవ్వండి.

4వ మెట్టు: చర్చ కొరకు ప్రశ్నలు.

మీ స్మార్ట్ ఫోన్ లో ఈ భాగం చూడటానికి ఈ కోడ్ ను ఉపయోగించండి. జీసస్ చలనచిత్రము వెబ్ సైట్ లో ఇతర భాషలు అందుబాటులో ఉన్నాయి.

1. ఈ కథలో మీకు బాగా నచ్చిన విషయం ఏమిటి? మీ దృష్టిని ఆకర్షించింది ఏమిటి?
2. యేసు సిలువలో పలికిన మొదటి మాట క్షమాపణకు సంబంధించినది. యేసు ఎవరి గురించి మాట్లాడాడని మీరు అనుకుంటున్నారు? ఇది క్రీస్తు ప్రేమ గురించి ఏమి తెలియజేస్తుంది?
3. “నిన్ను నీవు రక్షించుకొనుము, మమ్మునుకూడ రక్షించుము” అని ప్రజలు చెప్పినప్పుడు వారి ఉద్దేశం ఏమిటని మీరు అనుకుంటున్నారు? యేసు సిలువపై నుండి దిగి వచ్చి ఉంటే వారు యేసును నమ్మేవారని మీరు అనుకుంటున్నారా? ఎందుకు లేదా ఎందుకు కాదు?
4. ఆయన రాజుగా వచ్చినప్పుడు తనను గుర్తుచేసుకోమని నేరస్తుడు పలికిన మాటల్లో అర్థం ఏమిటని మీరు అనుకుంటున్నారు?
5. యేసునందు విశ్వాసం ఉంచిన నేరస్తుని అనుభవం ఆయన వద్దకు వచ్చే ప్రతి ఒక్కరికీ ఒక ఉదాహరణగా ఎలా ఉండగలదు?
6. చూస్తున్నవారు యేసు మెస్సీయాను అని తనను తాను ప్రకటించుకున్నట్లు అర్థంచేసుకున్నారు? వారు ఆయనను సిలువపై చూసినప్పుడు ఏమి ఆలోచించి ఉంటారని మీరు అనుకుంటున్నారు?

## అన్వయ ప్రశ్న

ఇతరులను క్షమించడం మీకు కష్టంగా ఉంటుందా? క్షమించాలంటే చాలా కష్టంగా ఉండే తప్పులు మీ దృష్టిలో ఏవి? క్షమాపణ విషయంలో యేసు మాదిరి మీకు ఎలా సహాయపడగలదు?

---

## అన్వయము

ముందుకు చూచుట.

నీవు ఏవిధంగా స్పందించాలని దేవుడు కోరుతున్నాడో మీరంతా కలిసి మీ గుంపులో పంచుకోండి.

కథను ఒకరికి మరొకరు చెప్పడం సాధన చేయండి (2వ మెట్టు నుండి).

నేటి కథను ఇతరులకు చెప్పి తరువాతి గుంపు కూడికకు వారిని కూడా ఆహ్వానించండి.

ప్రార్థన

- ఈరోజు మనం నేర్చుకున్న దానిని బట్టి దేవునికి వందనాలు తెలుపండి.
- మీ గుంపులోని ఒకరి కొరకు ఒకరు ప్రార్థన చేయండి.
- మీ సమాజంలోని ఇతరుల కొరకు ప్రార్థన చేయండి.

# 55వ భాగము: యేసు మరణం (లూకా 23:44-49)

### ఒకరి పట్ల ఒకరు శ్రద్ధ చూపుట

- ఒకరి కొరకు ఒకరు ప్రార్థించుట
- మీ జీవితాల నుండి పంచుకొనుట (ఆరోగ్య సమస్యలు, కుటుంబం, ఆర్థిక పరిస్థితులు, ఆత్మీయ అవసరతలు, ఆటలు, మొ.)

వెనుకకు చూచుట.

### కలిసి ఆనందించుట

- పాట, వాయిద్యము, నాట్యము లేదా సాక్ష్యాలు
- ఆరాధన

### మీ గుంపు కొరకు మరియు ఒకరి కొరకు ఒకరు దర్శనమును పంచుకొనుట

- మనం యేసుకు మంచి అనుచరులుగా ఉండునట్లు
- మన సమాజం దేవునికి దగ్గరవునట్లు

### యిచ్చుట మరియు పంచుకొనుట

- ఇతరులకు సహాయం చేయడానికి దేవుడు మీకిచ్చిన దానిలో నుండి ఏదైనా ఇవ్వండి

---

### పరిచయం

పైకి చూచుట.

పాతనిబంధనలో, ఇశ్రాయేలు ప్రజలు దేవుని వద్దకు దేవాలయము ద్వారా వచ్చేవారు. దేవాలయము వద్దకు తమ బలులను తీసుకువచ్చి, అందరూ కలసి దేవుని ఆరాధించేవారు. సంవత్సరానికి ఒక్కసారి, "ప్రధాన యాజకుడు" (ఇతరులందరిపై ఉండేవాడు) "అతి పరిశుద్ధ స్థలము" అని పిలువబడే లోపలి గదిలోనికి ఒక ప్రత్యేకమైన బలిని తీసుకెళ్ళేవాడు. ఈ బలి ప్రజల పాపముల కొరకు "ప్రాయశ్చిత్తము" (కప్పుట) చేయడానికి అర్పించబడేది. అతి పరిశుద్ధ స్థలము మిగతా దేవాలయము నుండి ఒక పెద్ద తెర చేత వేరుచేయబడి ఉండేది. ఈ దినపు భాగములో, యేసు చనిపోయినప్పుడు ఈ తెర చిరిగిపోయినట్లు మనం చూస్తాము. దేవుని వద్దకు రావాలంటే యాజకుడు తెచ్చిన బలుల ద్వారా కాదుగాని, యేసు మరణం ఒక్కటే ఇప్పుడు మార్గమని ఇది మనకు చూపిస్తుంది.

1వ మెట్టు: ఈ భాగాన్ని రెండు సార్లు చూడండి.

2వ మెట్టు: ఈ భాగంలోని కథను తమ సొంత మాటల్లో చెప్పమని గుంపు సభ్యుల్లో ఒకరిని కోరండి.

3వ మెట్టు: కథలో ఏవైనా ఖాళీలు లేదా తప్పులు ఉంటే వాటిని సరిచేయడానికి గుంపుకు అనుమతి ఇవ్వండి.

4వ మెట్టు: చర్చ కొరకు ప్రశ్నలు.

1. ఈ కథలో మీకు బాగా నచ్చిన విషయం ఏమిటి? మీ దృష్టిని ఆకర్షించింది ఏమిటి?
2. యేసు చనిపోకముందు మూడు గంటలు ఆ దేశమంతటా చీకటి కమ్ముకుంది. చీకటి దేనికి సాదృశ్యంగా ఉందని మీరు అనుకుంటున్నారు?
3. యేసు, "తండ్రీ, నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాను" అని చెప్పుటలో ఆయన ఉద్దేశం ఏమిటని మీరు అనుకుంటున్నారు?
4. యేసును చూస్తున్నవారి స్పందన ఏమిటి?
5. యేసు చనిపోయేటప్పుడు చూస్తున్న సైనికుల శతాధిపతి స్పందన ఏమిటి? అతడు యేసును నమ్మాడని మీరు అనుకుంటున్నారా?
6. యూదుల నాయకులు యేసును తృణీకరించినప్పటికి శతాధిపతి ఆయనను "నీతిమంతుడు" అని ఎందుకు గుర్తించి ఉండవచ్చు? దీని నుండి మనం ఏమి నేర్చుకోగలము?

మీ స్మార్ట్ ఫోన్ లో ఈ భాగం చూడటానికి ఈ కోడ్ ను ఉపయోగించండి. జీసస్ చలనచిత్రము వెబ్ సైట్ లో ఇతర భాషలు అందుబాటులో ఉన్నాయి.

### అన్వయ ప్రశ్న

సిలువలో చనిపోవుట ద్వారా యేసు దేవునియందు గొప్ప విశ్వాసమును ఉంచాడు. ఆయన సిలువలో చనిపోవుట మనకు ఏవిధంగా మాదిరిగా ఉంటుంది?

---

### అన్వయము

నీవు ఏవిధంగా స్పందించాలని దేవుడు కోరుతున్నాడో మీరంతా కలిసి మీ గుంపులో పంచుకోండి.

కథను ఒకరికి మరొకరు చెప్పడం సాధన చేయండి (2వ మెట్టు నుండి).

నేటి కథను ఇతరులకు చెప్పి తరువాతి గుంపు కూడికకు వారిని కూడా ఆహ్వానించండి.

ప్రార్థన

- ఈరోజు మనం నేర్చుకున్న దానిని బట్టి దేవునికి వందనాలు తెలుపండి.
- మీ సమాజంలోని ఇతరుల కొరకు ప్రార్థన చేయండి.
- మీ గుంపులోని ఒకరి కొరకు ఒకరు ప్రార్థన చేయండి.

ముందుకు చూచుట.

# 56వ భాగము: యేసు సమాధి (లూకా 23:50-56)

వెనుకకు చూచుట.

## ఒకరి పట్ల ఒకరు శ్రద్ధ చూపుట

- ఒకరి కొరకు ఒకరు ప్రార్థించుట
- మీ జీవితాల నుండి పంచుకొనుట (ఆరోగ్య సమస్యలు, కుటుంబం, ఆర్థిక పరిస్థితులు, ఆత్మీయ అవసరతలు, ఆటలు, మొ.)

## కలిసి ఆనందించుట

- పాట, వాయిద్యము, నాట్యము లేదా సాక్ష్యాలు.
- ఆరాధన

## మీ గుంపు కొరకు మరియు ఒకరి కొరకు ఒకరు దర్శనమును పంచుకొనుట

- మనం యేసుకు మంచి అనుచరులుగా ఉండునట్లు
- మన సమాజం దేవునికి దగ్గరవునట్లు

## యిచ్చుట మరియు పంచుకొనుట

- ఇతరులకు సహాయం చేయడానికి దేవుడు మీకిచ్చిన దానిలో నుండి ఏదైనా ఇవ్వండి

---

పైకి చూచుట.

## పరిచయం

యేసు చనిపోయిన తరువాత, యేసు శరీరం కొరకు అడగడానికి యోసేపు అనే వ్యక్తి పిలాతు వద్దకు వెళ్ళాడు. అతడు యేసును చంపిన అదే యూదుల సభకు చెందినవాడు, కానీ అతడు వారి నిర్ణయంతో అంగీకరించలేదు. యోహాను సువార్తలో ఉన్న సమాంతర లేఖనభాగంలో అతడు యూదుల నాయకులకు భయపడి ఒక "రహస్య" శిష్యునిగా ఉండేవాడు అనే ఒక ఆసక్తికరమైన మాట చెప్పబడింది (యోహాను 19:38 చూడండి). అయినప్పటికీ, యేసు చనిపోయిన తరువాత, యేసును సమాధి చేయడానికి అనుమతి కొరకు పిలాతు వద్దకు వెళ్ళి ధైర్యాన్ని కనుపరచాడు.

1వ మెట్టు: ఈ భాగాన్ని రెండు సార్లు చూడండి.

2వ మెట్టు: ఈ భాగంలోని కథను తమ సొంత మాటల్లో చెప్పమని గుంపు సభ్యుల్లో ఒకరిని కోరండి.

3వ మెట్టు: కథలో ఏవైనా ఖాళీలు లేదా తప్పులు ఉంటే వాటిని సరిచేయడానికి గుంపుకు అనుమతి ఇవ్వండి.

4వ మెట్టు: చర్చ కొరకు ప్రశ్నలు.

1. ఈ కథలో మీకు బాగా నచ్చిన విషయం ఏమిటి? మీ దృష్టిని ఆకర్షించింది ఏమిటి?
2. ఈ కథలో యోసేపు గురించి ఏమని వర్ణించబడింది? యేసును చంపించడానికి అతడు యూదుల సభతో ఎందుకు అంగీకరించలేదని మీరు అనుకుంటున్నారు?
3. యేసు సిలువ వేయబడుతున్నప్పుడు యోసేపు ఎటువంటి అనుభూతికి గురై ఉంటాడు?
4. యేసు శరీరాన్ని యోసేపు ఎక్కడికి తీసుకెళ్ళాడు? సమాధి కొరకు యేసు శరీరాన్ని సిద్ధపరచడానికి అతడు ఏమి చేశాడు?
5. యేసు సమాధి సమయంలో అక్కడ ఎవరు ఉన్నారు? అది ఎందుకు ప్రాముఖ్యమైన విషయం అని మీరు అనుకుంటున్నారు?
6. యేసును వెంబడిస్తున్న ఈ స్త్రీలతో మీరు కూడా ఉండే మీరు ఏవిధమైన భావోద్వేగాలకు గురై ఉండేవారు?

మీ స్మార్ట్ ఫోన్ లో ఈ భాగం చూడటానికి ఈ కోడ్ ను ఉపయోగించండి. జీసస్ చలనచిత్రము వెబ్ సైట్ లో ఇతర భాషలు అందుబాటులో ఉన్నాయి.

## అన్వయ ప్రశ్న

"రహస్య శిష్యునిగా" ఉండేవాడు ఏవిధంగా ప్రవర్తించే అవకాశం ఉంటుంది?

యేసుకు "రహస్య శిష్యులుగా" ఉండాలనే శోధన మీరు ఎప్పుడైనా ఎదుర్కొన్నారా?

ఒక ఉదాహరణ పంచుకోగలరా?

---

ముందుకు చూచుట.

## అన్వయము

నీవు ఏవిధంగా స్పందించాలని దేవుడు కోరుతున్నాడో మీరంతా కలిసి మీ గుంపులో పంచుకోండి.

కథను ఒకరికి మరొకరు చెప్పడం సాధన చేయండి (2వ మెట్టు నుండి).

నేటి కథను ఇతరులకు చెప్పి తరువాతి గుంపు కూడికకు వారిని కూడా ఆహ్వానించండి.

ప్రార్థన

- ఈరోజు మనం నేర్చుకున్న దానిని బట్టి దేవునికి వందనాలు తెలుపండి.
- మీ సమాజంలోని ఇతరుల కొరకు ప్రార్థన చేయండి.
- మీ గుంపులోని ఒకరి కొరకు ఒకరు ప్రార్థన చేయండి.

# 57వ భాగము: సమాధి వద్ద దూతలు (లూకా 23:56-24:7).

### ఒకరి పట్ల ఒకరు శ్రద్ధ చూపుట

వెనుకకు చూచుట.

- ఒకరి కొరకు ఒకరు ప్రార్థించుట
- మీ జీవితాల నుండి పంచుకొనుట (ఆరోగ్య సమస్యలు, కుటుంబం, ఆర్థిక పరిస్థితులు, ఆత్మీయ అవసరతలు, ఆటలు, మొ.)

### కలిసి ఆనందించుట

- పాట, వాయిద్యము, నాట్యము లేదా సాక్ష్యాలు
- ఆరాధన

### మీ గుంపు కొరకు మరియు ఒకరి కొరకు ఒకరు దర్శనమును పంచుకొనుట

- మనం యేసుకు మంచి అనుచరులుగా ఉండునట్లు
- మన సమాజం దేవునికి దగ్గరవునట్లు

### యిచ్చుట మరియు పంచుకొనుట

- ఇతరులకు సహాయం చేయడానికి దేవుడు మీకిచ్చిన దానిలో నుండి ఏదైనా ఇవ్వండి

---

### పరిచయం

పైకి చూచుట.

ఆదివారం ఉదయాన్నే సమాధి వద్దకు వచ్చిన స్త్రీలు అక్కడికి రాకముందు యేసు శరీరానికి పూయడానికి సుగంధ ద్రవ్యాలు తేవడానికి శనివారమంతా వేచి ఉండవలసి వచ్చింది. అది ఎందుకంటే, “సబ్బాతు” (శనివారం-యూదులు ఆరాధన చేసే రోజు) దినాన వారు ఎటువంటి పని చేయకూడదు. వారు ఎదురుచూస్తున్న ఆ రోజంతా వారు ఏమని ఆలోచిస్తున్నారని మీరు అనుకుంటున్నారు? వారు నిరీక్షణ కోల్పోయారా? వారు ఒకరినొకరు ప్రోత్సహించుకోవడానికి ప్రయత్నించారా? వారు మెస్సీయా అని అనుకున్న యేసుకు ఏమైందో తెలుసుకోవడానికి ప్రయత్నించారా? ఆదివారం ఉదయాన్నే సమాధి వద్దకు నడుస్తున్నప్పుడు వారికి ఎటువంటి ఆలోచనలు వచ్చి ఉండవచ్చు?

1వ మెట్టు: ఈ భాగాన్ని రెండు సార్లు చూడండి.

2వ మెట్టు: ఈ భాగంలోని కథను తమ సొంత మాటల్లో చెప్పమని గుంపు సభ్యుల్లో ఒకరిని కోరండి.

3వ మెట్టు: కథలో ఏవైనా ఖాళీలు లేదా తప్పులు ఉంటే వాటిని సరిచేయడానికి గుంపుకు అనుమతి ఇవ్వండి.

4వ మెట్టు: చర్చ కొరకు ప్రశ్నలు.

1. ఈ కథలో మీకు బాగా నచ్చిన విషయం ఏమిటి? మీ దృష్టిని ఆకర్షించింది ఏమిటి?
2. ఆదివారం ఉదయమున ఆ స్త్రీలు ఏమి చేయాలని ఆలోచించారని మీరు అనుకుంటున్నారు?
3. సమాధి వద్దకు వచ్చినప్పుడు వారు ఏమి కనుగొన్నారు? వారికి లోపల ఏమి కనిపించింది? మీ స్పందన ఏవిధంగా ఉండేదని మీరు అనుకుంటున్నారు?
4. స్త్రీలు ఆలోచిస్తుండగా, ఇద్దరు దూతలు కనిపించారు. స్త్రీలు ఆ దూతలను చూసినప్పుడు ఏమి చేశారు?
5. 5. దూతలు ఆ స్త్రీలతో యేసు గురించి ఏమి చెప్పారు? దూతల మాటలకు ఆ స్త్రీలు ఎలా స్పందించారు?
6. యేసు పదేపదే తన శిష్యులతో ఆయన చనిపోయే మరలా బ్రతుకుతానని చెప్పాడు. అయితే ఈ స్త్రీలు దీనిని అంతకముందు అర్థం చేసుకున్నట్లు కనిపించడంలేదు. దూతలను కలిసిన తరువాత ఎటువంటి మార్పు వచ్చింది?

మీ స్మార్ట్ ఫోన్ లో ఈ భాగం చూడటానికి ఈ కోడ్ ను ఉపయోగించండి. జీసస్ చలనచిత్రము వెబ్ సైట్ లో ఇతర భాషలు అందుబాటులో ఉన్నాయి.

### అన్వయ ప్రశ్న

యేసు పునరుత్థానం గురించి మీరు మొదటిసారి వినినప్పుడు మీ స్పందన మీకు గుర్తుందా? మీరు విన్న కథలోని ఏ భాగమైనా నమ్మడానికి మీకు కష్టంగా అనిపించిందా?

ఇప్పుడు నమ్మడానికి మీకు కష్టంగా ఉన్న భాగం ఏదైనా ఉందా?

---

### అన్వయము

ముందుకు చూచుట.

నీవు ఏవిధంగా స్పందించాలని దేవుడు కోరుతున్నాడో మీరంతా కలిసి మీ గుంపులో పంచుకోండి.
కథను ఒకరికి మరొకరు చెప్పడం సాధన చేయండి (2వ మెట్టు నుండి).
నేటి కథను ఇతరులకు చెప్పి తరువాతి గుంపు కూడికకు వారిని కూడా ఆహ్వానించండి.
ప్రార్థన
- ఈరోజు మనం నేర్చుకున్న దానిని బట్టి దేవునికి వందనాలు తెలుపండి.
- మీ సమాజంలోని ఇతరుల కొరకు ప్రార్థన చేయండి.
- మీ గుంపులోని ఒకరి కొరకు ఒకరు ప్రార్థన చేయండి.

# 58వ భాగము: సమాధి ఖాళీగా ఉంది (లూకా 24:9-12)

## ఒకరి పట్ల ఒకరు శ్రద్ధ చూపుట

- ఒకరి కొరకు ఒకరు ప్రార్థించుట
- మీ జీవితాల నుండి పంచుకొనుట (ఆరోగ్య సమస్యలు, కుటుంబం, ఆర్థిక పరిస్థితులు, ఆత్మీయ అవసరతలు, ఆటలు, మొ.)

## కలిసి ఆనందించుట

- పాట, వాయిద్యము, నాట్యము లేదా సాక్ష్యాలు
- ఆరాధన

వెనుకకు చూచుట.

## మీ గుంపు కొరకు మరియు ఒకరి కొరకు ఒకరు దర్శనమును పంచుకొనుట

- మనం యేసుకు మంచి అనుచరులుగా ఉండునట్లు
- మన సమాజం దేవునికి దగ్గరవునట్లు

## యిచ్చుట మరియు పంచుకొనుట

- ఇతరులకు సహాయం చేయడానికి దేవుడు మీకిచ్చిన దానిలో నుండి ఏదైనా ఇవ్వండి

## పరిచయం

ప్రపంచ చరిత్రలోనే యేసు పునరుత్థానం అత్యంత ప్రాముఖ్యమైన సంఘటన అని చెప్పుటలో సందేహం లేదు.

పునరుత్థానం లేకపోతే, యేసు కేవలం మరొక మానవుడు మాత్రమే. వాస్తవానికి, పునరుత్థానం లేకపోతే, యేసును ఒక పిచ్చివానిగా పరిగణించవచ్చు. ఎందుకంటే, ఆయన బ్రతికి ఉన్నప్పుడు, ఆయన తరచుగా తన శిష్యులతో తాను మరణం నుండి లేస్తానని, ఆయన దేవుని కుమారుడిని, మరియు లోక రక్షకుడిని అని చెప్పుకునేవాడు. పునరుత్థానము జరగకపోతే, యేసు మాటలు కేవలం ఒక పిచ్చివాని కేకలుగానే మిగిలిపోయేవి. కానీ మరణం నుండి లేచుట ద్వారా, తాను ప్రకటించినట్లే, ఆయన పరిపూర్ణ దేవుడు మరియు పరిపూర్ణ మానవుడు అని నిరూపించాడు.

పైకి చూచుట.

1వ మెట్టు: ఈ భాగాన్ని రెండు సార్లు చూడండి.

2వ మెట్టు: ఈ భాగంలోని కథను తమ సొంత మాటల్లో చెప్పమని గుంపు సభ్యుల్లో ఒకరిని కోరండి.

3వ మెట్టు: కథలో ఏవైనా ఖాళీలు లేదా తప్పులు ఉంటే వాటిని సరిచేయడానికి గుంపుకు అనుమతి ఇవ్వండి.

4వ మెట్టు: చర్చ కొరకు ప్రశ్నలు.

1. ఈ కథలో మీకు బాగా నచ్చిన విషయం ఏమిటి? మీ దృష్టిని ఆకర్షించింది ఏమిటి?
2. యేసు సమాధి ఖాళీగా ఉండటం ఆ స్త్రీలు చూసినప్పుడు మొదటిగా వారు చేసిన పని ఏమిటి? వారు ఇప్పటి వరకు ఎటువంటి భావోద్వేగాలకు గురై ఉంటారని అది మనకు తెలియజేస్తుంది?
3. ఆ స్త్రీల నివేదికకు శిష్యుల స్పందన ఏమిటి? వారు ఆవిధంగా ఎందుకు స్పందించారని మీరు అనుకుంటున్నారు? ఈ స్పందన ఎదుర్కొన్నప్పుడు స్త్రీలు ఎటువంటి అనుభూతికి గురై ఉంటారు?
4. ఆయనకు ఏమి జరగబోతుందో యేసు ముందుగానే అనేకమార్లు తన శిష్యులకు చెప్పాడు. వారు ఆయనను ఎందుకు నమ్మలేదని మీరు అనుకుంటున్నారు?
5. యేసు పునరుత్థానం గురించి కనుగొనటానికి మొదటిగా ఆయన స్త్రీలను అనుమతించాడనే వాస్తవం చాలా ఆసక్తికరమైంది. అది దేనిని సూచించవచ్చు?
6. పేతురు సమాధి వద్దకు పరుగెత్తి లోపలికి ఎందుకు వెళ్లాడని మీరు అనుకుంటున్నారు? అది ఖాళీగా ఉన్నట్లు పేతురు చూసినప్పుడు అతని మనస్సులో ఏమి జరిగి ఉంటుందని మీరు అనుకుంటున్నారు?

మీ స్మార్ట్ ఫోన్ లో ఈ భాగం చూడటానికి ఈ కోడ్ ను ఉపయోగించండి. జీసస్ చలనచిత్రము వెబ్ సైట్ లో ఇతర భాషలు అందుబాటులో ఉన్నాయి.

## అన్వయ ప్రశ్న

యేసు పునరుత్థానం అనే సత్యము మీకు వ్యక్తిగతంగా ఏమై ఉంది? అది మీ జీవితాన్ని ఎలా మార్చింది?

## అన్వయము

నీవు ఏవిధంగా స్పందించాలని దేవుడు కోరుతున్నాడో మీరంతా కలిసి మీ గుంపులో పంచుకోండి.

కథను ఒకరికి మరొకరు చెప్పడం సాధన చేయండి (2వ మెట్టు నుండి).

నేటి కథను ఇతరులకు చెప్పి తరువాతి గుంపు కూడికకు వారిని కూడా ఆహ్వానించండి.

ప్రార్థన

- ఈరోజు మనం నేర్చుకున్న దానిని బట్టి దేవునికి వందనాలు తెలుపండి.
- మీ సమాజంలోని ఇతరుల కొరకు ప్రార్థన చేయండి.
- మీ గుంపులోని ఒకరి కొరకు ఒకరు ప్రార్థన చేయండి.

ముందుకు చూచుట.

# 59వ భాగము: పునరుత్థానుడైన యేసు కనిపించుట (లూకా 24:33-49)

వెనుకకు చూచుట.

### ఒకరి పట్ల ఒకరు శ్రద్ధ చూపుట

- ఒకరి కొరకు ఒకరు ప్రార్థించుట
- మీ జీవితాల నుండి పంచుకొనుట (ఆరోగ్య సమస్యలు, కుటుంబం, ఆర్థిక పరిస్థితులు, ఆత్మీయ అవసరతలు, ఆటలు, మొ.)

### కలిసి ఆనందించుట

- పాట, వాయిద్యము, నాట్యము లేదా సాక్ష్యాలు
- ఆరాధన

### మీ గుంపు కొరకు మరియు ఒకరి కొరకు ఒకరు దర్శనమును పంచుకొనుట

- మనం యేసుకు మంచి అనుచరులుగా ఉండునట్లు
- మన సమాజం దేవునికి దగ్గరవునట్లు

### యిచ్చుట మరియు పంచుకొనుట

- ఇతరులకు సహాయం చేయడానికి దేవుడు మీకిచ్చిన దానిలో నుండి ఏదైనా ఇవ్వండి

---

పైకి చూచుట.

### పరిచయం

మనం ఇంతకుముందు సందేహం గురించి మాట్లాడుకున్నాము. ఈ లేఖనభాగంలో యేసు తన శిష్యులందరికి ఒక గదిలో కనిపించి వారిని ఆశ్చర్యానికి మరియు భయానికి గురిచేస్తాడు. ఎవరైనా సరే యేసును మరలా చూస్తే బాగుండు అనుకుంటారు. కానీ, వారు అది నిజంగా యేసేనా అని సందేహపడతారు. వారి సందేహాలకు తప్పకుండా కొన్ని కారణాలు ఉన్నాయి. గత మూడు రోజులు ఎటువంటి పరిస్థితులు వారు ఎదుర్కున్నారో ఆలోచించండి. యేసు "లేఖనములన్నిటిలో తన్ను గూర్చిన వచనముల భావము వారికి తెలిపెను" అని లూకా మనకు తెలియజేస్తున్నాడు (45వ.). యేసు వారికి మరలా భరోసా ఇచ్చిన తరువాత చివరికి ఆయన నిజముగా సజీవుడని వారు నమ్ముతారు.

1వ మెట్టు: ఈ భాగాన్ని రెండు సార్లు చూడండి.

2వ మెట్టు: ఈ భాగంలోని కథను తమ సొంత మాటల్లో చెప్పమని గుంపు సభ్యుల్లో ఒకరిని కోరండి.

3వ మెట్టు: కథలో ఏవైనా ఖాళీలు లేదా తప్పులు ఉంటే వాటిని సరిచేయడానికి గుంపుకు అనుమతి ఇవ్వండి.

4వ మెట్టు: చర్చ కొరకు ప్రశ్నలు.

మీ స్మార్ట్ ఫోన్ లో ఈ భాగం చూడటానికి ఈ కోడ్ ను ఉపయోగించండి. జీసస్ చలనచిత్రము వెబ్ సైట్ లో ఇతర భాషలు అందుబాటులో ఉన్నాయి.

1. ఈ కథలో మీకు బాగా నచ్చిన విషయం ఏమిటి? మీ దృష్టిని ఆకర్షించింది ఏమిటి?
2. యేసు వారికి కనిపించినప్పుడు, ఆయన మొట్టమొదటిగా వారికి చెప్పింది ఏమిటి? ఆయన ఆ మాట వారితో ఎందుకు చెప్పాడని మీరు అనుకుంటున్నారు?
3. శిష్యులు మొదటిగా ఆయన దయ్యము అనుకున్నారని లూకా రాశాడు. వారు అలా ఎందుకు ఆలోచించి ఉంటారని మీరు అనుకుంటున్నారు?
4. ఎవరు బిగ్గరగా ఏమీ చెప్పలేదు, కానీ వారు ఆయనను దయ్యం అనుకుంటున్నారని ఆయనకు తెలుసు. వారు ఏమనుకుంటున్నారో, ఎటువంటి భావోద్వేగాలు కలిగి ఉన్నారో యేసుకు తెలియడం అనేది ఆయన గురించి మనకు ఏమి తెలియజేస్తుంది?
5. వారి భయాలు మరియు సందేహాలను యేసు ఎలా ఎదుర్కుంటాడు? ఆయన నిజంగా సజీవుడే అని నిరూపించడానికి శిష్యులను ఏమి చేయమని ఆయన ప్రోత్సహించాడు?
6. మెస్సీయాకు సంబంధించిన ప్రవచనాలన్నీ ఆయనలో నెరవేరాయని వివరించడానికి యేసు వారికి పాతనిబంధన లేఖనభాగాలు ఎందుకు గుర్తుచేశాడు? బైబిల్ యొక్క ప్రాముఖ్యత మరియు అధికారం గురించి అది మనకు ఏమని బోధిస్తుంది?

### అన్వయ ప్రశ్న

సందేహాలు మన జీవితాల్లోనికి వచ్చినప్పుడు వాటిని ఎదుర్కొనడానికి మనం ఏమి చేయాలని ఈ కథ మనకు నేర్పిస్తుంది?

---

ముందుకు చూచుట.

### అన్వయము

నీవు ఏవిధంగా స్పందించాలని దేవుడు కోరుతున్నాడో మీరంతా కలిసి మీ గుంపులో పంచుకోండి.

కథను ఒకరికి మరొకరు చెప్పడం సాధన చేయండి (2వ మెట్టు నుండి).

నేటి కథను ఇతరులకు చెప్పి తరువాతి గుంపు కూడికకు వారిని కూడా ఆహ్వానించండి.

ప్రార్థన

- ఈరోజు మనం నేర్చుకున్న దానిని బట్టి దేవునికి వందనాలు తెలుపండి.
- మీ సమాజంలోని ఇతరుల కొరకు ప్రార్థన చేయండి.
- మీ గుంపులోని ఒకరి కొరకు ఒకరు ప్రార్థన చేయండి.

# 60వ భాగము: గొప్ప ఆజ్ఞ మరియు ఆరోహణము (లూకా 24:50-53)

## ఒకరి పట్ల ఒకరు శ్రద్ధ చూపుట

వెనుకకు చూచుట.

- ఒకరి కొరకు ఒకరు ప్రార్థించుట
- మీ జీవితాల నుండి పంచుకొనుట (ఆరోగ్య సమస్యలు, కుటుంబం, ఆర్థిక పరిస్థితులు, ఆత్మీయ అవసరతలు, ఆటలు, మొ.)

## కలిసి ఆనందించుట

- పాట, వాయిద్యము, నాట్యము లేదా సాక్ష్యాలు
- ఆరాధన

## మీ గుంపు కొరకు మరియు ఒకరి కొరకు ఒకరు దర్శనమును పంచుకొనుట

- మనం యేసుకు మంచి అనుచరులుగా ఉండునట్లు
- మన సమాజం దేవునికి దగ్గరవునట్లు

## యిచ్చుట మరియు పంచుకొనుట

- ఇతరులకు సహాయం చేయడానికి దేవుడు మీకిచ్చిన దానిలో నుండి ఏదైనా ఇవ్వండి

## పరిచయం – గొప్ప ఆజ్ఞ నెరవేర్చుటకు మీరు ఎలా సహాయపడగలరు?

(మీ గుంపులోని ఒకరి చేత మత్తయి 28:16-20 వరకు వీలైతే వారి హృదయ భాషలో చదివించండి)

పైకి చూచుట.

రక్షణ వార్తను ఇతరులకు చెప్పమని యేసు ఆయన అనుచరులకు ఆజ్ఞాపించడాన్నే గొప్ప ఆజ్ఞ అని పిలుస్తాము. క్రీస్తు కొరకు లోకాన్ని చేరడానికి సహాయపడే పనిలో పాల్గొనాలని ప్రతి క్రైస్తవునికి ఆజ్ఞాపించబడింది. మనలో ప్రతి ఒక్కరికీ గొప్ప ఆజ్ఞ నెరవేర్చుటలో దేవుని చేత ఒక ప్రాముఖ్యమైన పాత్ర ఇవ్వబడింది.

1వ మెట్టు: ఈ భాగాన్ని రెండు సార్లు చూడండి.

2వ మెట్టు: ఈ భాగంలోని కథను తమ సొంత మాటల్లో చెప్పమని గుంపు సభ్యుల్లో ఒకరిని కోరండి.

3వ మెట్టు: కథలో ఏవైనా ఖాళీలు లేదా తప్పులు ఉంటే వాటిని సరిచేయడానికి గుంపుకు అనుమతి ఇవ్వండి.

4వ మెట్టు: చర్చ కొరకు ప్రశ్నలు.

1. ఈ కథలో మీకు బాగా నచ్చిన విషయం ఏమిటి? మీ దృష్టిని ఆకర్షించింది ఏమిటి?
2. గొప్ప ఆజ్ఞలో యేసు తన శిష్యులకు ఇచ్చిన నిర్దిష్టమైన ఆజ్ఞలు ఏమిటి?
3. ఈ ఆజ్ఞ కేవలం శిష్యుల కొరకు మాత్రమేనా లేదా ఇది విశ్వాసులందరి కొరకు ఇవ్వబడిన పిలుపా? ఎందుకు లేదా ఎందుకు కాదు?
4. “పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది” అని యేసు ఆయన అనుచరులమైన మనకు ఎందుకు చెప్పాడు? క్రీస్తు గురించి మనం ఇతరులకు చెప్పేటప్పుడు మరియు క్రొత్త మిషనల్ సమాజాలు ప్రారంభించేటప్పుడు అది మనకు ప్రాముఖ్యమైన విషయంగా ఎలా ఉంటుంది?
5. అపొ. 1:8-9 చదవండి. (గొప్ప ఆజ్ఞ మరియు ఆరోహణములకు ఇది మరొక నివేదిక.) యెరూషలేముతో ప్రారంభించమని యేసు ఆయన శిష్యులకు ఎందుకు చెప్పాడని మీరు అనుకుంటున్నారు? అది ఎందుకు ప్రాముఖ్యమైనది? ఆ తర్వాత ఏమి చేయమని యేసు చెప్పాడు?
6. అపొ. 1లో మనం చదివిన లేఖనభాగం ఆధారంగా, ఎవరి వద్దకు సువార్తను తీసుకెళ్లాలని ఆజ్ఞాపించబడ్డారు? మనుషులందరిని యేసు ఎలా చూస్తాడని ఇది మనకు తెలుపుతుంది?
7. మీ దేశంలో సువార్త వినవలసిన జాతులు ఏమైనా మీకు గుర్తుకు వస్తున్నాయా? మీరు వెళ్ళి వారికి సువార్తను ఏవిధంగా ప్రకటించగలరు?

మీ స్మార్ట్ ఫోన్ లో ఈ భాగం చూడటానికి ఈ కోడ్ ను ఉపయోగించండి. జీసస్ చలనచిత్రము వెబ్ సైట్ లో ఇతర భాషలు అందుబాటులో ఉన్నాయి.

## అన్వయ ప్రశ్న

గొప్ప ఆజ్ఞ నెరవేర్చడానికి మీరు ఎలా సహాయపడగలరు? మొదటిగా, మీరు [వ్యక్తిగతంగా] క్రీస్తుకు సమర్పించుకొని, పరిశుద్ధాత్మ చేత నింపబడి ఉండేట్లు చూసుకోండి. రెండవదిగా, దేవుని నడిపింపు కోసం ప్రార్థన చేయండి. మూడవదిగా, దేవుడు మీ ప్రార్థనలకు జవాబు ఇచ్చుచుండగా, మీరు ఎక్కడికి వెళ్లాలో ప్రణాళిక చేసుకోండి. నాల్గవదిగా, వేరే అనుభవజ్ఞులైన క్రైస్తవుల దగ్గర తర్ఫీదు పొందండి. ఐదవదిగా, చొరవ తీసుకొని వెళ్ళండి. ఇతరులకు సువార్త ప్రకటించడానికి వెళ్లేటప్పుడు మీతో కలిసి వెళ్ళటానికి ఒక క్రైస్తవ స్నేహితుని ఎంచుకోండి- వారికి అతడు తప్పనిసరిగా అవసరం.

## అన్వయము

ముందుకు చూచుట.

నీవు ఏవిధంగా స్పందించాలని దేవుడు కోరుతున్నాడో మీరంతా కలిసి మీ గుంపులో పంచుకోండి.

కథను ఒకరికి మరొకరు చెప్పడం సాధన చేయండి (2వ మెట్టు నుండి).

నేటి కథను ఇతరులకు చెప్పి తరువాతి గుంపు కూడికకు వారిని కూడా ఆహ్వానించండి.

ప్రార్థన

- ఈరోజు మనం నేర్చుకున్న దానిని బట్టి దేవునికి వందనాలు తెలుపండి.
- మీ గుంపులోని ఒకరి కొరకు ఒకరు ప్రార్థన చేయండి.
- మీ సమాజంలోని ఇతరుల కొరకు ప్రార్థన చేయండి.

# 61వ భాగము: యేసును వ్యక్తిగతంగా తెలుసుకొనుటకు ఆహ్వానం (1 కొరింథీ 15:1-4)

వెనుకకు చూచుట.

### ఒకరి పట్ల ఒకరు శ్రద్ధ చూపుట
- ఒకరి కొరకు ఒకరు ప్రార్థించుట
- మీ జీవితాల నుండి పంచుకొనుట (ఆరోగ్య సమస్యలు, కుటుంబం, ఆర్థిక పరిస్థితులు, ఆత్మీయ అవసరతలు, ఆటలు, మొ.)

### కలిసి ఆనందించుట
- పాట, వాయిద్యము, నాట్యము లేదా సాక్ష్యాలు
- ఆరాధన

### మీ గుంపు కొరకు మరియు ఒకరి కొరకు ఒకరు దర్శనమును పంచుకొనుట
- మనం యేసుకు మంచి అనుచరులుగా ఉండునట్లు
- మన సమాజం దేవునికి దగ్గరవునట్లు

### యిచ్చుట మరియు పంచుకొనుట
- ఇతరులకు సహాయం చేయడానికి దేవుడు మీకిచ్చిన దానిలో నుండి ఏదైనా ఇవ్వండి

---

పైకి చూచుట.

### పరిచయం-మీరు క్రైస్తవులని నిశ్చయత ఎలా కలిగి ఉన్నారు?

నాకియ్యబడిన ఉపదేశమును మొదట మీకు అప్పగించితిని. అదేమనగా, లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతిపొందెను, సమాధిచేయబడెను, లేఖనముల ప్రకారము మూడవదినమున లేపబడెను. (1 కొరింథీయులకు 15:3-4)

యేసు భూమిపై జీవించినప్పటి నుండి అనేక శతాబ్దాలుగా, కోట్లమంది ప్రజలు యేసును తమ జీవితంలోనికి ఆహ్వానించారు. అయినప్పటికీ, వారిలో అనేకమంది వారి రక్షణ విషయంలో నిశ్చయత లేనివారిగా ఉండుటను బట్టి ఆ పనిని మరలా మరలా చేస్తూ వస్తున్నారు. క్రీస్తు తమలో నివాసం ఉంటాడు అనే నిశ్చయత మరియు ఈరోజు వారు చనిపోతే వారు పరలోకానికి వెళ్ళి ప్రభువుతో ఉంటారు అనే నిశ్చయత వారికి ఉండదు. మీరు మీ రక్షణ విషయం నిశ్చయత కలిగి ఉన్నారా? యేసుకు సమర్పించుకోవడంలో ఈ మూడు విషయాలు ఉంటాయని తెలుసుకోండి: జ్ఞానము, భావోద్వేగం మరియు చిత్తము.

1వ మెట్టు: క్రీస్తును స్వీకరించడానికి ఇవ్వబడిన అవకాశం గురించి అర్థం చేసుకోవడానికి ఈ భాగాన్ని రెండుసార్లు చూడండి.

2వ మెట్టు: ఈ చలనచిత్ర భాగంలో వివరించబడిన సువార్త ద్వారా యేసు మనకు అనుగ్రహించే నూతన జీవితం గురించిన కథను చెప్పమని గుంపులోని ఒక సభ్యుని కోరండి.

3వ మెట్టు: కథలో ఏవైనా ఖాళీలు లేదా తప్పులు ఉంటే వాటిని సరిచేయడానికి గుంపుకు అనుమతి ఇవ్వండి.

4వ మెట్టు: చర్చ కొరకు ప్రశ్నలు.

1. ఈ కథలో మీకు బాగా నచ్చిన విషయం ఏమిటి? మీ దృష్టిని ఆకర్షించింది ఏమిటి?
2. “పాపం” అంటే మీ ఉద్దేశములో ఏమిటి? మీ పాపంకొరకు యేసు మూల్యమును ఎలా చెల్లించాడు?
3. క్రైస్తవ జీవితం విశ్వాసంతోనే గాని భావోద్వేగాలతో జీవించకూడదు. మీ క్రైస్తవ జీవితంలో భావోద్వేగాలకు ఇవ్వబడిన స్థానం ఏది? భావోద్వేగాలు ఎలా మరియు ఎప్పుడు తప్పుదోవ పట్టించగలవు?
4. మీ రక్షణ విషయంలో నిశ్చయత కలిగి ఉండటం ఎందుకు ప్రాముఖ్యమైంది?
5. మీరు యేసు వద్దకు ఎలా వచ్చారో అనే మీ కథను మీ గుంపుతో పంచుకోండి.

మీ స్మార్ట్ ఫోన్ లో ఈ భాగం చూడటానికి ఈ కోడ్ ను ఉపయోగించండి. జీసస్ చలనచిత్రము వెబ్ సైట్ లో ఇతర భాషలు అందుబాటులో ఉన్నాయి.

### ముగింపు

మీరు క్రైస్తవులని నిశ్చయత కలిగి ఉండటానికి నాలుగు ప్రాముఖ్యమైన సత్యాలు ఉంటాయి:

1. దేవుడు నిన్ను ప్రేమించుచున్నాడు మరియు నీ జీవితము కొరకు ఒక అద్భుతమైన ప్రణాళికను అందించుచున్నాడు.
2. మానవుడు పాపి మరియు దేవుని నుండి వేరుచేయబడినాడు; కనుక, యేసు క్రీస్తు లేకపోతే మనం ఆయన ప్రేమను మరియు మన జీవితాల పట్ల ఆయన ప్రణాళికను అనుభవించలేము.
3. యేసు క్రీస్తే పాపానికి దేవుడిచ్చిన ఏకైక పరిష్కారం. కేవలం ఆయన ద్వారా మాత్రమే దేవుని వ్యక్తిగతంగా తెలుసుకొని, ఆయన ప్రేమను మరియు ప్రణాళికను అనుభవించగలం.
4. మనం వ్యక్తిగతంగా యేసు క్రీస్తును రక్షకునిగా మరియు ప్రభువుగా అంగీకరించాలి; అప్పుడే మనం దేవుని ప్రేమ మరియు మన జీవితాల కొరకైన ఆయన ప్రణాళికను తెలుసుకొని అనుభవించగలం.

ఈ భాగాన్ని మరొక్కసారి చూడండి. మీ రక్షణ విషయంలో మీరు ఎన్నడూ నిశ్చయత కలిగి లేకపోతే, ఇప్పుడు ఈ భాగాన్ని చూస్తుండగా, నిశ్చయతతో యేసును స్వీకరించడానికి ప్రార్థన చేయండి. యేసు క్రీస్తును మీ రక్షకుడు మరియు ప్రభువుగా అంగీకరించి ఉంటే, దేవుని వాక్యంలో ఉన్న ఆయన వాగ్దానాల ఆధారంగా మీరు క్రైస్తవులని నిశ్చయత కలిగి ఉండగలరు.

---

ముందుకు చూచుట.

### అన్వయము

నీవు ఏవిధంగా స్పందించాలని దేవుడు కోరుతున్నాడో మీరంతా కలిసి మీ గుంపులో పంచుకోండి.

కథను ఒకరికి మరొకరు చెప్పడం సాధన చేయండి (2వ మెట్టు నుండి).

నేటి కథను ఇతరులకు చెప్పి తరువాతి గుంపు కూడికకు వారిని కూడా ఆహ్వానించండి.

ప్రార్థన
- ఈరోజు మనం నేర్చుకున్న దానిని బట్టి దేవునికి వందనాలు తెలుపండి.
- మీ గుంపులోని ఒకరి కొరకు ఒకరు ప్రార్థన చేయండి.
- మీ సమాజంలోని ఇతరుల కొరకు ప్రార్థన చేయండి.

# యేసు గురించి తెలుసుకొనుట

మీ నూతన మిషనల్ సమాజమును ప్రారంభించుట
V6.5

Jesus Film Project®
A Cru Ministry

Knowing Jesus